www.Padasalai.Net www.Trb Tnpsc.Com

GOVERNMENT OF TAMIL NADU

# ఆరవ తరగతి

## STANDARD SIX

# తెలుగు వాచకం

## TELUGU READER

www.Padasalai.Net

## Department of School Education

**Untouchability is Inhuman and a Crime**

6th_Telugu_Reader_Term_FM Folder.indd 1 7/22/2020 12:36:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**Government of Tamil Nadu**

First Edition - 2018
Revised Edition - 2019, 2020
Reprint - 2021, 2022, 2023, 2024

(Published under New Syllabus)

www.Padasalai.Net

**Content Creation**

State Council of Educational Research and Training
© SCERT 2018

**Printing & Publishing**

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in



6th_Telugu_Reader_Term_FM Folder.indd 2 7/22/2020 12:36:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్తుజీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగాచిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలనుసాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

- అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.
- తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.
- ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు ఆధునిక ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.
- జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక నిజమైన జ్ఞానం పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.
- ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు కొత్త రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక ఆధునిక ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.



6th_Telugu_Reader_Term_FM Folder.indd 3 7/22/2020 12:36:40 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# జాతీయ గీతం


జన గణ మన అధినాయక జయహే
    భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
    ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
    ఉచ్ఛల జలధి తరంగా.
తవ శుభ నామే జాగే
    తవ శుభ ఆశిష మాగే
    గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
    భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
    జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

---

# జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బంగాళ మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది. వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది. నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!






6th_Telugu_Reader_Term_FM Folder.indd 4 7/22/2020 12:36:41 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# తమిళ్‌తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడంద్తై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముం అదిర్‌సిరంద ద్రావిడనల్ తిరునాడుం
తక్కసిరు పిరైనుదలం దరిత్తనరుం తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగం ఇన్బముర
ఎత్తిసైయుం పుగళ్‌మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్‌త్తుదుమే
వాళ్‌త్తుదుమే! వాళ్‌త్తుదుమే!

– మనోన్మణియం. పె.సుందరం పిళ్ళై



# తమిళ్‌తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమెకమ్మని వలపు, తియ్యదనం, లేత్రాయం, ధీరత్వం తమిళ భాష. అది సర్వదిశలా వ్యాపించి ఉంది.
అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆఎమెకు సర్వదా విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

అనువాదం: కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



6th_Telugu_Reader_Term_FM Folder.indd 5 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



6th_Telugu_Reader_Term_FM Folder.indd 6 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



# జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.





www.Padasalai.Net

6th_Telugu_Reader_Term_FM Folder.indd 7 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ఇతివృత్తం | పుట | నెలలు |
|---|---|---|---|---|
| | **తెలుగు తీయదనం తెలుగుదనం** | | | |
| 1.1 | తెలుగు తీయదనం | పద్యభాగం | 1 | జూన్ |
| 1.2 | తెలుగు భాష | గద్యభాగం | 4 | |
| 1.3 | స్నేహ భావం | ఉపవాచకం | 7 | |
| 1.4 | వర్ణమాల | వ్యాకరణం | 10 | |
| | **ప్రకృతి** | | | |
| 2.1 | వేమన పద్యాలు | పద్యభాగం | 12 | జూలై |
| 2.2 | సాలార్‌జంగ్ మ్యూజియం | గద్యభాగం | 15 | |
| 2.3 | పర్యావరణ పరిరక్షణ | ఉపవాచకం | 19 | |
| 2.4 | భాషాభాగాలు | వ్యాకరణం | 21 | |
| | **విజ్ఞానం – సాంకేతికం** | | | |
| 3.1 | సుభాషిత రత్నాలు | పద్యభాగం | 22 | ఆగష్టు & సెప్టెంబర్ |
| 3.2 | అబ్దుల్ కలాం | గద్యభాగం | 25 | |
| 3.3 | వృథా చేయం | ఉపవాచకం | 28 | |
| 3.4 | వచనాలు – కాలాలు | వ్యాకరణం | 31 | |
| | **విద్య** | | | |
| 4.1 | విద్యా వైశిష్ట్యం | పద్యభాగం | 33 | అక్టోబర్ |
| 4.2 | అంధుల లిపి నిర్మాత – లూయి బ్రెయిల్ | గద్యభాగం | 37 | |
| 4.3 | విద్య పరమార్థం | ఉపవాచకం | 42 | |
| 4.4 | హల్లులు – రకాలు | వ్యాకరణం | 44 | |
| | **సంస్కృతి – నాగరికత** | | | |
| 5.1 | నా తెలుగు | పద్యభాగం | 45 | నవంబర్ |
| 5.2 | ఉగాది పండుగ | గద్యభాగం | 49 | |
| 5.3 | జానపద కళలు | ఉపవాచకం | 52 | |
| 5.4 | ప్రకృతులు – వికృతులు, నానార్థాలు, పర్యాయ పదాలు | వ్యాకరణం | 55 | |




6th_Telugu_Reader_Term_FM Folder.indd 8 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



| | | | | |
|---|---|---|---|---|
| | | వర్తక వ్యాపారాల అభివృద్ధి | | |
| 6.1 | వృత్తులు – వ్యాపారాలు | పద్యభాగం | 57 | డిశంబర్ |
| 6.2 | కిరాణా కొట్టు | గద్యభాగం | 60 | |
| 6.3 | శ్రమయే మూలధనం | ఉపవాచకం | 64 | |
| 6.4 | లింగ, పురుష, వచనాలు | వ్యాకరణం | 66 | |
| | | దేశం, సమూహం, ప్రభుత్వం, నిర్వహణ | | |
| 7.1 | పల్లె అందాలు | పద్యభాగం | 67 | జనవరి |
| 7.2 | రాణీ రుద్రమదేవి | గద్యభాగం | 73 | |
| 7.3 | అపాయంలో ఉపాయం | ఉపవాచకం | 79 | |
| 7.4 | వాక్యం – వాక్యాంగాలు | వ్యాకరణం | 82 | |
| | | ధార్మిక, తాత్త్విక, చింతన | | |
| 8.1 | వేదసారం – భారతం | పద్యభాగం | 83 | ఫిబ్రవరి |
| 8.2 | నాగార్జునుడు | గద్యభాగం | 88 | |
| 8.3 | శ్రవణకుమారుడు | ఉపవాచకం | 93 | |
| 8.4 | సంస్కృత సంధులు | వ్యాకరణం | 96 | |
| | | మానవత్వం, వ్యక్తిత్వం | | |
| 9.1 | హరిశ్చంద్రుడు | పద్యభాగం | 98 | మార్చి |
| 9.2 | శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి | గద్యభాగం | 103 | |
| 9.3 | పరోపకారం | ఉపవాచకం | 108 | |
| 9.4 | తెలుగు సంధులు | వ్యాకరణం | 111 | |
| | వ్యాసాలు | | 112 | |
| | లేఖలు | | 116 | |



( * ) గుర్తించిన పద్యాలను కంఠస్థం చేయాలి.



6th_Telugu_Reader_Term_FM Folder.indd 9 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

www.Padasalai.Net



6th_Telugu_Reader_Term_FM Folder.indd 10 7/22/2020 12:36:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 1

# 1.1 తెలుగు తీయదనం

## అభ్యసన లక్ష్యాలు

- 'తెలుగు భాష' తీయదనాన్ని ఆహ్లాదించడం.
- 'తెలుగు భాష' గొప్పతనాన్ని వర్ణించడం.
- మన సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకొని తెలుగును అభివృద్ధి చేయడం.
- చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవాటు చేయడం.

www.Padasalai.Net



## ముందుమాట

- మన తెలుగు సాహిత్య కవులను గూర్చి తెలుసుకుందాం.
- తెలుగు భాషకు కవిత్రయం చేసిన సేవలను తెలుసుకుందాం.



6th_Telugu_Reader.indd 1 7/22/2020 12:43:36 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com



నన్నయ తిక్కన ఎఱ్ఱనలు
వన్నెలు చిన్నెలు కూర్చిన భాష

రాయలు మెచ్చిన భాష
రాగాలొలికే భాష

అన్నమయ్య త్యాగయ్యలు
ఆలాపన చేసిన భాష

మాన్యత నవ్యతలున్నది
మా తెలుగు వెలుగు భాష



### ఆలోచించండి - చెప్పండి

- 'తెలుగు భాష' గొప్పతనాన్ని గూర్చి చర్చించండి.
- నేటి తెలుగుకు సేవలందించిన కవులు మరియు వారి రచనల పట్టికను తయారుచేయండి.

## భావం

"దేశ భాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు మన భాషను మెచ్చుకున్నారు. తెలుగు భాషలో నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు మహాభారతాన్ని రచించారు. అందువల్ల భాషకి గొప్పదనం, సొగసు చేకూరాయి. తెలుగు భాష తీయనిది, రాగాలాపనకు అనువైనది. కాబట్టే అన్నమయ్య, త్యాగయ్యలు కీర్తనలను రచించారు. వేమన తన శతకంలో ఎన్నో నీతుల్ని తెలియజేశారు. గురజాడ రచనల ద్వారా సమాజంలో మార్పుకోసం ప్రయత్నం చేశారు. గొప్పతనాన్ని, కొత్తదనాన్ని కలిగి కీర్తింపబడే భాష, వెలుగులు చిందే భాష మన తెలుగు భాష.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| ఆలాపన | = | పాడుట |
| వినీతి | = | గొప్పనీతి |
| మాన్యత | = | గౌరవం |
| నవ్యత | = | కొత్తదనం |



6th_Telugu_Reader.indd 2 7/22/2020 12:43:36 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## సరియైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి.

1. కవిత్రయంలో ఆదికవిగా ప్రసిద్ధి చెందినవారు

   (అ) తిక్కన (ఆ) ఎర్రన (ఇ) నన్నయ

2. దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించినవారు

   (అ) శ్రీకృష్ణదేవరాయలు (ఆ) భారతియారు (ఇ) గురజాడ అప్పారావు

3. గురజాడ అప్పారావు తన రచనల ద్వారాలో మార్పు కోసం ప్రయత్నం చేశాడు.

   (అ) భాష (ఆ) సమాజం (ఇ) కీర్తన

## సరియైన అర్థాల్ని జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. వినీతి | అ. ముగ్గురు కవులు | ( ) |
| 2. నవ్యత | ఆ. బాగు | ( ) |
| 3. మాన్యత | ఇ. కొత్తదనం | ( ) |
| 4. కవిత్రయం | ఈ. గొప్పనీతి | ( ) |
| 5. లెస్స | ఉ. గౌరవం | ( ) |

## ప్రశ్నలు

1. కవిత్రయం అనగా ఎవరు?
2. కవిత్రయం రాసిన గ్రంథమేది?

## విడదీసి రాయండి.

1. రాగాలాపన = __________+ __________
2. నవ్యతలున్నది = __________+ __________

## కలిపి రాయండి.

1. వినీతులు + ఉన్నది = ______________
2. మాన్యతలు + ఉన్నది = ______________



6th_Telugu_Reader.indd 3 7/22/2020 12:43:36 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

గద్యభాగం


# 1.2 తెలుగు భాష

## అభ్యసన లక్ష్యాలు

- మాతృభాష గొప్పతనాన్ని గూర్చి తెలుసుకొనుట.
- మాతృభాషలో చదువుట వలన కలుగు లాభమేమని తెలుసుకొనుట.
- తెలుగు భాషకు గల ఇతర పేర్లను గూర్చి తెలుసుకొనుట.

## ముందుమాట

- రండి బాలల్లారా...! మన తెలుగు భాషలోని తీయదనాన్ని మరియు తెలుగు భాష గొప్పదనాన్ని చాటే పద్యాలను గూర్చి తెలుసుకుందాం.




సంస్కృతంబులోని చక్కెర పాకంబు
అరవభాషలోని అమృతవాణి
కన్నడంబులోని కస్తూరి వాసన
కలిసిపోయె తేటతెలుగునందు. – మిరియాల రామకృష్ణ



6th_Telugu_Reader.indd 4 7/22/2020 12:43:37 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అని మిరియాల రామకృష్ణగారు అన్నట్లు సంస్కృతంలోని తియ్యదనం, తమిళంలోని అమృతత్వం, కన్నడంలోని సుమధుర పరిమళం ఇవన్నీ కలగలిపిన కమ్మనైన భాష మన తెలుగు భాష. భారతదేశంలోని అతిప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. భారతప్రభుత్వం తెలుగుతోపాటు సంస్కృతం, తమిళం, కన్నడ భాషలకు 2008 వ సంవత్సరంలో 'ప్రాచీన భాష' అనే హోదానిచ్చి గౌరవించింది. మన భారతదేశంలోనే హిందీకి తర్వాత ఎక్కువ మంది మాట్లాడే భాష తెలుగు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో తెలుగు అధికార భాషగా వెలుగొందుచున్నది.

ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలుగువాళ్ళు ఎక్కువగా పుదుచ్చేరి, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఎక్కువగా మాట్లాడుతారు. తెలుగుభాషను మాతృభాషగా కలిగినవారు ప్రపంచవ్యాప్తంగా అనేకులున్నారు. నేడు తెలుగువారు ఐ.టి.రంగంలో ప్రపంచాన్నే శాసిస్తున్నారు.

మన తెలుగు భాషకు చాలా ప్రాముఖ్యత ఉందన్న సంగతి మనం గ్రహించాలి. ఎందుకంటే తెలుగుభాష మన మాతృభాష కాబట్టి. ఉత్తమోత్తమైన భాష మన తెలుగు భాష. ఇది ప్రపంచ ఉత్తమలిపుల్లో రెండవ ఉత్తమలిపిగా వెలుగొందుతుంది. తెలుగు భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందింది. ఇది ద్రావిడ భాషలలో ప్రత్యేక ప్రాధాన్యతను పొందిన అతి ముఖ్యమైన మధుర భాషగా వన్నెకెక్కింది. తెలుగు భాషామాధుర్యాన్ని గురించి పలువురు భాషావేత్తలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. సాహిత్యసమరాంగణ చక్రవర్తి, కళాప్రపూర్ణ, కళాపోషకుడైన శ్రీకృష్ణదేవరాయలు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని, తమిళ జాతీయ కవియైన సుబ్రహ్మణ్య భారతియార్ 'సుందర తెలుంగు' అని, ఇటలీ దేశస్థుడైన 'నికోలో కొంటి' 'ది ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని తెలుగుభాషను ప్రశంసించారు. తెలుగు భాష 'తెనుగు','తెనుంగు', 'తెలుంగు', 'ఆంధ్రము' అను పలుపేర్లతో పిలువబడుతుంది. ప్రపంచంలోని కోట్లాది మంది ప్రజల మన్నలను పొందిన జీవద్భాష మన తెలుగు భాష. సంగీతానికి, మంత్రోపదేశానికి చాలా అనుకూలమైన భాష తెలుగు కంటే మరొక్క భాష లేదనడంలో అతిశయోక్తిలేదు.



సుబ్రహ్మణ్య భారతియార్

ఇంతటి గొప్ప ఘనకీర్తిని ఆర్జించిన మన తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన బాధ్యత తెలుగువారైన ప్రతి ఒక్కరి మీద కలదన్న సంగతిని గుర్తించుకోవాలి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మన్నన | = | పొగడ్త. | ప్రాశస్త్యం | = | గొప్పతనం. |
| వాణి | = | పలుకు. | కస్తూరి | = | సువాసన. |
| సుందరం | = | అందం. | మాధుర్యం | = | తియ్యదనం. |
| జీవద్భాష | = | జీవం గల భాష | | | |



6th_Telugu_Reader.indd 5 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## విడదీసి రాయండి.

1. మంత్రోపదేశం = ________ + ________
2. విద్యార్జన = ________ + ________

## కలిపి రాయండి.

1. సమర + అంగన = ______________
2. జీవిత + భాష = ______________

## పర్యాయపదాలు

1. అమృతం – పాలు, నీరు, చావులేనిది
2. తెలుగు – తెనుంగు, ఆంధ్రం
3. రమ్యం – శోభ, అందం, సుందరం

## సరియైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి.

1. 1. 2008 వ సంవత్సరం తెలుగు భాషకు లభించిన గౌరవం
   (అ) ఆధునిక భాష (ఆ) అధికార భాష (ఇ) ప్రాచీన భాష (ఈ) రాజ్యాంగ భాష
2. ప్రపంచ భాషా లిపులలో మొదటిస్థానం గల లిపి
   (అ) ఇంగ్లీష్ (ఆ) తెలుగు (ఇ) తమిళం (ఈ) కొరియా
3. 3. ద్రావిడ భాషా కుటుంబంలో గల మొత్తం భాషల సంఖ్య
   (అ) 15 (ఆ) 11 (ఇ) 25 (ఈ) 23
4. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని తెలుగును చెప్పిన భాషావేత్త
   (అ) సుబ్రహ్మణ్య భారతియార్ (ఆ) షేక్స్పియర్ (ఇ) నికోలోకొంటి (ఈ) సి.పి.బ్రౌన్

## ప్రశ్నలు

1. ద్రావిడ భాషల పేర్లను కొన్నింటిని రాయండి?
2. తెలుగు భాష ఎటువంటిది?
3. తెలుగు భాషను గూర్చి పలువురి అభిప్రాయాలను తెలపండి?



6th_Telugu_Reader.indd 6 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 1

# 1.3 స్నేహ భావం



ఒక రోజు, ఒక జింక భయంతో పరిగెత్తుతూ స్నేహితుల దగ్గరికి వచ్చింది. ఈ జింక ఎవరో, ఎందుకు పరిగెత్తుతూ వస్తుందో ఆ స్నేహితులకు అర్థంకాలేదు. ఎందుకైనా మంచిదని తాబేలు నీటి మడుగులోకి జారుకుంది, ఎలుక కలుగులో దూరింది, కాకి చెట్టుమీదికెగిరింది, ఒక కొమ్మమీద చేరి చుట్టూరా చూసింది. భయపడవలసిన పరిస్థితి ఏదీ లేదని నిశ్చయించుకొని స్నేహితులను బయటకు రమ్మని పిలిచింది. మడుగులో నుంచి వచ్చిన తాబేలు జింక దగ్గరకు ప్రాకుతూ వెళ్ళింది. ఎలుక కలుగులోనుంచి బయటికి వచ్చింది. కాకి నేలపైకి వచ్చి వాలింది. నువ్వెవరివి? ఎందుకు పరిగెత్తుకుంటూ వచ్చావు? ఎందుకు భయపడుతున్నావు? అని తాబేలు జింకను అడిగింది.

జింక మెల్లగా గొంతు సవరించుకొని 'నేను చిత్రాంగుణ్ణి, ఒక వేటగాడు తరుముకుంటూ వచ్చాడు. వాడు నా పరుగును అందుకోలేకపోయాడు. నేను పారిపోయి వచ్చాను. దారి తెలుసుకోలేకపోయాను, మీరిక్కడ



6th_Telugu_Reader.indd 7 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దేవుడిలా కనిపించారు, మీరు నన్ను కాపాడాలి. మీతో స్నేహంచేసి మీతోనే ఉంటాను కాదనకండి' అని వేడుకుంది.



తాబేలు 'చిత్రాంగ ! భయపడకు ఇప్పటి వరకు మేం ముగ్గురం స్నేహితులం, ఇప్పుడు నీవుకూడా మాతోనే ఉండు, అందరం కలసి మెలసి ఉందాం. ఇక్కడ నీకు ఏలోటుఉండదు. హాయిగా ఉందాం' అన్నది. చిత్రాంగుడు ఎంతో సంతోషించాడు.

ఒకనాడు తాబేలు, కాకి, ఎలుక ఒకచోటికి చేరాయి. కానీ మేతకు వెళ్ళిన జింక ఇంకా రాలేదు. దిక్కుతోచక మిత్రుడు కోసం కలతచెందుతున్నాయి. చీకటి ముసురుతూ ఉంది. తాబేలు గబగబ పాకి వెళ్ళలేదు, ఎటుపోయి వెదకాలో ఎలుకకు తెలియడం లేదు కాకి మనస్సులో తళుక్కుమని ఒక ఉపాయం మెరిసింది. దబాలున పైకి చూసింది రివ్వునఎగురుతూ కళ్ళు విప్పార్చి చూస్తూ హఠాత్తుగా క్రిందకు దిగి వలలో చిక్కుకొని ఉన్న జింకనుచూచి దుఃఖిస్తూ చిత్రాంగుణి దగ్గరకు వెళ్ళింది.

"ఎంత ప్రమాదం జరిగింది చిత్రాంగా! నీవు ఈ ఆపద నుండి అయినంత శీఘ్రంగా బయటపడాలి" అన్నది. "ఎలుక ఇక్కడకు వచ్చి ఈ వలత్రాళ్ళను తెంచితే బయటపడుతాను" అన్నది జింక. వెంటనే లఘుపతనకుడు హిరణ్యకుని పిలుచుకొని వచ్చి వలత్రాళ్ళను త్రెంచింది, జింక బయటకు వచ్చింది. 'ఇంత పెద్ద ఆపదలో చిక్కుకున్నావా జాగ్రత్తగా ఉండాలి కదా" అన్నది ఎలుక ఆ మాటకు జింక 'ఎంతో జాగ్రత్తగా ఉన్నా కొన్ని సమయాల్లో అపాయం తప్పదు మిత్రమా! నా జీవితంలో జరిగిన ఓ అపాయానికి సంబంధించిన కథను చెప్తాను" వినండి. నాకు ఆరు నెలల వయస్సున్నప్పుడు ఒక వేటగాడి ఉచ్చులో చిక్కుకున్నాను. వాడు నన్ను ఆ దేశపు రాజకుమారునికి కానుకగా ఇచ్చాడు. రాజు నాకెంతో స్వేచ్ఛ నిచ్చారు. ఒకరోజు నేను రాజభవనంలో నుంచి బయటకు వచ్చి వీధిలో తిరుగుతూ ఉంటే ఊళ్ళోని పిల్లలు నన్ను ముందుకు తరిమారు. అందుకు నేను భయపడి ఒక పూలతోట కంచె మీద నుంచి దూకాను. ఆ తోటలో విహరిస్తున్న అంతఃపుర స్త్రీలు నన్ను పట్టుకొని రాజకుమారుని పడక దగ్గర ఉన్న స్తంభానికి కట్టేశారు. ఆ రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వాన కురుస్తూ ఉంది. చల్లని గాలి వీస్తుంది. నా చిన్ననాటి తీపి కలలు జ్ఞప్తికి వచ్చాయి. ఇలాంటప్పుడు నేను నాకన్నవాళ్ళతోను, స్నేహితులతోను కలసి ఉంటే ఎంత బాగుంటుందో అని మానవ భాషలోమాట్లాడుకున్నాను. రాజకుమారుడు ఆ మాటలు విని ఆశ్చర్యపోయి ఈ వింతను తన కొలువులో చెప్పాడు. ఆలోచించి చివరకు నన్ను అడవిలో విడిచిపెట్టమని సేవకులకు చెప్పాడు. ఈ విధంగా మళ్ళీ నేను పుట్టిన అడివికి వచ్చి స్వేచ్ఛగా బతికాను. ఒక వేటగాడు తరుముతుండగా బెదరి మీ వద్దకు చేరిన విషయం మీకు తెలిసిందే.



ఇంతలో మంధరకం ఎదురుపడింది. వేటగాడు అటువైపు రావడాన్ని కాకిపైనుండి గమనించి, స్నేహితులందరిని తప్పించుకోమని తొందరపెట్టింది. ఇంతలో వేటగాడు రానే వచ్చాడు. ఎలుక కలుగులో దూరింది, జింక



6th_Telugu_Reader.indd 8 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దాక్కుంది. తాబేలు మాత్రం భయంతో నిలిచిపోయింది. వేటగాడు దాన్ని పట్టుకొని వింటినారికి కట్టుకున్నాడు. ఈ ఉపద్రవం నుంచి తప్పించుకోవడానికి మిగిలిన ముగ్గురు స్నేహితులు చురుగ్గా ఆలోచించారు. ఎలుక ఓ ఉపాయం చెప్పింది దాని ప్రకారం వేటగాడు వెళ్ళేదారిలో జింక చచ్చినదానివలే పడి ఉంటే ఆ జింక మీద కాకి వాలి దాని కళ్ళు పొడుచుకొని తింటున్నట్లు నటించాలి, వేటగాడది చూచి జింక దొరికిందని మురుసిపోతూ జింకను భుజానికెత్తుకుందామని తాబేలుని క్రింద దించి జింక వైపు నడిచాడు. అది చూచిన ఎలుక వింటినారిని కొరికింది. తాబేలు తటాలున మడుగులోకి జారింది. ఎలుక కలుగులోకి దూరి కాకికావు మంటు ఎగిరింది. జింక చెంగున పరుగులు తీసింది.

నీతి

ఆపద సమయంలో సమయస్ఫూర్తితో పనిచేయడం.

ఉపాయంతో రాగల ఆపదను తప్పించుకోవడం.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. ఎలుక, తాబేలు, కాకి మంచి మిత్రులని ఎలా చెప్పగలరు?
2. పై పాఠ్యాంశపు కథను మీ సొంత వాక్యాలలో రాయండి.
3. మీరు స్నేహితులకు ఎప్పుడైనా సాయంచేశారా? ఏవిధంగా సాయం చేశారు?
4. మంథరకాన్ని మిత్రులు ఎలా రక్షించారు?
5. జింక రాజభవనం నుంచి ఎలా బయటకు వచ్చింది?
6. ఈ కథలోని నీతిని రాయండి.



6th_Telugu_Reader.indd 9 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

వ్యాకరణం

# 1.4 వర్ణమాల

## వర్ణమాల - వివరణ

తెలుగు భాషలోని యాభైయారు అక్షరాలను అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలని మూడు రకాలుగా విభజించారు.

### అచ్చులు - 16

'అ' నుండి 'ఔ'వరకు గల అక్షరాలను అచ్చులు అంటారు. వీటిని స్వరాలు, ప్రాణాలు అని కూడా పిలుస్తారు.

అవి: అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

### అచ్చులు రెండు రకాలు :

1. హ్రస్వాలు : పొట్టిగా పలుకబడే అక్షరాలు

   అవి: అ ఇ ఉ ఋ ఎ ఒ

2. దీర్ఘాలు: పొడవుగా పలుకబడే అక్షరాలు

   అవి: ఆ ఈ ఊ ౠ ఏ ఐ ఔ

3. వక్రాలు : వంకర అక్షరాలు

   అవి: ఎ ఏ ఒ ఓ

4. వక్రతమాలు: మిక్కిలి వంకర అక్షరాలు

   అవి : ఐ ఔ




### హల్లులు :

'క' నుండి 'హ' వరకు గల అక్షరాలను హల్లులు అంటారు. వీటిని ప్రాణులు, వ్యంజనాలు అని కూడా అంటారు.

**అవి:** క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల ళ వ

శ ష స హ



6th_Telugu_Reader.indd 10 7/22/2020 12:43:38 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## హల్లులు – రకాలు

'క' నుండి 'మ' వరకు గల 27 అక్షరాలను ఐదు వర్గాలుగా విభజించారు. వీటిని స్పర్శాలని అంటారు.

'క' వర్గం – క ఖ గ ఘ ఙ

'చ' వర్గం – చ చ ఛ జ జ ఝ ఞ

'ట' వర్గం – ట ఠ డ ఢ ణ

'త'వర్గం – త థ ద ధ న

'ప' వర్గం – ప ఫ బ భ మ

**పరుషాలు :** కఠినంగా పలుకబడే అక్షరాలను పరుషాలు అంటారు.

అవి : క చ ట త ప

**సరళాలు :** తేలికగా పలుకబడే అక్షరాలను సరళాలు అంటారు.

అవి : గ జ డ ద బ

**అనునాసికాలు :** నాసిక అంటే ముక్కు. ముక్కు సహాయంతో పలుకబడే అక్షరాలను అనునాసికాలు అంటారు.

అవి : ఙ ఞ ణ న మ

**అంతస్థాలు :** అంగిట సహాయంతో పలుకబడే అక్షరాలను అంతస్థాలు అంటారు.

అవి : య ర ఱ ల ళ వ

**ఊష్మాలు :** ఊది పలుకబడే అక్షరాలను ఊష్మాలు అంటారు.

అవి : శ ష స హ

**వర్గయుక్కులు :** యుక్కు అనగా జత. నొక్కి పలుకబడే అక్షరాలను వర్గయుక్కులు అంటారు.

అవి : ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ

**ఉభయాక్షరాలు :** ఉభయమనగా రెండు. అచ్చులతోనూ హల్లులతోనూ చేర్చి ఉపయోగించడం వల్ల వీటిని 'ఉభయాక్షరాలు' అంటారు.

అవి : సున్న 'ం' అందం

అరసున్న 'ఁ' రాముఁని

విసర్గం 'ః' దుఃఖం



6th_Telugu_Reader.indd 11 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

విభాగం 2

# 2.1 వేమన పద్యాలు

## అభ్యసన లక్ష్యాలు

- తెలుగు సాహిత్యంలోని నీతి పద్యాలను వాటి భావాలను తెలుసుకోవడం.
- నిత్యజీవిత సమస్యలను పరిష్కరించుకోవడానికి అనువైన నీతులను నేర్చుకొని వాటిని ఆచరణలో ఉంచాలి.
- నీతి పద్యాలను రాగయుక్తంగా, అభినయ పూర్వకంగా పాడడాన్ని అలవరచుకోవడం.

## కవి పరిచయం

వేమన ప్రజాకవి. సమాజంలోని కుళ్ళుకుతంత్రాలను దృష్టాంత పూర్వకంగా సులభమైనశైలిలో అందరికి అర్థమయ్యే వాడుక భాషలో వివరించిన మన ప్రజాకవి వేమన. శతం అనగా నూరు లేదా వంద. 100 లేక 108 పద్యాలు గల వాటిని శతకాలు అంటారు. వేమన క్రీ.శ. 1540 – 1600 ప్రాంతానికి చెందినవారని పండితుల అభిప్రాయం. వేమన కవిత్వం మకుటం మినహాయించి తాను చెప్పదలచుకొన్న భావాన్ని సూటిగా, స్పష్టంగా మూడు పాదాలలోనే వివరించి చెప్పడం వేమన ప్రత్యేకత.



### వేమన పద్యాలు

మేడిపండు చూడ మేలిమై యుండు
పొట్టవిప్పిచూడ పురుగులుండు
పిరికి వాని మదిని బింక మీలాగురా
విశ్వదాభిరామా వినురవేమ!



6th_Telugu_Reader.indd 12 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**భావం :** ఓ వేమా! మేడిపండు చూడటానికి నిగనిగలాడుతూ కనిపిస్తుంది. దాని పొట్ట విప్పిచూస్తే లోపల పురుగులుంటాయి. అదేవిధంగా పిరికివాడు కూడా గొప్పలు చెప్పుతాడు, కాని లోపల మాత్రం భయపడుతూనే ఉంటాడు.

వేఱుపురుగు చేరి వృక్షంబు చెఱుచును
చీడపురుగులు చేరి చెట్టు జెఱచు
కుత్సితుండు చేరి గుణవంతు జెఱచురా
విశ్వదాభిరామా వినురవేమ!

**భావం :** ఓ వేమా! ఒక చెట్టు వేరుకు పురుగు పడితే ఆ వృక్షం పాడైపోతుంది. ఒక చెట్టుకు చీడపడితే ఆ చెట్టే ఎండిపోతుంది. అదేవిధంగా గుణవంతునితో దుర్మార్గుడు చేరి వాణ్ణి చెడగొడతాడు. అంటే గుణవంతుడు కూడా వాడి మంచి స్వభావాన్ని కోల్పోయి దుర్మార్గుడవుతాడు.

పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు
మాటకన్న నెంచ మనస్సు దృఢంబు
కులము కన్న నెంచ గుణము ప్రధానంబు
విశ్వదాభిరామా వినురవేమ!

**భావం :** ఓ వేమా! ఒక వ్యక్తి ఎంత పూజ చేస్తున్నాడు అనేది ముఖ్యంకాదు, ఎటువంటి బుద్ధితో చేస్తున్నాడు అనేది ముఖ్యం. అదేవిధంగా కులంకన్న గుణం ముఖ్యం.

నీళ్ళలోన మొసలి నిగడి యేనుగు బట్టు
బయట కుక్క చేత భంగపడును
స్థాన బలిమి గాని తన బలిమి కాదయా
విశ్వదాభిరామా వినురవేమ!

**భావం :** మొసలి నీటిలో ఉన్నప్పుడు మధించిన ఏనుగును కూడా పట్టుకొంటుంది. బయట ఉన్నప్పుడు కుక్కచేత కూడా అవమానాన్ని పొందుతుంది. కాబట్టి తన సొంత బలంకన్నా స్థానబలమే గొప్పది.

అనువుగాని చోట నధికుల మనరాదు
కొంచమైన నదియు కొదవుగాదు
కొండ యద్దమందు కొంచమై ఉండదా
విశ్వదాభిరామా వినురవేమ!

**భావం :** మనకు తెలియని చోట గొప్పవారమని చెప్పుకోకూడదు. నెమ్మదిగా ఉన్నంత మాత్రాన పోయేది ఏమిలేదు. పెద్ద కొండ అద్దంలో చిన్నదిగా కనిపించినంత మాత్రాన అది చిన్నదిగా మారదు.



6th_Telugu_Reader.indd 13 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మేడిపండు | = | అత్తిపండు | మేలిమై | = | అందంగా |
| పిరికివాడు | = | భయస్తుడు | మది | = | మనస్సు |
| కుత్సితుండు | = | దుష్టుడు | గుణవంతుడు | = | మంచివాడు |
| దృఢం | = | బలిష్టం | చెఱచు | = | పాడుచేయు |

## కింది పదాలను కలిపి రాయండి.

1. మేలిమై + ఉండు = ________________
2. బింకము + ఈలాగురా = ________________
3. విశ్వద + అభిరామ = ________________

## కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. మేడిపండు చూడ ________________ యుండును.
2. కుత్సితుండు చేరి ________________ చెఱచును.
3. కులంకన్న ________________ ప్రధానం.

## వ్యతిరేక పదాలను రాయండి.

1. పిరికివాడు × ________________
2. కుత్సితుండు × ________________
3. కీడు × ________________
4. దృఢత్వం × ________________

## ప్రశ్నలు

1. పిరికివాని స్వభావమెట్టిది?
2. దుర్జనుని స్వభావమెట్టిది?
3. కులంకన్న ఏది ప్రధానం?
4. స్థాన బలిమి ఎటువంటిది?
5. అనుకూలం కాని చోట ఎలా మెలగాలి?



6th_Telugu_Reader.indd 14 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 2

# 2.2 సాలార్‌జంగ్ మ్యూజియం

## అభ్యసన లక్ష్యాలు

- మ్యూజియం అంటే ఏమిటో తెలుసుకోవడం.
- మన దేశంలోని ప్రసిద్ధ మ్యూజియంల పట్టికను రూపొందించడం.
- మ్యూజియంలోని వివిధ రకాల పురాతన వస్తువులను పట్టిక చేయడం.
- మీ ఊరి సమీపంలో గల పురాతన మ్యూజియంను సందర్శించి, అక్కడి వస్తువుల పేర్లను సేకరించడం.




## ప్రశ్నలకు జవాబులివ్వండి.

- ❖ బొమ్మను చూడండి ఏమి జరుగుతున్నదో చెప్పండి? బొమ్మలో వివిధ జంతువులు ఏమేమి మాట్లాడుకున్నాయో ఊహించి చెప్పండి.
- ❖ జంతుప్రదర్శనశాలలో ఇంకా ఏమేమి ఉంటాయి?

## ఉద్దేశం

మ్యూజియంను, అందులో భద్రపరచే వస్తువులను వాటి పాశస్త్యాన్ని, ఉద్దేశాన్నిపిల్లలకు తెలుపడం. పిల్లలూ! చేయండి!

- పాఠంలోని బొమ్మలను చూడండి.
- బొమ్మలను గూర్చి మాట్లాడండి.



6th_Telugu_Reader.indd 15 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నేను ప్రతిరోజు డైరీ రాస్తా. అందులోని విషయాలు చాలా ప్రత్యేకమైనవి. ఆ విషయాలేమిటో ఈ కింది పాఠంలో మీరే చదివి తెలుసుకోండి.

తేది : **27.08.2018**

ఈ రోజు నా బడి నుండి ఉపాధ్యాయులు, పిల్లలందరం కలసి విహారయాత్రకుబయలుదేరాం. బస్సు హైదరాబాదు చేరుకోగానే కిటికి దగ్గర వెళ్ళి బయటికి చూశాం. కోటలాంటి పెద్ద భవంతిని చూశాం. అదే సాలార్‌జంగ్ మ్యూజియం. అందరం బస్సునుండి దిగి, ప్రవేశ రశీదులు తీసుకొని మ్యూజియంలోకి వెళ్ళాం.



సాలార్‌జంగ్ మ్యూజియం

సాలార్‌జంగ్ మ్యూజియం హైదరాబాదులో ఉన్న దర్శనీయ స్థలాలలో ఒకముఖ్యమైన సందర్శనశాల. ఇది మూసీ నదికి దక్షిణం ఒడ్డున 'దార్ ..... ఉల్ .... షిఫా' అనే ప్రాంతంలో ఉన్నది. హైదరాబాదుకు చెందిన నిజాం పరిపాలకులలో సాలార్‌జంగ్ కుటుంబానికి చెందిన 'మీర్ యూసుప్ అలీఖాన్ సాలార్‌జంగ్' ప్రపంచం నలుమూలలనుండి విలువైన కళాఖండాలను, వస్తు సామగ్రిని సేకరించాడు.

అర్థ చంద్రాకారంగా ఉన్న ఈ మ్యూజియం 1951 డిసెంబర్ 16న ప్రజలుసందర్శించడానికి ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న అతిపెద్ద మ్యూజియాలలో ఇది మూడవ స్థానంలో ఉంది. దీనిలో మొత్తం 38 అరలున్నాయి. ఒక్కొక్క అరలో ఒక్కొక్క తీరుకు చెందిన పురాతన కళాఖండాలు ఎన్నో ఉన్నాయి. ఒక అరలో అన్నీ అద్దాల బొమ్మలుంటే, మరొక అరలో అన్నీ చెక్కమీద చెక్కిన శిల్పాలు, ఇంకొక అరలోపెద్దపెద్ద పెయింటింగ్‌లు, మరొక అరలో అన్నీ దేవుళ్ళ విగ్రహాలు, మొగలు చక్రవర్తులు ఉపయోగించిన షేర్వానీలు, శాలువాలు, గాజు పాత్రలు ఎన్నెన్ని రకాలో ........ చూసినకొద్ది చూడ ముచ్చటగుంది.

ఒక అర పేరు పిల్లల గ్యాలరీ. ఎన్ని మంచి బొమ్మలున్నవో! అందంగా చెక్కతో చేసిన బొమ్మరిండ్లు, ఆ ఇండ్లలోపల ఉండే సామాన్లన్ని బుజ్జి బుజ్జిగా ఉన్నాయి. మంచాలు, సోఫాలు, కుర్చీలు, ఇళ్ళ ముందు తోటలు కళకళలాడుతున్నాయి.

దాని పక్క అరలో అన్నీ యుద్ధానికి సంబంధించిన అందమైన బొమ్మలు, చిట్టి చిట్టి యుద్ధనౌకల బొమ్మలు, బుజ్జి బుజ్జి సిపాయిల బొమ్మలు, అశ్వదళాల బొమ్మలు, ఫిరంగుల బొమ్మలు వందలకొద్ది అద్దాల పెట్టెలలో పెట్టారు. అవి చూసేందుకు చాలా బాగున్నాయి.

ఈ మ్యూజియంలోని గంటల గడియారం చాలా ప్రధానమైనది. ఆ గడియారం చూడటానికి ఇసుక వేస్తే రాలనంత జనం గుమిగూడారు. మా ఉపాధ్యాయులు ఎలాగోల మాకు గడియారం కనబడేటట్లు చేశారు.

గడియారం పెద్ద నగిషీ చెక్కిన చెక్క డబ్బాలో ఉంది. ఎడమ ప్రక్క చిన్న ఇల్లు, దాని తలుపు మూసి ఉంది.



6th_Telugu_Reader.indd 16 7/22/2020 12:43:39 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మధ్యలో ఒక గంట ఉంది. కుడిప్రక్క చెట్టు, చెట్టుక్రింద ఒక మనిషి డోలు కొడుతున్నట్లుంది. అది ప్రతి సెకనుకు ఒక దెబ్బ కొడుతుంది. ఆమూసి ఉన్న తలుపులు తెరుచుకొని ఒక మనిషి బయటకు వచ్చి ఆ గడియారంలో ఎన్ని గంటలు ఉంటుందో అన్ని గంటలు కొట్టి మళ్ళీ లోపలికి వెళ్ళి తలుపులు మూసుకుంటాడు. దాన్ని చూసి మేమందరం విస్తుపోయాం.



గడియారం వెనుక ఉన్న అరలో అన్నీ పాలరాతి శిల్పాలే. ప్రపంచంలో ప్రసిద్ధిచెందిన రెబెక్కా శిల్పం ఈ అరలోనే ఉంది. ఈ రెబెక్కా శిల్పం ఒక ఆడమనిషి నెత్తిమీద నుండి కిందిదాక సన్నటి పరదా కప్పుకున్నట్టు, ఆ పరదా నుండి ముఖం కనబడుతున్నట్టు ఉంది. ఆ శిల్పం ఎంతో తద్రూపముతో కానబడుచున్నది.



అక్కడ నుండి పక్క అరలోకి వెళ్ళాం. అందులో అన్నీ ఏనుగు దంతంతో చెక్కిన శిల్పాలే ఉన్నాయి. ఒక్కొక్కటిని చూస్తూ ఉంటే కళ్ళు జిగేళ్‌మంటున్నాయి. పెద్ద ఏనుగు దంతంమీద పడవ ఇల్లు ఉన్నట్లు, అది సముద్రంలో పోతున్నట్లు, ఇంకొక దంతంమీద సీతారాములు వనవాసం చేస్తున్నట్లు ఉన్నాయి. ఇంకా విచిత్ర దర్పణంలో నిలువెత్తు చెక్క శిల్పాలు ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి. తీరుతీరు వస్తువులు లెక్కలేనన్ని బొమ్మలున్నాయి. ఇవన్నీ చూసుకుంటూ బయటికి వచ్చి బస్సులో ఎక్కి బడికి ఆనందంతో చేరాం.

ఇంతటి అందమైన అద్భుతమైన ప్రదర్శనశాలను ప్రతి ఒక్కరు తప్పక సందర్శించవలసిందే. నేను రోజు డైరీలో రాసిన విషయాలలో ఇది చాలా ప్రత్యేకమైంది. మళ్ళీ మళ్ళీ చదువుకోవడానికి ఉపయోగపడే పేజీలు. బాగా నచ్చిన, ఎన్నటికి మరువలేని ఆనందానిచ్చే పుటలు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మ్యూజియం | = | వస్తుప్రదర్శనశాల | దర్పణం | = | అద్దం |
| విహారయాత్ర | = | విజ్ఞానయాత్ర | భవంతి | = | పెద్ద భవనం |
| నగిషీ | = | సొగసు | విస్తుపోవడం | = | ఆశ్చర్యపడటం |



6th_Telugu_Reader.indd 17 7/22/2020 12:43:40 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వ్యతిరేక పదాలు రాయండి.

1. అందం × ____________
2. బయట × ____________
3. పొట్టి × ____________
4. దృశ్యం × ____________
5. నిజం × ____________

## కలిపి రాయండి.

1. మేము + అందరం ____________
2. వెనుక + ఉన్న ____________
3. తత్ + రూపం ____________

## ప్రకృతి వికృతులు రాయండి.

1. సంతోషం - ____________
2. విషయం - ____________
3. ఆకాశం - ____________
4. ప్రయాణం - ____________

## సరియైన పదాలతో ఖాళీలను పూరించండి.

1. సాలార్‌జంగ్ మ్యూజియం ________ నది ఒడ్డున గలదు.
   (అ) గోదావరి (ఆ) దక్షిణ పెన్నా (ఇ) మూసీ నది (ఈ) కృష్ణ
2. సాలార్‌జంగ్ మ్యూజియం ________ ఆకారంలో ఉంది.
   (అ) చంద్రాకారం (ఆ) అర్థ చంద్రాకారం (ఇ) త్రిభుజాకారం (ఈ) నక్షత్రాకారం
3. సాలార్‌జంగ్ మ్యూజియంలో ________ అరలున్నవి.
   (అ) 28 (ఆ) 38 (ఇ) 48 (ఈ) 58
4. సాలార్‌జంగ్ మ్యూజియంలోని గడియారపు బొమ్మ ఎడమ వైపు ________ ఉంది.
   (అ) చెట్టు (ఆ) చిన్న ఇలు (ఇ) జంతువు (ఈ) గంట

## ప్రశ్నలు.

1. సాలార్‌జంగ్ మ్యూజియంలో చూడదగిన అంశాలేవి?
2. సాలార్‌జంగ్ మ్యూజియంలో గల గంటలు కొట్టే గడియారాన్ని గూర్చి రాయండి.
3. మీరు చూసిన స్థలాలను గురించి మిత్రునికి ఒక లేఖ రాయండి.



6th_Telugu_Reader.indd 18 7/22/2020 12:43:40 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

విభాగం 2

# 2.3 పర్యావరణ పరిరక్షణ

పర్యావరణం దేవుడు ఇచ్చిన ఒక అందమైన సృష్టి. పర్యావరణం మనిషి ఆనందంగా, ఆహ్లాదంగా జీవించడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ గాలి, నీరు, నేల, వెలుతురు, ఆడవులు మొదలైనవి మనిషి జీవితాన్ని సుఖమయం చేస్తాయి. ఈ సృష్టిలో భూమి మాత్రమే జీవానికి కావలసిన వాతావరణం కలిగి ఉన్నదని అందరి భావన. చక్కని పర్యావరణం లేకుండా ఇక్కడ జీవితం ఎలా ఉంటుందో మనం అంచనా వేయలేం. కాబట్టి పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం.

## పర్యావరణ సమస్యలు

మనిషి సృష్టించే రకరకాల సాంకేతిక పరికరాల ద్వారా వాతావరణం ప్రతిరోజు క్షీణిస్తుంది. అంతేకాకుండా వాతావరణ కాలుష్యం మనిషి ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. రేడియో, టీవి, సెల్‌టవర్లు నుండి వెలువడే రేడియోధార్మిక కిరణాలు జీవన మనుగడను దెబ్బతీస్తున్నాయి. అనేక పక్షులు ఈ రేడియోధార్మిక కిరణాల ద్వారా చనిపోతున్నాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాల ద్వారా నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయి. పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థపదార్థాలు నదులలో వదలడం వల్ల జలచరాలు రోజురోజుకీ క్షీణిస్తున్నాయి. పంటపొలాలకు కలుషిత నీరు ఇవ్వడం ద్వారా ఆహార సంపద, నాణ్యత తగ్గుతూ వస్తుంది. రసాయనిక ఎరువులు వాడడం వల్ల నేల, నీరు కలుషితమవుతున్నాయి. వివిధ రకాల రసాయనాలు ఆహారం ద్వారా శరీరంలోకి చేరుకొని అనారోగ్యానికి దారితీస్తున్నాయి. రోడ్లు, భవనాలు విస్తరించడం వల్ల వర్షపునీరు భూమిలోకి ఇంకటం లేదు. దాని ద్వారా భూగర్భ జలాల కొరత తగ్గి నీటి కొఱత ఏర్పడుచున్నది. చెట్లను వివిధ కారణాలచేత నరికివేయడం వల్ల ఓజోన్ పొర క్షీణించడానికి కారణమగుచున్నది.

అటవీ నిర్మూలన వలన వాతావరణంలో మరియు భౌగోళిక పరిస్థితులలో తీవ్రమైన మార్పులు సంభవిస్తున్నాయి. వాటిలో గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) మరియు గ్రీన్‌హౌస్ ప్రభావాలకు ముఖ్యకారణంగా పరిగణించవచ్చును. గ్రీన్‌హౌస్ వాయువుల ఉత్పత్తిలో 20% వరకు ఉష్ణమండలంలోగల అడవులను నిర్మూలించటంవల్ల జరుగుతుంది. అడవులు (చెట్లు) కిరణజన్య సంయోగక్రియ అనే ప్రక్రియ ద్వారా వాతావరణంలో ఉన్న బొగ్గు పులుసు వాయువును గ్రహించి తిరిగి ప్రాణవాయువును విడుదలచేస్తాయి. అడవులను నరికి పాడుచేయడం వల్ల వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు తొలగించబడదు. ఇలా ఉన్న ఆ వాయువు భూమి చుట్టూ ఒక పొరను ఏర్పరచి సూర్యుని నుంచి వచ్చే రేడియోధార్మికతను బయటకి పోనియ్యకుండా వాతావరణంలోనే పట్టివేసి ఉంచుతుంది. ఈ రేడియోధార్మికత ఉష్ణంగా మారి భూమిలోని ఉష్ణోగ్రతను విపరీతంగా పెంచుతుంది. ఈ విధానాన్ని గ్రీన్‌హౌస్ ప్రభావమని అంటారు. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఉష్ణమండల అడవులను తొలగించడం వల్ల ఏటా 1500 కోట్ల టన్నుల కార్బన్ విడుదల అవుతుంది.



6th_Telugu_Reader.indd 19 7/22/2020 12:43:40 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చెట్లు గాలిలో ఉన్న విషవాయువులను మరియు బొగ్గుపులుసు వాయువును గ్రహించి, భౌగోళిక పరిస్థితుల సమతుల్యతను కాపాడటంలోవిశేషపాత్రను పోషిస్తున్నాయి.

**పర్యావరణాన్ని కాపాడటానికి అనుసరించవలసిన మార్గాలు**

- పర్యావరణాన్ని అవసరమున్నంత వరకు సద్వినియోగం చేసుకుంటూ దానినికాపాడుకోవడమే సరియైన పరిష్కార మార్గం అవుతుంది.
- వ్యాపార, పారిశ్రామికవేత్తలు స్వార్థపరంగా ఆలోచించకుండా పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు చేపట్టాలి. సాధ్యమైనంత తక్కువ నీటిని వాడడం, ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడం, పంటలకు కృత్రిమ రసాయనాలు వినియోగించకుండా సహజ ఎరువులు వినియోగించడం, చెట్లను నాటడం మొదలైన వాటి ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు.
- పర్యావరణ పరిరక్షణే మానవ మనుగడకు మంచి మార్గమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

పర్యావరణాన్ని కాపాడటంలో అడవులు చాలా ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. ఒక దేశం యొక్క వర్షపాతం ఆ దేశం యొక్క అడవులపై ఆధారపడి ఉంటుంది అనడంలో సందేహంలేదు. ఒక దేశం యొక్క మొత్తం విస్తీర్ణంలో అడవులు మూడింటిలో ఒక భాగముండాలి. కాని ప్రస్తుతం భారతదేశంలో సుమారు 24% మాత్రమే అడవులు ఉన్నాయి. ఇందువల్ల భూమి తీవ్ర వేడిమికి గురియై భూతాపం ఏర్పడి పర్యావరణ సమతుల్యతలో అఘాతం ఏర్పడుతుంది. భూతాపం అనేక ఇబ్బందులకు దారితీస్తుంది. మన దేశంలోని



హిమాలయాలలో ఉన్న మంచు అంతా ఎక్కువ నిష్పత్తిలో కరిగి నదులలో నీరు వరదలుగా పొంగి సముద్రంలోకలిసిపోయి సముద్ర మట్టం పెరిగి అనేక సముద్రతీర ప్రాంతాలలోని పట్టణాలన్నీ సముద్రపునీటిలో మునిగిపోయే ప్రమాదం ఏర్పడవచ్చు. ఒకేసారి మంచుకొండలు కరగడం వలన జీవనదులన్నీ ఎండిపోయే అవకాశం ఏర్పడవచ్చు. జీవనదులు ఎండిపోతే నీటి సమస్య ఏర్పడి వ్యవసాయం దెబ్బతింటుంది.

కాబట్టి ఇన్ని ఇబ్బందులను తెచ్చిపెట్టి నేలమీద ఉన్న జీవరాశులు, జంతుజాలం మరియు అనేక ప్రాణుల మనుగడకే ముప్పును తెచ్చిపెట్టే పర్యావరణ సమస్యను అవగాహన చేసుకొని, పర్యావరణ సంరక్షణ మార్గాలను తెలుసుకొని వాటిని ప్రతి ఒక్కరు అనుసరించి మన ప్రకృతిని, జీవరాశుల్ని, వృక్షజాలాన్ని, మానవ జాతిని, మన భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అనడంలో సందేహం లేదు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. కాలుష్య రకాలను తెలపండి.
2. నీటి కాలుష్యం ఏర్పడటానికి గల కారణాలు ఏవి?
3. వాయు కాలుష్యాన్ని ఎలా అరికట్టవచ్చు?
4. పర్యావరణం అనగానేమి?
5. భూతాపం వల్ల కలిగే నష్టాలను చర్చించండి.




6th_Telugu_Reader.indd 20 7/22/2020 12:43:40 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


విభాగం 2

వ్యాకరణం

# 2.4 భాషాభాగాలు




**మనోచిత్రం**




**నామవాచకం :** నామం అంటే పేరు. పేర్లను తెలిపే పదాలను నామవాచకం అంటారు.
ఉదా॥ రాముడు, నెమలి మొదలైనవి.

**సర్వనామం :** నామవాచకానికి బదులుగా వాడబడే పదాలు
ఉదా॥ అతడు, ఆమె, అవి మొదలైనవి.

**క్రియ :** పనిని తెలిపే పదాలు
ఉదా॥ తినడం, పాడడం, రాయడం మొదలైనవి.

**విశేషణం :** నామవాచకం, సర్వనామాల యొక్క గుణాలను తెలిపే పదాలను విశేషణాలు అని అంటారు.
ఉదా॥ తీపి, చక్కని మొదలైనవి.

**అవ్యయం :** లింగ, వచన, విభక్తులు చేరనిది
ఉదా॥ ఓహో, ఔరా, ఆహా మొదలైనవి.



6th_Telugu_Reader.indd 21 7/22/2020 12:43:41 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 3

# 3.1 సుభాషిత రత్నాలు

## అభ్యసన లక్ష్యాలు

- సుభాషిత రత్నాలలోని పద్యాలను నేర్చుకొని వాటిలోని నైతిక విలువలను తెలుసుకుందాం.
- కింద ఇవ్వబడిన పద్యాలను ఉచ్చారణ దోషం లేకుండా చదవడం మరియు అక్షరదోషం లేకుండా రాయడానికి ప్రయత్నిద్దాం.

## కవి పరిచయం



ఏనుగు లక్ష్మణకవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లా, పెద్దాడ గ్రామంలో నివసించారు. క్రీ.శ. 1720 – 1780 మధ్యకాలంలో జీవించినట్లుగా చారిత్రకుల అభిప్రాయం. భర్తృహరి సంస్కృతంలో రచించిన సుభాషిత 'త్రిశతి'ని ఏనుగు లక్ష్మణకవి, పుష్పగిరి తిమ్మన, ఎలకూచి బాలసరస్వతి అనే ముగ్గురు కవులు తెలుగులోకి అనువాదం చేశారు. సుభాషిత రత్నావళి. రామేశ్వర మహాత్మ్యం, విశ్వామిత్ర చరిత్ర, గంగా మహాత్మ్యం, రామ విలాసం అనేవి వీరి ఇతర ప్రసిద్ధ రచనలు.

www.Padasalai.Net

తే॥ విద్యచే భూషితుండయి వెలయుచున్న
దొడరి వర్జింప నగు జుమీ దుర్జనుండు
చారు మాణిక్య భూషిత శస్త మస్త
కంబైన పన్నగము భయంకరము గాదె.

**భావం:** దుష్ట స్వభావం కలవాడు విద్యావంతుడై ఎంత పేరు ప్రఖ్యాతలు పొందిన వాడైనా అతడిని విడిచిపెట్టాలి కాని చేరదీయకూడదు. ఎలాగైతే అందమైన, విలువైన మణి భయంకర విషసర్పం తలపై ఉంటే దాన్ని పొందడానికి ఎవ్వరూ ప్రయత్నించరు కదా.

తే॥ మొదల జూచిన కడుగొప్ప పిదప గుఱుచ
యాది కొంచము తర్వాత నధికమగుచు
తనరు దినపూర్వ పరభాగ జనితమైన
ఛాయ పోలిక కుజన సజ్జనుల మైత్రి

**భావం:** దుర్జనుల స్నేహం ఉదయకాలపు నీడవలె అధికంగా ఉండి తర్వాత మధ్యాహ్నపు నీడవలె క్రమంగా తగ్గిపోతుంది. కాని సజ్జనుల స్నేహం మొదట మధ్యాహ్నపు నీడవలె కొంచెంగా ఉండి పిదప సాయంకాలపు నీడవలె వృద్ధిచెందుతుంది.



6th_Telugu_Reader.indd 22 7/22/2020 12:43:41 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉ॥ ఆపదలందు ధైర్య గుణ మంచిత సంపదలందు దాల్మియున్
భూప సభాంతరాళమునఁ బుష్కల వాక్చాతురత్వ మాజిబా
హాపటు శక్తియున్, యశమునన్ దనురుక్తియు విద్యయందు వా
ఛాపరివృద్ధియున్ బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

**భావం :** ఆపద కలిగినప్పుడు ధైర్యగుణాన్ని, మంచి సంపదలు కలిగినప్పుడు ఓర్పును, రాజ సభలో మాటల నేర్పరితనాన్ని, యుద్ధరంగంలో గొప్ప భుజబలాన్ని, కీర్తి విషయంలో ఆసక్తిని, విద్యలో అభివృద్ధి చెందాలనే కోరికను కలిగి ఉండడం సజ్జనులకు సహజసిద్ధంగా కలిగే మంచి గుణాలు.

చ॥ అతనికి వార్ధి కుల్యమగు, నగ్ని జలంబగు, మేరు శైల మం
చిత శిల లీల నుండు, మద సింహము జింక తెఱగుదాల్చుగో
పిత ఫణి పూలదండయగు, భీష్మ విషంబు సుధారసంబగున్
క్షితి జన సమ్మతంబగు సుశీల మదెవ్వని యందు శోభిలున్

**భావం :** లోకంలో ప్రజలందరు మెచ్చిన సత్ప్రవర్తనను ఎవరు కలిగి ఉంటారో వారికి సముద్రం కూడా పిల్లకాలువలాగా అనిపిస్తుంది. నిప్పు, నీరులాగా మేరు పర్వతం చిన్నరాయిగా అవుతుంది. మదించిన సింహం జింకలాగా సాధువు అవుతుంది. కోపంతో బుసలుగొట్టే సర్పం కూడా పూలదండైపోతుంది. భయంకరమైన విషం కూడా అమృతమైపోతుంది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| వర్జింప | = | విడచిపెట్టుట | పన్నగం | = | సర్పం |
| కురుచ | = | కొంచెం | పూర్వం | = | ఉదయం |
| ఛాయ | = | నీడ | కుజన | = | దుర్జన |
| మైత్రి | = | స్నేహం | తాల్మి | = | ఓర్పు |
| ఆజి | = | యుద్ధం | బాహాపటుశక్తి | = | భుజబలపరాక్రమం |
| యశస్సు | = | కీర్తి | వాంఛ | = | కోరిక |
| సజ్జనులు | = | మంచివారు | కుల్య | = | కాలువ |
| వార్ధి | = | సముద్రం | ఫణి | = | పాము |
| సుధారసం | = | అమృతం | క్షితి | = | భూమి |
| సుశీలం | = | మంచిప్రవర్తన | | | |

### కలిపి రాయండి.

1. మద + ఇభ = ____________
2. భయంకరము + కాదె = ____________



6th_Telugu_Reader.indd 23 7/22/2020 12:43:41 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. వాక్ + చాతుర్యము = ________________

4. సభ + అంతర = ________________

## ప్రకృతి – వికృతి

1. విద్య – విద్దె
2. వైద్యుడు – వెజ్జు
3. ధర్మం – దమ్మం
4. గుణం – గొనం
5. శక్తి – సత్తి
6. కీర్తి – కీరితి
7. పద్యం – పద్దెం

## వ్యతిరేక పదాలు

1. ధైర్యం × అధైర్యం
2. విరక్తి × అనురక్తి
3. కీర్తి × అపకీర్తి
4. ఖ్యాతి × అపఖ్యాతి
5. ఓర్పు × తొందరపాటు

## కింది గడులలోని అక్షరాలతో వీలైనన్ని పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| వా | న | రు | డు | హ |
| వృ | మీ | మా | బా | రు |
| క్ష | సా | మి | లు | డు |
| ము | లు | డి | డు | వా |
| న | రు | డు | తో | ట |

ఉదాహరణ : 1. తోట

2. ________________
3. ________________
4. ________________
5. ________________

## ప్రశ్నలు

1. దుర్జనుడు ఎలాంటివాడు?
2. కుజన సుజన మైత్రి ఎలా ఉంటుంది?
3. ఉత్తముల గుణాలు ఏవి?
4. మంచి శీలం కలిగిన వారికి ఎదురయ్యే సమస్యలకు ఎలా పరిష్కారం జరుగుతుందని కవి వర్ణించాడు?
5. ఏనుగు లక్ష్మణ కవి కాలాన్ని తెలపండి?
6. పాఠంలోని పద్యాలకు మీ స్వంత మాటలలో భావాలను రాయండి.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 24 7/22/2020 12:43:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 3

# 3.2 అబ్దుల్ కలాం

## అభ్యసన లక్ష్యాలు

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న నానుడికి తగ్గట్టు మూడు పువ్వులు ఆరుకాయలుగా తన మేధాశక్తిని పెంచుకొని తన జ్ఞానాన్ని అందరికి పంచుతూ, వైజ్ఞానిక శాస్త్రవేత్తగా దేశప్రథమ పౌరుడిగా అందరి మన్ననలను చూరగొని, నిరాడంబరంగా, నిస్వార్థంగా తన జీవనాన్ని సాగించి, విద్యార్థులలో భవిష్యత్తు గురించి కలలను రేకెత్తించి, వారిలో దేశభక్తిని పెంపొందించిన, మన దేశ అత్యున్నత గౌరవ పురస్కారమైన "భారతరత్న"చే సత్కరించబడిన డాక్టర్. శ్రీ. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారిని గూర్చి తెలుసుకుందాం రండి.



'ఏ.పి.జె.అబ్దులాం కలాం' అని ప్రియంగా పిలువబడే గొప్ప మహానీయుడు అవుల్-పకీర్-జైనులబ్దిక్ అబ్దుల్ కలాం గారు. వీరు అక్టోబర్ 15, 1931 వసంవత్సరంలో తమిళనాడు రాష్ట్రంలోని 'రామనాథపురం' జిల్లాలో గల 'రామేశ్వరం'లో జన్మించారు. వీరిదొక మహ్మదీయ మతానికి చెందిననిరుపేద కుటుంబం. ఇతని తండ్రి పేరు జైనులబ్దిన్, తల్లి పేరు ఆషియమ్మ. ఈయన తన ప్రాథమిక విద్యను రామేశ్వరంలోని ప్రాథమిక పాఠశాలలో అభ్యసించారు. ఈయన సగటు తెలివి గల విద్యార్థిగా ఉన్నప్పటికిని కష్టపడి చదివి నేర్చుకోవడానికి తపనపడేవారు. ప్రాథమిక విద్యానంతరం మాధ్యమిక విద్యను రామనాథపురంలోని స్క్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో పూర్తిచేసి, తిరుచ్చిరాపల్లి 'సైంట్ జోషఫ్ కళాశాల'లో చేరి 1954 వ సంవత్సరంలో భౌతికశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. క్రీ.శ. 1955 వ సంవత్సరం మద్రాసు ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో చేరి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాను పూర్తి చేశారు.

### శాస్త్రవేత్తగా అబ్దుల్ కలాం

క్రీ.శ. 1960 వ సంవత్సరం కలాంగారు, డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) లో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ శాస్త్రవేత్తగా చేరారు. కలాం గారు భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్‌ను తయారుచేయడం ద్వారా తన వైజ్ఞానికశాస్త్రవేత్త వృత్తిని ప్రారంభించారు. క్రీ.శ. 1969లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థలోచేరి మొట్ట మొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం ప్రయోగానికి డైరక్టరుగా పనిచేసి,క్రీ.శ. 1980జూలై మాసంలో ఈ వాహనం ద్వారా రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గరకక్షలో విజయవంతంగా చేర్చి దేశ ఘనతను ప్రపంచానికి చాటారు. 1970 లో స్థానికంగాతయారైన రాకెట్టును ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడంఇస్రో చరిత్రలో మైలురాయి. జూలై 1992వ సంవత్సరం నుంచి డిసంబరు 1999 వరకు భారతదేశ ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుడిగా మరియు



6th_Telugu_Reader.indd 25 7/22/2020 12:43:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ యొక్క ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో పొక్రాన్ అణుపరీక్షలలో కలాంగారి రాజకీయ సాంకేతికపాత్ర ఎంతో ప్రశంసనీయమైంది. కలాంగారు వికలాంగుల కోసం చేతి ఊత కర్రలను తయారుచేసి ఇచ్చారు.

### రచయితగా కలాం

ఇండియా 20 –20, ఇగ్నైటెడ్‌మైన్డ్స్, ఇండియా మైట్రీం ఎన్‌విజనింగ్ ఎన్, ఎమ్‌పవర్డ్‌నేషన్, వింగ్స్ ఆఫ్ ఫైర్ మొదలైన పుస్తకాలను రచించారు. ఆంగ్లభాషలో ఎన్నో రచనలు చేశారు. ఆంగ్లంలోను, తమిళంలోను మంచి భాషాప్రావీణ్యతను సంపాదించారు. ప్రతి ప్రసంగంలోను అక్కడక్కడ తిరుక్కురళ్ సూక్తులను ఉదహరించేవారు. కలాంగారికి విద్యార్థులంటే చాలా ఇష్టం. దేశంలోనే అత్యున్నత పదవైన రాష్ట్రపతి పదవిని అలంకరించినప్పటికీ ఉపాధ్యాయవృత్తినే గొప్పగా భావించేవారు. అనేక విలువైన నైతిక మరియువైజ్ఞానిక, సాంకేతిక వివరాలను ఎప్పటికప్పుడు అందరితో చర్చించేవారు.

### రాజకీయం

2002 వ సంవత్సరం భారతప్రభుత్వ రాష్ట్రపతి ఎన్నికలలో పోటీచేసి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కలాంగారు తాను రచించిన ఇండియా 20 – 20 అనే పుస్తకంలో భారతదేశం 2020 సం॥ నాటికి ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి తన విలువైనఅభివృద్ధి ప్రణాళికను సూచించారు. భారతదేశ అధ్యక్ష పదవిలో ఎటువంటి మచ్చలేనిమహారాజుగా కీర్తినార్జించారు. ఆయన ఎంతటి గొప్ప పదవిని అలంకరించినప్పటికి, నిరాడంబరంగా జీవనాన్ని గడిపారు.

తన జీవితాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించారు. భారత రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పుడు తన కుటుంబ సభ్యులు, తనని కలవడానికి వచ్చి రాష్ట్రపతి భవనంలో కొన్నిరోజులు బస చేసినప్పుడు వారికి తిండి, బట్టల ఖర్చు, ప్రయాణ ఖర్చులు అన్నీ భరించడానికి ప్రభుత్వధికారులు ముందుకొచ్చినప్పటికిని, అంగీకరించక వారికి అయిన మొత్తంఖర్చును తన సొంత డబ్బుతో ఖర్చుపెట్టిన నిస్వార్థ జీవి మన కలాంగారు. ఆయన తన కోసం ఒక కారో, వాహనమో, ఇల్లో, ఖరీదైన దుస్తులో వేటిని యాచించలేదు. పొందాలనే అభిలాషకూడా లేని త్యాగధనుడు. ఆయన అధ్యక్షపదవి కాలం ముగిసి రాష్ట్రపతి భవనంవదలివెళ్ళేటప్పుడు అతని ఆస్తి కేవలం నాలుగు దుస్తులతో కూడిన సూట్‌కేస్‌మరియు తన స్వయార్జితమైన రెండువేల పుస్తకాలు.

భారతప్రభుత్వం ఈయనకు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" బిరుదును ఇచ్చిసత్కరించింది. ఇంతటి మహా వక్త, ప్రజల రాష్ట్రపతి భారతజాతి ఎప్పటికి మరువలేనిఅబ్దుల్ కలాంగారు, మేఘాలయ షిల్లాంగ్ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో 2015, జూలై 27 వ తారీఖున హఠాత్తుగా గుండె నొప్పితో మరణించి భారత ప్రజానీకాన్ని శోకసముద్రంలో ముంచి స్వర్గస్థులైనారు.

## అభ్యాస వేదిక

### కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. అబ్దుల్‌కలాం ______________ రాష్ట్రంలో జన్మించారు.

(అ) ఆంధ్రప్రదేశ్ (ఆ) తమిళనాడు (ఇ) కర్ణాటక (ఈ) పాండిచ్చేరి



6th_Telugu_Reader.indd 26 7/22/2020 12:43:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

2. అబ్దుల్‌కలాం పొందిన అత్యున్నత పౌరపురస్కారం ______________

    (అ) పద్మభూషణ (ఆ) పద్మశ్రీ (ఇ) భారతరత్న (ఈ) డాక్టరేట్

3. అబ్దుల్‌కలాంగారిని ______________ పితామహుడిగా పిలుస్తారు.

    (అ) క్షిపణి (ఆ) పద్మశ్రీ (ఇ) భౌతికశాస్త్రం (ఈ) ఏరోనాటికల్

4. అబ్దుల్‌కలాం వికలాంగుల కోసం ______________ తయారుచేశాడు.

    (అ) చెవి మిషన్లు (ఆ) ద్విచక్ర వాహనం (ఇ) కళ్ళద్దాలు (ఈ) బరువులేని ఊతకర్ర

## ప్రశ్నలు

1. అబ్దుల్‌కలాం ఎప్పుడు, ఎక్కడ జన్మించారు? వారి తల్లిదండ్రుల పేరేమి?
2. అబ్దుల్‌కలాం విద్యాభ్యాసాన్ని గూర్చి రాయండి.
3. అబ్దుల్‌కలాం గారి రచనలేవి?
4. అబ్దుల్‌కలాంగారు పొందిన పురస్కారాలేవి?

### అబ్దుల్‌కలాంగారి జీవిత చరిత్రకు మనోచిత్రాన్ని తయారుచేయండి.

కింది అంశాలను ఆధారంగా చేసుకొని రాయండి.

| | | |
|---|---|---|
| పుట్టిన తేది, | తల్లిదండ్రులు, | విద్యాభ్యాసం, |
| ఉద్యోగం, | విజ్ఞానశాస్త్రవేత్త, | క్షిపణినాయకత్వం, |
| పురస్కారం, | రాష్ట్రపతి, | మరణం. |

www.Padasalai.Net





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

విభాగం 3

# 3.3 వృధా చేయం



సాధారణంగా డబ్బును పొదుపుచేయాలని మనకు తెలుసు. అట్లే నీటిని కూడా పొదుపుగావాడాలని తెలుసు, కాని దానిని మనం ఆచరించడం లేదు. శైలజ, లక్ష్మి, రాధ ముగ్గురుమంచి మిత్రులు. ఆ రోజు, ఆదివారం శైలజ అన్నం తిని హడావిడిగా ఆటలాడుకోవడానికి బయలుదేరింది. దారిలో ఆమె చూపు గోడపై అతికించి ఉన్న పెద్ద కాగితంపై పడింది. ఇంతలోనే శైలజ స్నేహితులైన లక్ష్మి, రాధలు అటువైపుగా వచ్చారు.

**లక్ష్మి:** ఏంటిశైలజా గోడ వైపు అలా చూస్తున్నావు?

**శైలజ:** "ఏమిలేదే! గోడపై ఏదో కాగితం అతికించి ఉంటేను, అందులో ఏమి రాసుందా అని చూస్తున్నాను.'అందరు ఆ కాగితాన్ని చదవటం ప్రారంభించారు. అందులో కిందివిధంగా రాసి ఉంది.

**ఒక్క నిమిషం ఆలోచించండి**

1. విద్యుత్తు వినియోగదారులకు విజ్ఞప్తి!
2. విద్యుత్తు విలువ మీకు తెలుసు. దానిని ఎంత పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. లేకపోతే భవిష్యత్తు అంధకారం అవుతుంది.

"నేటి విద్యుత్తు పొదుపు – రేపటి జాతికి వెలుగు"

**విద్యుత్తు పొదుపు చేయడానికి కొన్ని సూచనలు:**

1. ఇంట్లో ఉన్నప్పుడు పగటివేళ విద్యుత్తు దీపాలు వెలిగించకండి.



6th_Telugu_Reader.indd 28 7/22/2020 12:43:42 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

2. ఎల్.ఇ.డి. బల్బులను మాత్రమే వాడండి.

3. గాలి, చల్లదనం కోసం విద్యుత్తు ఫంకాలు, ఏ.సీ.లు, కూలర్లకు బదులుగా, విసనకర్రలు, కిటికీలు తెరచివుంచడం లాంటివి చేయాలి.

4. ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు అన్నీ విద్యుత్తు సాధనాలను ఆపివేయాలి.

5. అనవసరంగా ఫ్రిడ్జ్‌ని తెరుస్తూ, మూస్తూ ఉండకూడదు.

6. గ్రీజర్, హీటర్, లిఫ్ట్ మొదలైన వాటిని అనవసరంగా ఉపయోగించరాదు.

7. ఎలక్ట్రిక్ కుక్కర్, మైక్రోవోవెన్‌లకు బదులుగా గ్యాస్‌పొయ్యిని వాడండి.

ఇంతలో నర్మద అక్కడికి వచ్చింది. నర్మద రావడంతో పిల్లలందరు అక్కా! అని ఆమె చుట్టూ చేరారు.

**నర్మద :** "ఏమి మాట్లాడుకుంటున్నారమ్మా?"

**శైలజ :** "అక్కా! గోడలపై పెద్ద పెద్ద కాగితాలు అతికించి ఉండటాన్ని చూసి మేముదానిని గురించే మాట్లాడుకొంటున్నాం."

**నర్మద :** "అదా సంగతీ! నేను కూడా చూశాను. అది పెద్ద కాగితం కాదు, దానిని పోస్టర్ అని చెప్పాలి."

**రాధ :** "దానిని ఎందుకు అక్కడ అతికించారక్కా?"

**నర్మద :** విద్యుత్తు శాఖ వారు వాటిని అతికించారు. విద్యుత్తును పొదుపుచేసే మార్గాలనుసూచించడం జరిగింది.

**అనిల్ :** విద్యుత్తును గురించిన సూచనలు ఆ పోస్టరులో ఇంకా ఏమేమి ఉన్నాయి?

**నర్మద :** కరెంటును తెలుగులో విద్యుత్తు అని అంటారు. ఫ్రిడ్జి, ఇస్త్రీపెట్టె, రైస్ కుక్కర్,మిక్సీ, గ్రైండర్ మొదలైనవి విద్యుత్తుతో పని చేస్తాయి. పంటచేలలో బోరుమోటర్లు పనిచేయడానికి, రైలు నడపడానికి విద్యుత్తు అవసరం.కాబట్టి విద్యుత్తులేనిదే ఏ పని జరగడం లేదు. అందుచేత విద్యుత్తును పొదుపుగా వాడాలని ఆ పోస్టర్ ద్వారా సూచనలివ్వడం జరిగింది.

**రాధ :** ఇన్ని అవసరాలుండగా విద్యుత్తును రోజులో ఎక్కువసార్లు నిలిపివేస్తుంటారు.

**నర్మద :** జలాశయాలలో నీరు అడుగంటడం, బొగ్గు నిల్వలు తగ్గిపోవడం, విద్యుత్తును తయారుచేయడానికి ఎక్కువ డబ్బు కావలసి ఉండటంచేత విద్యుత్తును ఉత్పత్తిచేయడం చాలా కష్టమైన పనిగా మారింది. ప్రజావసరాలకు తగినంత విద్యుత్తును తయారుచేయడం కష్టసాధ్యంగా మారింది. అందువలన విద్యుత్తుకోత తప్పనిసరిగా మారింది.

**అనిల్ :** విద్యుత్తు కోతకు, నీళ్ళకు సంబంధం ఏమిటక్కా?

**నర్మద :** విద్యుత్తు ఉత్పత్తికి నీటిని వినియోగిస్తారు. వానలు లేక జలాశయాలలో తగినంత నీరు లేక విద్యుత్తు మన అవసరాలకు చాలినంత తయారుచేయడం లేదు.

**శైలజ :** అయితే బొగ్గుకు విద్యుత్తుకు గల సంబంధం గూర్చి కూడా చెప్పు అక్కా!

**నర్మద :** మన రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా నేలబొగ్గుతోనే తయారవుతుంది.నేలబొగ్గుతో తయారయ్యే విద్యుత్తు చాలా ఖర్చుతో కూడుకుంది. చాలినంత నేలబొగ్గు దొరకడంలేదు. విదేశాల నుంచి ఎక్కువ



6th_Telugu_Reader.indd 29 7/22/2020 12:43:43 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఖర్చుపెట్టి దిగుమతి చేసుకోవలసి ఉంది. అందువల్ల మనం విద్యుత్తును ఆదాచేయడమే మంచిమార్గం. పొదుపుగా వాడితే విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే లెక్క.

**రాధ :** ఆదాచేయడం అంటే?

**నర్మద :** ఆదాచేయడం అంటే విద్యుత్తును పొదుపు చేయడం, అవసరానికి మించివాడకుండడం. ఫ్యాన్లు, ఫ్రిడ్జ్, మిక్సీ, గ్రైండర్లు, ఎక్కువ బల్బులు, పగటి పూట ఎక్కువ లైట్లను వెలిగించడం మొదలగువాటితో విద్యుత్తును వృధాచేయకుండా విద్యుత్తును పొదుపు చేస్తే మనం కొంత వరకు విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే అర్థం. అందువలన విద్యుత్తును ఉపయోగించే ముందు ఒక నిమిషం ఆలోచించండి.

**పిల్లలందరూ :** "సరే అక్కా! ఈ రోజు నుంచి మేమంతా మా ఇళ్ళల్లో విద్యుత్తును వృధాచేయకుండా ఖచ్చితమైన అవసరాలకు మాత్రమే వినియోగిస్తామని ప్రతిజ్ఞచేస్తున్నాం." అని చెప్పి పిల్లలందరు నర్మద అక్క వద్ద సెలవుతీసుకొనివారివారి ఆటలలో మునిగిపోయారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. పై పోస్టరు దేనిని గురించి తెలియజేస్తుంది?
2. పోస్టరు ఎందుకోసం అతికించారు?
3. పోస్టరు ద్వారా మీరు తెలుసుకొన్న ముఖ్యమైన మూడు విషయాలను తెలియజేయండి.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 30 7/22/2020 12:43:43 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 3

వ్యాకరణం

# 3.4 వచనాలు – కాలాలు

సంస్కృత భాషలో వచనాలు మూడు రకాలుగా ఉంటుంది.

1. ఏక వచనం
2. ద్వివచనం
3. బహువచనం

తెలుగు భాషలో వచనాలు రెండు రకాలుగా మాత్రమే ఉంటుంది. అవి

1. ఏక వచనం
2. బహువచనం

### 1. ఏకవచనం

ఒక వస్తువును లేదా ఒక నామవాచకాన్ని మాత్రమే తెలియజేసేది ఏకవచనం.

ఉదాహరణ :పుస్తకం, విద్యార్థి, కలం

### 2. బహువచనం

రెండు లేక అంతకంటే ఎక్కువ వస్తువులను గూర్చి తెలియజేసేది బహువచనం.

ఉదాహరణ: పుస్తకాలు, విద్యార్థులు, కలాలు.

తెలుగు భాషలో కొన్ని పదాలు నిత్య ఏకవచనాలుగాను, కొన్ని పదాలు నిత్యబహువచనాలుగాను ఉంటాయి.

### 1. నిత్య ఏకవచనాలకు

ఉదాహరణ : రాగి, ఇత్తడి, వెండి, బంగారు మొదలైనవి.


### 2. నిత్య బహుచనాలకు

ఉదాహరణ : నీరు, పాలు, పళ్ళు, రాగులు మొదలైనవి.



6th_Telugu_Reader.indd 31 7/22/2020 12:43:43 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com




www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 32 7/22/2020 12:43:43 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


పద్యభాగం

# విభాగం 4

# 4.1 విద్యా వైశిష్ట్యం

- ఏనుగు లక్ష్మణకవి
- గుఱ్ఱం జాషువా
- కరుణశ్రీ







## అభ్యసన లక్ష్యాలు

- విద్య గొప్పదనాన్ని గురించి తెలుసుకోవాలి.
- విద్యను అభ్యసించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.




6th_Telugu_Reader.indd 33 7/22/2020 12:43:44 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**కవి :** గుఱ్ఱం జాషువా
**కాలం :** 20 వ శతాబ్దం
**ఇతర రచనలు :** ముంతాజ్ మహల్, క్రీస్తు చరిత్ర, గబ్బిలం
**బిరుదులు :** కవికోకిల, కవితా విశారద, కవిదిగ్గజ, పద్మభూషణ్

**కవి :** జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణశ్రీ)
**కాలం :** 20వ శతాబ్దం
**ఇతర రచనలు :** పుష్పవిలాపం, కుంతీకుమారి, సంధ్యశ్రీ మొ॥

**కవి :** ఏనుగు లక్ష్మణకవి
**కాలం :** 18 వ శతాబ్దం
**ఇతర రచనలు :** రామేశ్వర మహాత్మ్యం, గంగా మహాత్మ్యం, రామవిలాసం మొ॥




విద్యకు అంతం లేదు. మనిషి పుట్టుక నుండి మరణించే వరకు నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాడు. విద్య మనిషి ఉన్నతికి దోహదపడుతుంది. విద్య అపారమైన సంపదతో పోల్చదగినది. ఇతరులకు నేర్పించినా తరగని సంపద విద్య. విద్యను ఇతరుల దగ్గర నుండి దోచుకోలేం, నాశనం చేయలేం. నశింపజేయలేని నిజమైన ధనం విద్య. ఆ విద్యను నేర్చుకున్నవారు ఎప్పటికైనా ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారు.

www.Padasalai.Net

*1. విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్య గురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెఱుంగని వాడు మర్త్యుడే (ఏనుగు లక్ష్మణ కవి)

*2. "రాజు మరణించె నొక తార రాలిపోయె
కవియు మరణించె నొక తార గగనమెక్కె
రాజు జీవించె ఱాతి విగ్రహము లందు
సుకవి జీవించె ప్రజల నాలుకల యందు. (గుఱ్ఱం జాషువా)

3. ప్రభువు పూజలందు పట్టణమ్ముందున
రాజు పూజలందు రాజ్యమందు
చదువుకొన్న వాని జగమెల్ల పూజించు
లలిత సుగుణజాల ! తెలుగుబాల ! (కరుణశ్రీ)



6th_Telugu_Reader.indd 34 7/22/2020 12:43:45 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## భావాలు

1. రహస్యంగా దాచుకొన్న ధనం విద్య. మానవులకు అందం విద్య. అది కీర్తిని, సుఖాన్ని ఇస్తుంది. విద్యయే గురువు, విదేశాలలో బంధువు, దైవం. ఈ భూమిలో విద్యకు సాటి అయిన ధనం మరొకటి లేదు. పాలకులచే పూజింపబడేది విద్య. విద్యరాని వాడు మరణించిన వానితో సమానం.
2. రాజు మరణిస్తే ఒక తార రాలిపోతుంది. అదే కవి మరణిస్తే ఒక తార ఆకాశానికి చేరుతుంది. రాజు చనిపోయాక రాతి విగ్రహంలో జీవించి ఉంటాడు. అదే ఒక మంచి కవి మరణించిన తరువాత కూడ ఎల్లప్పుడు ప్రజల నాలుకల్లో శాశ్వతంగా నిలిచిపోతాడు.
3. రాజు తన పట్టణంలో మాత్రమే పూజలందుకొంటాడు. కాని చదువుకున్నవాడు ఈ ప్రపంచంచే పూజలందుకొంటాడు, గౌరవింపబడుతాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| విత్తం | = | ధనం | యశస్సు | = | కీర్తి |
| గురుండు | = | గురువు | బంధుడున్ | = | బంధువు |
| విశిష్ట | = | గొప్ప | ఇల | = | భూమి |
| నృపాలుడు | = | రాజు | తార | = | నక్షత్రం |
| గగనం | = | ఆకాశం | విగ్రహం | = | బొమ్మ |
| సుకవి | = | మంచికవి | జగం | = | ప్రపంచం |
| సుగుణం | = | మంచిగుణం | పూజించు | = | గౌరవించు. |

### కింది పదాలను కలిపి రాయండి.

1. పూరుష + ఆళికిన్ = ______________
2. లేదు + ఇలన్ = ______________
3. గగనము + ఎక్కె = ______________
4. పూజలు + అందు = ______________
5. రాజ్యము + అందు = ______________
6. జగము + ఎల = ______________

### కింది ఖాళీలను పూరించండి.

1. ______________ కు సాటి అయిన ధనం లేదు.
2. సుకవి జీవించె ప్రజల ______________ యందు.



6th_Telugu_Reader.indd 35 7/22/2020 12:43:45 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. విద్యకు సాటి ____________ లేదిలన్.
4. ప్రభువు పూజలందు ____________
5. చదువుకొన్న వాని ____________ పూజించును.

## వ్యతిరేక పదాలను రాయండి.

1. పట్టణం × ____________
2. గౌరవం × ____________
3. సుగుణం × ____________

## ప్రశ్నలు

1. విద్య ఎలాంటిది?
2. చనిపోయిన తరువాత రాజు, కవి ఎక్కడ జీవిస్తారు?
3. చదువుకున్న వాని గొప్పతనమేమిటి?
4. రాజు ఎక్కడ పూజింపబడుతాడు?

## విద్యార్థులకు సూచన

1. విద్య గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను అనేక పద్యాల ద్వారా తెలుసుకోవాలి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యను గురించి కథల ద్వారా సులభంగా విద్యార్థులకు బోధించాలి.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 36 7/22/2020 12:43:45 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


గద్యభాగం

# విభాగం 4

# 4.2 అంధుల లిపి నిర్మాత – లూయి బ్రెయిల్

## అభ్యసన లక్ష్యాలు

- లూయీ బ్రెయిల్ గురించి తెలుసుకుందాం.
- అంధుల లిపి గురించి తెలుసుకుందాం.




చరిత్రను మంచి మలుపు తిప్పిన మహనీయులు ఎందరో ఉన్నారు, అలాంటి వారి జీవిత చరిత్రలను తెలుసుకోవడం మనకు స్ఫూర్తిదాయకం. వికలాంగుల పరిస్థితి శోచనీయమైంది. వారిలో అంధుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంటుంది. వారికోసం ఒక లిపిని నిర్మించి, వారి జీవితాలలో వెలుగును నింపిన నిరంతర పరిశోధకుడు లూయి బ్రెయిల్. ఆయన కథ ఇది.

అంధుల ప్రపంచానికి లిపి అందించడం ద్వారా చిరస్మరణీయుడైన "లూయి బ్రెయిల్" 1809వ సంవత్సరం జనవరి 4వ తేదీన, ప్యారిస్‌కు 20 మైళ్ళ దూరాన ఉన్న "క్రూవే" అనే గ్రామంలో గుర్రపు జీన్లు తయారుచేసేవారి కుటుంబంలో జన్మించాడు. అప్పుడు 44 సంవత్సరాల వయస్సులో ఉన్న అతని తండ్రి ఈ పసికందే తనకు పెద్దతనంలో తోడుగా ఉంటాడని గర్వంగా చెప్పుకున్నాడు.

లూయి బ్రెయిల్ మూడు సంవత్సరాల ప్రాయంలోనే తన ఇంటి ప్రాంగణంలో, తన తండ్రి గుర్రపు జీన్లు తయారుచేసుకొనే గది చుట్టు ప్రక్కల కేరింతలు కొడుతూ ఆడుకునేవాడు. ఉత్సుకతతో చూసే లూయి కళ్లకు ప్రపంచంలోని ప్రతి వస్తువు అందంగా ఆనందదాయకంగా కనిపించేది. తన తండ్రి పనిచేసుకునే గది, దానిలోని పనిముట్లు పదునైన కత్తులు అతనికి తెలియనివి, అయినప్పటికీ అతనిని ఆకర్షించేవి. ఒకరోజు తన తల్లిదండ్రులు తమ పనిలో నిమగ్నులై ఉండగా ఒక చిన్న తోలు ముక్క, కత్తి తీసుకొని తన తండ్రిని అనుకరిస్తూ ఉండగా కత్తి ఎగిరి కంటిలో గుచ్చుకొంది. కంటి నుండి రక్తం ధారాపాతంగా కారింది. అతని తల్లిదండ్రులుకాని, వైద్యులుకాని, ఏమీ చేయలేకపోయారు. కొన్ని నెలల తర్వాత జబ్బుతో అతడు తన రెండవ కంటి చూపును కూడా కోల్పోయాడు. దీనితో లూయి మూడు వసంతాలు గడవకముందే ప్రకృతిలోని అందాలను చూసే అవకాశం లేకుండా అంధుడయ్యాడు.

అంధుడైన లూయి తన అక్కచెల్లెళ్లతో తమ గ్రామంలో ఉన్న మామూలు బడికి వెళ్లనారంభించాడు. లూయి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ తన విద్యను కొనసాగిస్తూ, ఒక మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. అతని సూక్ష్మ గ్రహణశక్తికి ఉపాధ్యాయులు ఆశ్చర్యపోయారు. తన కుమారుని కష్టాన్ని తొలగించడానికి లూయి తండ్రి చాలా కష్టపడి చిన్న చిన్న మేకులను చెక్క అక్షరాల ఆకారంలో పేర్చేవాడు. ఆ



6th_Telugu_Reader.indd 37 7/22/2020 12:43:45 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com



మేకులను వ్రేళ్ళతో తడుముకుంటూ లూయి అక్షరాలను నేర్చుకున్నాడు.

వాలంటీన్ హవే ప్రపంచంలో మొట్టమొదటి అంధుల ప్రత్యేక పాఠశాలను 1784 లో ప్యారిస్‌లో స్థాపించాడు. ఆయన తన పాఠశాలలోని విద్యార్థులు అక్షరాలను చేతితో తడిమి గుర్తుపట్టేటట్లుగా కాగితంపై అక్షరాల ఆకారాన్ని ఉబ్బెత్తుగా వచ్చేటట్లు చేసేవాడు. దీనిని "లైన్ టైప్" అని పిలిచేవాళ్లు. ఈ విధంగా హవే ప్రపంచంలోని మొట్టమొదటి అంధుల పాఠశాల నిర్మాతగా పేరు గాంచాడు.

లూయి 1819 వ సంవత్సరంలో హవే స్థాపించిన ఆ పాఠశాలలో చేరాడు. ఆ సమయంలో అందులకు విద్యాబోధన కార్యక్రమాలు ప్రారంభ దశలో ఉన్నాయి. లూయి, హవే కనిపెట్టిన "లైన్‌టైప్" పద్ధతినే నేర్చుకొని ఎంతో తెలివిగల విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. అతని కార్యదీక్షకు, మేధాసంపత్తికి నిదర్శనం అతను పదిహేడు సంవత్సరాల వయస్సులోనే తను చదివిన పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియమితుడు కావటం.

లూయి, హవే కనిపెట్టిన ఈ "లైన్‌టైప్" ను అభ్యసించినా దాని మీద మక్కువ మాత్రం పెంచుకోలేకపోయాడు. అతన్ని ఎన్నో ప్రశ్నలు వెంటాడేవి. అతను పగలంతా విద్యాబోధన చేస్తున్నా రాత్రులలో అంధులు రాయగల, చదవగల ప్రత్యేక లిపి కోసం కష్టపడుతూ ఉండేవాడు. ఆ కాలంలో చాలారకాల లైన్‌టైపులను అనుసరిస్తూ ఉండేవాళ్లు. వాటిలో హవే "ఇటాలిక్ టైప్", డాక్టర్ ఫ్రై "రోమన్‌టైప్", డాక్టర్ మూన్ "మూన్‌టైప్"లు ప్రసిద్ధిగాంచాయి. ఇవేవీ లూయి ప్రశ్నకు సరైన సమాధానం చెప్పలేకపోయాయి.

1821 వ సంవత్సరంలో సైనిక అధికారిగా పదవీవిరమణ చేసిన చార్లెస్ బార్బియర్‌ను లూయి కలవటం తటస్థించింది. బార్బియర్ తన సైనికులు రాత్రులలో కూడా సమాచారాలను తెలుసుకునేందుకు ఉపయోగపడే ఒక ప్రత్యేక లిపిని రూపొందించాడు. అతను 12 గుండ్రని ఉబ్బెత్తు చుక్కలను కాగితంపై రాసేవాడు. వాటి వరుస క్రమాన్ని మారుస్తూ అక్షరాలను, గుర్తులను తెలుసుకొనేటట్లు సైనికులకు శిక్షణ ఇచ్చాడు. వాటిని చూడగానే లూయికి అప్పటివరకు తన అంతరాలలో నిద్రాణమై ఉన్న 'అంధులకు ప్రత్యేక లిపి ఎలా?' అనే ప్రశ్నకు సమాధానం దొరికింది. లూయి "రాతి రాత" ను తన విద్యార్థులకు బోధించటానికి బార్బియర్ అనుమతి తీసుకొన్నాడు.

బార్బియర్ రూపొందించిన 12 చుక్కల లిపి మరీ పెద్దదిగా ఉండి, చేతి వ్రేళ్ల మొనలతో తడిమి చూడటం కష్టం కాబట్టి అంధుల చేతి వ్రేలితో తేలికగా అక్షరాలను గుర్తుపట్టడానికి లూయి ఈ 12 చుక్కలను 6 చుక్కలుగా కుదించాడు. బార్బియర్ తనకు బహుమతిగా ఇచ్చిన రాత పలకను ఉపయోగిస్తూ, ఈ ఆరు చుక్కలను ఆ పలకల మీద అనేక వరుస క్రమాలతో మారుస్తూ కొత్త కొత్త వరుసలను వృద్ధిచేస్తూ లూయి చివరకు 1832 వ సంవత్సరంలో ఈ ఆరు చుక్కల కొత్త లిపిని రూపొందించాడు. ఈ చుక్కల ద్వారా అక్షరమాలలోని ప్రతి అక్షరాన్ని ఉచ్చారణకు అనుసరించిన గుర్తులను, లెక్కలకు సంబంధించిన సాంకేతిక పదాలను, సంగీతానికి సంబంధించిన గుర్తులను, తేలికగా రాయవచ్చు.

ఈ లిపి వల్ల కలుగు ఉపయోగాలను అతను విపులంగా వివరించినా, ఆ లిపికి అధికారుల గుర్తింపు మాత్రం లభించలేదు. తన విశ్రాంతి సమయంలో విద్యార్థులకు ఈ లిపిని ఇంటి వద్ద బోధించడానికి మాత్రం "రాయల్ సంస్థ" అంగీకారం తెలిపింది.



6th_Telugu_Reader.indd 38 7/22/2020 12:43:45 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


తాను రూపొందించిన లిపికి అధికారుల గుర్తింపు సంపాదించడానికై లూయి పడిన శ్రమ వల్ల అతని ఆరోగ్యం రోజురోజుకూ క్షీణించసాగింది. దానివల్ల ఆయన తన ఉపాధ్యాయ వృత్తిని కూడా వదిలివేయాల్సివచ్చింది. 1851 వ సంవత్సరంలో అతి ప్రమాదకర జబ్బైన క్షయకు సంబంధించిన విష బీజాలను అతని శరీరంలో కనుగొన్నారు. అదే సమయంలో ప్యారిస్‌లో ఉన్న "రాయల్ సంస్థ" నూతన భవనానికి మారింది. లూయికి తన పరిశోధన నిమిత్తం, సంస్థ అన్ని రకాల సౌకర్యాలను కల్పించింది. అనేక రకాల బ్రేల్ ముద్రణాపద్ధతులను ఉపయోగిస్తూ, తను రూపొందించిన లిపిలో విజయాన్ని సాధించినా, ఆ లిపికి అధికారికమైన గుర్తింపు మాత్రం పొందలేకపోయాడు. 1851 వ సంవత్సరం డిసెంబర్ నెలలో ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించటం వల్ల, ఆయనను రాయల్ సంస్థ వారి వైద్యశాలలో చేర్చారు. లూయి 1852 వసంవత్సరం జనవరి 6వ తేదీన తన దేహయాత్ర చాలించాడు. ఆయన మృతదేహాన్ని తనవారి ప్రక్కనే విశ్రాంతి తీసుకొనేందుకై "క్రూవే" గ్రామానికి తరలించారు.

ఆధునిక కాలంలో 30 సంవత్సరాలపాటు లూయి అంధులకోసం చేసిన పరిశోధన చాలా గొప్పది. లూయి ఎంత నిరాడంబర జీవితాన్ని గడిపాడో, అంత ప్రశాంతంగా నిష్క్రమించాడు. ఆయన లిపికి మాత్రం అధికారికమైన గుర్తింపు లభించలేదు. ఆయన సమకాలికులు కూడా లూయి రూపొందించిన లిపిపై ఎక్కువ శ్రద్ధ చూపలేదు.

లూయి బ్రెయిల్ మరణించిన రెండు సంవత్సరాల తరువాతే రాయల్ సంస్థలోని విద్యార్థులు తమ అభిమాన ఉపాధ్యాయుడు రూపొందించిన లిపిని అధికారికంగా బోధించాలని సంస్థపై ఒత్తిడి తీసుకొనివచ్చారు. వారు ఆ లిపిని "బ్రెయిల్ లిపి"గా పిలిచారు. ఇంగ్లాండ్, అమెరికాలలోని మేధావులైన అంధులు కూడా బ్రెయిల్ లిపి ప్రాముఖ్యాన్ని గుర్తించి, చర్చలు ప్రారంభించారు. వారి ఆందోళన 30 సంవత్సరాల పాటు కొనసాగింది. బ్రెయిల్ లిపిపై ఎన్నో పరిశోధనలు చేసి అంధులకు విద్యాబోధన చేయడానికి ఈ లిపి ఎంతో ఉపయోగకరమని నిర్ధారించారు.

లూయి మేధాసంపత్తికి, ఆయన చేసిన అవిరళ కృషికి ఒక శతాబ్దం తరువాత గుర్తింపు లభించింది. ఫ్రాన్స్‌వారు ఆయన లిపిని అధికార లిపిగా గుర్తించారు. 1852 వ సంవత్సరంలో తమ దేశపు గొప్ప బిడ్డగా ఫ్రాన్స్ జాతి ఆయనకు నివాళులు అర్పించింది. ఆయనను తాము పూజించే దేవతల సరసన నిలిపింది.

బ్రెయిల్ రూపొందించిన లిపి నేటికి 160 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ రోజు అన్ని ఖండాల దేశాలలోను బ్రెయిల్ లిపినే ఉపయోగిస్తున్నారు. అంధుల లిపికోసం లూయి బ్రెయిల్ చేసిన కృషి చిరస్మరణీయం.






6th_Telugu_Reader.indd 39 7/22/2020 12:43:46 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అంధులు | = | గుడ్డివారు | తరుణం | = | సమయం |
| ప్రాంగణం | = | ముందుభాగం | కోల్పోవు | = | పోగొట్టుకొను |
| మక్కువ | = | ఇష్టం | నిష్క్రమించాడు | = | వెళ్ళిపోయాడు |
| నిస్సందేహంగా | = | సందేహం లేకుండా | | | |

## సంధులు

1. శత + అబ్దాలు = శతాబ్దాలు
2. పదును + ఐన = పదునైన
3. విద్య + అర్థి = విద్యార్థి
4. తల్లి + తండ్రుల = తల్లిదండ్రులు

## వ్యతిరేక పదాలు

1. విజ్ఞానం × అజ్ఞానం
2. సదుద్దేశం × దురుద్దేశం
3. జీవించు × నశించు
4. శ్రద్ధ × అశ్రద్ధ
5. తేలిక × బరువు

## సమాసాలు

1. అంధుల ప్రపంచం = అంధుల యొక్క ప్రపంచం – షష్ఠీ తత్పురుష సమాసం
2. తల్లిదండ్రులు = తల్లియును, తండ్రియును – ద్వంద్వ సమాసం
3. మూడు వసంతాలు = మూడు అను సంఖ్య గల వసంతాలు – ద్విగు సమాసం
4. కుమారుని కష్టం = కుమారుని యొక్క కష్టం – షష్ఠీ తత్పురుష సమాసం
5. పదిహేడు సంవత్సరాలు = పదిహేడు అను సంఖ్య గల సంవత్సరాలు – ద్విగు సమాసం



6th_Telugu_Reader.indd 40 7/22/2020 12:43:46 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రశ్నలు

1. 'లూయి బ్రెయిల్' బాల్యాన్ని వివరించండి?
2. లూయి బ్రెయిల్ అంధుడైన విధానాన్ని తెల్పండి?
3. బ్రెయిల్ విద్యాభ్యాసాన్ని వివరించండి?
4. బ్రెయిల్ పట్టుదల గురించి రాయండి?
5. బార్బియర్ లిపి నుండి బ్రెయిలీ లిపి ఎలా రూపొందింది?
6. బ్రెయిలీ లిపికి అధికారుల గుర్తింపు ఎలా లభించింది?
7. బ్రెయిల్ ఎప్పుడు, ఎలా మరణించాడు?

## విద్యార్థులకు సూచన

1. వికలాంగులైన గొప్పవారి జీవిత చరిత్రలు సంపాదించి చదవండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. కొందరు గొప్పవారి జీవిత చరిత్రలను వివరించడం.
2. లూయి బ్రెయిల్ పట్టుదలను విద్యార్థులకు విశదీకరించడం.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 41 7/22/2020 12:43:46 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 4

ఉపవాచకం

# 4.3 విద్య పరమార్థం



కమనీయమైన విద్య కామధేనువు లాగా కామితార్థాలు కలగజేస్తుంది. ఎన్ని దేశాలకు ఏగినా తల్లి చందంగా కాపాడుతుంది. సజ్జన సంఘంలో మన్ననలను అందుకుంటాడు. పుణ్యపాపాలను తెలుపుతుంది. ఇహ పరాలను సాధిస్తుంది. అగ్నిలో కాలనిదీ, నీళ్ళలో నాననిదీ, చోరుల పాలుగానిదీ, అన్నదమ్ముల ఆస్తి విభాగాలతో సంబంధం లేనిదీ విద్యే ! విద్యాధనానికి ఎన్నటికీ చేటురాదు. విద్యను నిగూఢ గుప్తమైన విత్తంగా, యశస్సు కలిగించే దానిగా, భోగకరిగా విదేశాలకు ఏగినపుడు ఆప్త బంధువుగా భావిస్తారు. పంచతంత్ర, భర్తృహరి సుభాషిత రత్నావళి విద్యను బహుధా ప్రశంసించాయి. కేశపాశాలు, పుష్పసుగంధాలు, ఆభరణాలు నిజమైన భూషణాలు కావనీ, వాగ్భూషణానికి మూలమైంది విద్యే అని చెబుతారు. విద్యను ధన సంపాదనకు ఒక దారిగా చెప్పిన మాట నిజమే గాని, అదే ప్రధాన ధ్యేయంగా పేర్కొన లేదు. “విద్యభోగకరి’ గా మాత్రమే గుర్తిసే లోకానికి విద్య వల్ల మేలుకంటే కీడే ఎక్కువ కలుగుతుంది. విద్య విచక్షణాజ్ఞానాన్ని పెంచే ఉత్తమ సాధనం. విద్య పరమార్థం లోకహితం. సాటి వాడికి తోడుపడని విద్య నిరర్థకం.

ఒక గురువు ముగ్గురు శిష్యులకు విద్య బోధించారు. ‘గురువుగారూ ....... మా విద్యాభ్యాసం పూర్తయింది. మాకు సెలవిప్పిస్తారా! అని ప్రార్థించారు శిష్యులు. గురువుగారు శిష్యులను ఆశీర్వదించారు. శిష్యులు మూటాముల్లే సర్దుకొని ఇళ్లకు పోవడానికి సిద్ధమయ్యారు.

నాయనలారా! మీ ఊరికి పోవడానికి అనేక మార్గాలున్నా, నేను చూపే దారిగుండానే మీరు వెళ్లండి! అని గురువు ఒక బాట చూపారు.

ఆ రోజుల్లో విద్యార్థులు చెప్పులు వేసుకొనేవాళ్ళు కాదు. ఆ దారి అంతా కంటక మయంగా ఉంది. అజాగ్రత్తగా అడుగేస్తే ముళ్ళు గుచ్చుకుంటాయి. మొదటి శిష్యుడు తన పాదాలకు ముళ్ళు గుచ్చుకోకుండా



6th_Telugu_Reader.indd 42 7/22/2020 12:43:46 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com



జాగ్రత్తగా నడుస్తూ ఎలాగో ఆ బాట దాటాడు. రెండో శిష్యుడు ఈ బాట ఎలా దాటాలా అని దీర్ఘంగా ఆలోచించగా ఒక ఉపాయం తట్టింది. చెట్టు బెరళ్లను పాదాలకు కట్టుకొని ముళ్లు గుచ్చుకోకుండా ఆ దారిన నడిచి అవతలకు చేరాడు.

మూడో శిష్యుడు ఇలా అనుకున్నాడు. నేను ఏదో ఒక ఉపాయంతో ఈ కంటక మార్గంపై నడుచుకుంటూ ముందుకు సాగి పోవచ్చు కానీ, నా తరువాత ఎవరైనా పొరపాటున ఈ మార్గాన నడిస్తే వాళ్ళకు ఈ ముళ్ళు గుచ్చుకుంటాయి. నేను ఇప్పుడే ఈ ముళ్ళనన్నింటినీ ఏరివేస్తే భవిష్యత్తులో ఎవరికీ బాధ కలగదు. అందరికీ మేలు జరుగుతుంది!

వెంటనే అతడు పని ప్రారంభించాడు. వరుసగా కనబడిన ముళ్లనన్నింటినీ ఏరి పార వేశాడు దారిని నిష్కంటకం గావించాడు. మిగిలిన ఇద్దరు శిష్యులు ఎగతాళి చేస్తున్నా పట్టించుకోలేదు. ముళ్ళు ఏరేటప్పుడు అవి కాళ్ళకూ చేతులకూ గుచ్చుకొంటున్నా లెక్కచేయలేదు. తాను అనుకొన్న పని పూర్తి చేస్తూ ఆ ముళ్ల బాటను దాటాడు.

గురువుగారు వేగంగా వచ్చి అక్కడకు చేరారు. మూడో శిష్యుణ్ని ప్రశ్నించారు. "ఎందుకు దారిలోని ముళ్లు ఏరివేశావు?"

గురుదేవా! వ్యక్తి వేరు, సమాజం వేరు కాదు. వ్యక్తి సమాజ శ్రేయస్సును కోరుకోవాలి. అప్పుడే వ్యక్తులందరూ సుఖంగా ఉంటారు. సమాజం లేనిదే వ్యక్తి లేడు. సమాజ స్వరూపమే సర్వేశ్వరుడు సమాజ సర్వేశ్వరుణ్ని పూజించిన వ్యక్తికి ఇహపరాల్లో సుఖాలు కలుగుతాయి. కొండల్లో, కోనల్లో, నగరాల్లో ప్రజలు పండితులైనా, పామరులైనా, కుబేరులైనా, కుచేలురైనా తరతమ భేదం లేకుండా సమాజం అనే సరేశ్వరుడికి సేవ చేయాలి. ఇన్నాళ్లూ మీరు బోధించిన విద్య పరమార్థం ఇదే అని నేను అర్థం చేసుకొన్నాను. దాన్ని ఆచరణలోకి పెట్టాలని ప్రయత్నం ప్రారంభించాను. ఈ దారిలోని ముళ్లను ఏరి వేసి, ఇకపై ఈ దారిలో నడిచేవారికి కష్టం కలగకుండా చేశాను. ఈ విధంగా నా చేతనైనంత సమాజ సర్వేశ్వరుణ్ని ఆరాధించాను అని అన్నాడు వినయంగా.

గురువుగారు. నాయనలారా! చదువు అయిపోయింది. సెలవు ఇప్పించండి అన్నారు. నిజానికి మొదట ఈ దారిన వచ్చిన ఇద్దరికీ చదువు పూర్తికాలేదు. విద్య పరమార్థం తెలియనిదే చదువు పూర్తి అయినట్లు కాదు. ఈ మూడో విద్యార్థికే ఇది తెలిసింది. లోక హితం కోసమే విద్య అని ఇతడు గ్రహించాడు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. విద్య గొప్పతనం గూర్చి రాయండి?
2. విద్య పరమార్థం గురించి రాయండి?
3. ముగ్గురు విద్యార్థులకు గురువు చేసిన ఉపదేశమెట్టిది?
4. మూడో శిష్యుడు చేసిన ఉపాయాన్ని తెల్పండి.



6th_Telugu_Reader.indd 43 7/22/2020 12:43:47 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

విభాగం 4

# 4.4 హల్లులు – రకాలు

ఉచ్చారణ విధానాన్ని బట్టి హల్లులను ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు. అవి

**1. మహాప్రాణాలు:–** ఒత్తి పలికే అక్షరాలు మహా ప్రాణాక్షరాలు. వీటిని "వర్గయుక్కులు" అని కూడా అంటారు.
ఉదా:– ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ , ఫ, భ

**2. అల్ప ప్రాణాలు:–** తేలికగా పలికే అక్షరాలు అల్పప్రాణాలు అనగా ఒక "మాత్ర" కాలంలో పలికే అక్షరాలు.
ఉదా:– క, చ, ట, త, ప (పరుషాలు)
గ, జ, డ, ద, బ (సరళాలు)

**3. స్థిరాలు:–** పరుషాలు, సరళాలు గాక తక్కిన హల్లులను స్థిరాలని అంటారు. ఇవి వ్యాకరణ సూత్రాల చేత మార్పు చెందక స్థిరంగా ఉంటాయి.
ఉదా:– ఖ, ఘ, ఛ, ఝ, ఞ, ఠ, ఢ, న, ణ, ఫ, భ, మ, య, ర, ఱ, ల, ళ, వ, శ, ష, స, హ, క్ష.

**4. ద్విత్వాక్షరాలు:–** ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుచేరితే దాన్ని ద్విత్వాక్షరం అని అంటారు.
ఉదా:– అక్క, అన్న, అమ్మ.

**5. సంయుక్తాక్షరాలు:–** వేరు వేరు హల్లుల కలయికను సంయుక్తాక్షరాలని అంటారు.
ఉదా:– రశ్మి, విద్య.



6th_Telugu_Reader.indd 44 7/22/2020 12:43:47 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 5

పద్యభాగం

# 5.1 నా తెలుగు


– చల్లా రాధాకృష్ణ శర్మ











## అభ్యసన లక్ష్యాలు

- మాతృభాష గొప్పతనాన్ని తెలుసుకోవాలి.
- తెలుగు భాష చక్కగా నేర్చుకొని భాష అభివృద్ధికి కృషి చేయాలి.

## కవి పరిచయం

సి.ఆర్. శర్మగా ప్రసిద్ధి చెందిన చల్లారాధాకృష్ణ శర్మ 1929 వ సంవత్సరంలో జన్మించారు. శర్మ గారు బహుభాషాకోవిదుడు. శర్మగారు తెలుగు, తమిళ భాషల మధ్య వారధిగా తులనాత్మక సాహిత్యంపై కృషి చేశారు. వీరు తెలుగు, తమిళం, ఆంగ్ల భాషల్లో అనేక రచనలు చేశారు. వీరు "త్రిభాషా నిఘంటు" కర్తలలో ఒకరు. 1969 నుంచి 1981 దాకా కేంద్ర సాహిత్య అకాడమీ దక్షిణ ప్రాంతీయ కార్యాలయంలో కార్యదర్శిగా ఆ తరువాత మధురై కామరాజ్ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా సేవలందించి పదవీ విరమణ పొందారు.



6th_Telugu_Reader.indd 45 7/22/2020 12:43:48 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఏమున్నదో తెలుగను మాటలో
నా మది పరవశించు విన్నంతనే

కమ్మ తెమ్మరలు కదలి వచ్చినట్లుండు
శరచ్చంద్ర చంద్రికలు విరిసినట్లుండు
ములముల మొల్లలు విచ్చినట్లుండు
గల గల తేనెసొనలు స్రవించినట్లుండు
ఆనందాబ్ధి నాత్రోల నిలిచినట్లుండు.

* తేనెలొలుకు తేట తెనుగు
వీనుల రవళించునపుడు
మారు మ్రోగినట్లుండు
వేణు వీణా నిస్వనములు.

ద్వేష భావ మెరుగని భాషనాది
బహు పురాతనమైన భాషనాది
నాల్గు కోట్ల హృత్సీనుల నర్తించుచు
పరిణితి చెందే సజీవ భాషనాది
అయినా
నా తెలుగు పలుకులలో
గుబాళించవలె
కన్నడ కస్తూరి ఘుమఘుమలు
కలిసిపోవలె
కమ్మని తమిళపు తేటతేనెలు
లీనము కావలె
సుందర కైరళి సొగసులు
ప్రతిఫలించవలె
ప్రతి భాషలోని నిగనిగలు
కనిపించవలె నా తెలుగు
నిత్యనూతనంగా
వినిపించవలె నా తెలుగు
విశ్వ విపంచి మీద.



6th_Telugu_Reader.indd 46 7/22/2020 12:43:48 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

### భావాలు

తెలుగను మాటలో ఏ ముందో గాని, ఆ పదం విన్నంతనే నా హృదయం పరవశిస్తుంది.

చల్లని గాలులు వీచినట్లు, శరత్కాల వెన్నెలలు విరిసినట్లు, విరగగాసిన మల్లెలు వికసించునట్లు, తేనెసోనలు స్రవించినట్లు ఆ ఆనందాలు నా ముందు నిలుస్తాయి.

తేనెలు కురిపించే తేటతెలుగు వేణు, వీణా, మాధుర్యం వలె ఉంటుంది.

కోపతాపాలెరుగని భాషనాది. అతి ప్రాచీనమైన భాషనాది. నాలుగు కోట్ల హృదయాలపై నాట్యం చేసి పరిపక్వత చెందిన సజీవ భాషనాది.

అయినా నా తెలుగు పలుకులలో కన్నడ కస్తూరి పరిమళాలు గుబాళించాలి. సరళమైన తమిళ పదాలు నా భాషతో కలిసిపోవాలి. సుందర కేరళీయుల సొగసులు నా భాషలో లీనమవ్వాలి.

ప్రతి భాషలోని మెరుపులు ప్రతిఫలించి నా తెలుగు నిత్య నూతనంగా కనిపించాలి. విశ్వవీణపై నా తెలుగు వినిపించాలి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

మది = మనస్సు
వీణ = సంగీత వాయిద్యం
నర్తించు = నాట్యమాడు
కస్తూరి = ఒక రకమైన సువాసనా ద్రవ్యం
సొగసు = అందం
నూతనం = కొత్తదనం
విశ్వం = ప్రపంచం

### సంధులు

1. ఆనందాబ్ధి = ఆనంద + అబ్ధి (సవర్ణదీర్ఘ సంధి)
2. తేనెలొలుకు = తేనెలు + ఒలుకు (ఉకార సంధి)
3. ఏమున్నదో = ఏమి + ఉన్నదో (ఇకార సంది)

### సమాసాలు

1. కమ్మతెమ్మరలు = కమ్మనైన తెమ్మరలు – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. నాలుగుకోట్లు = నాలుగు అను సంఖ్య గల కోట్లు – ద్విగు సమాసం.



6th_Telugu_Reader.indd 47 7/22/2020 12:43:48 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వ్యతిరేక పదాలను రాయండి.

1. సజీవం × నిర్జీవం
2. పురాతనం × నూతనం
3. వెలుగు × చీకటి

## పర్యాయ పదాలు

1. చంద్రుడు = ఇంద్రుడు, శశాంకుడు, నిశాకరుడు
2. సొగసు = అందం, సోయగం
3. విశ్వం = ప్రపంచం, లోకం

## ప్రశ్నలు

1. సజీవ భాషని గురించి కవి అభిప్రాయమేది?
2. తెలుగు భాష ఎలా కనిపించాలని కవి అన్నాడు?
3. "నా తెలుగు" కవితా సారాంశాన్ని రాయండి.

### విద్యార్థులకు సూచన:

1. తెలుగును గురించి, తెలుగు గొప్పతనాన్ని గురించి అనేక గ్రంథాలలో అన్వేషించి తెలుసుకోవాలి.

### ఉపాధ్యాయులకు సూచన:

1. విద్యార్థులకు వారి మాతృభాషా గొప్పతనాన్ని చెప్పాలి.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 48 7/22/2020 12:43:48 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 5

# 5.2 ఉగాది పండుగ



## అభ్యసన లక్ష్యాలు

- మన సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవాలి.
- ఉగాది పండుగ ఔన్నత్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాలి.

మన సంస్కృతీ సంప్రదాయాలను తెలిపేవి పండుగలు. ఈ పండుగనే పర్వమని, పబ్బమని కూడా పిలుస్తారు. పవిత్రమైన రోజులను జ్ఞప్తికి తెచ్చుకొనడానికి ఏర్పడినవే పండుగలు. ఈ పండుగలు మూడు విధాలు. 1. వ్యక్తిపరమైనవి 2. సంఘపరమైనవి 3. జాతి పరమైనవి.

వ్యక్తిపరమైనవి జయంతులు, సంఘపరమైనవి నోములు, జాతి పరమైనవి పండుగలు.

**1. వ్యక్తిపరమైన పండుగలు:–**

మహా పురుషుల, త్యాగమూర్తుల, జాతీయ నాయకుల జన్మదినాన్ని జ్ఞప్తికి తెచ్చుకొనడానికి చేసే పండుగలు. ఇవి గాంధి జయంతి, నెహ్రూ జయంతి మొదలైనవి.

**2. సంఘపరమైన పండుగలు:–**

సంఘానికి ఉపయోగపడు పండుగలు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం, బాలల దినోత్సవం మొదలైనవి.



6th_Telugu_Reader.indd 49 7/22/2020 12:43:49 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**3. జాతిపరమైన పండుగలు:-**

మన పూర్వ సంస్కృతిని తెలిపేవి. కృష్ణజయంతి, శ్రీ రామనవమి, దీపావళి, సంక్రాంతి, ఉగాది మొదలైనవి.పండుగలలో ఉగాది పండుగ ముఖ్యమైన పండుగ. ఉగాదిని "యుగాది" అని కూడా అంటారు. యుగాలు నాలుగు 1. కృతయుగం 2. త్రేతాయుగం 3. ద్వాపరయుగం 4. కలియుగం. కలియుగం ప్రారంభమైన రోజును "ఉగాది" అని అన్నారు. ఉగాది చైత్రమాసంలో వస్తుంది.

ఖగోళ శాస్త్రాన్ని అనుసరించి సూర్యచంద్రుల గమనాన్ని బట్టి పంచాగం ఏర్పడింది. ఇది తిథి, వార, నక్షత్ర కరణ, యోగాలని ఐదు విధాలు. తిథులు 15 వారాలు 7 నక్షత్రాలు 27.

ఉగాది ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమినాడు వస్తుంది. ఉగాది తెలుగు వారికి వినోదాన్నిచ్చే పండుగ. భాషేతరులు కూడా ఉగాదిని జరుపుకొంటున్నారు. ఉగాది రోజున వేకువఝామున నిద్రలేచి ఇంటిముంగిళ్ళలో రంగు రంగుల ముగ్గులు వేస్తారు. గుమ్మాలకు మామిడి తోరణాలను కడతారు. ఇంటిలోని వారందరూ అభ్యంగన స్నానం చేసి కొత్త వస్త్రాలను ధరిస్తారు. తరువాత ఉగాది పచ్చడిని భగవంతునికి నివేదించి పరగడపున తింటారు.

ఈ ఉగాది పచ్చడి శ్రేష్టమైంది. వేపపూవు, మామిడికాయ ముక్కలు, కొత్త చింతపండు, బెల్లం పచ్చిమిరపకాయలు, ఉప్పు సమపాళ్ళలో కలిపి చేస్తారు. ఈ విధంగా చేసుకొన్న పచ్చడి తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు మొదలగు షడ్రుచులు కలిగినది. ఈ ఉగాది పచ్చడి ఆరోగ్యానికి మంచిది. మన జీవితంలో అన్ని రకాల, అనుభవాలను, కష్టాలను ఓర్చుకొనే శక్తిని కలిగిస్తుంది. ఈ ఉగాది పచ్చడి మానవ మేధస్సుకు చాలా ఉపయోగపడుతుందని ఆయుర్వేద శాస్త్రంలో పేర్కొనబడింది.

ఉగాది రోజు షడ్రుచులతో చాలా రకాలైన పిండి వంటలతో తృప్తిగా భోజనం చేస్తారు. మిత్రులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుతారు. ఉగాది పండుగలో ముఖ్యమైంది, 'పంచాంగ శ్రవణం. రైతులకు పంచాంగ శ్రవణంపై ఎనలేని అభిమానం. ఆ సంవత్సర ఫలితాలను విని ఆ ప్రకారంగా నడచుకోవడం ఆనవాయితి. సాయంకాలంలో సాహిత్య గోష్టులు, కవి సమ్మేళనాలు, సంగీత కార్యక్రమాలు, హరి కథలు, బుర్ర కథలు మొదలగు వినోద కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఉగాది పండుగ వలన సంఘీభావం కలుగుతుంది. ఐక్యమత్యం పెంపొందుతుంది.

ఉగాదినాడు సుఖసంతోషాలతో గడిపితే ఆ సంవత్సరమంతా ఆనందంగ గడుస్తుందని నమ్మకం. మన సంస్కృతిలో ఒక భాగమైన పండుగలు మానవ పురోగమనానికి ముఖ్య కారణాలవుతున్నాయి. ఉగాది తెలుగుజాతి నాగరికతకు పునాది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పబ్బం | = | పండుగ | జయంతి | = | పుట్టినరోజు |
| ముంగిళ్ళు | = | వాకిళ్ళు | షడ్రుచులు | = | ఆరురుచులు |
| మేధస్సు | = | తెలివి | గోష్టులు | = | సభలు |
| ఆనవాయితి | = | అలవాటు | | | |



6th_Telugu_Reader.indd 50 7/22/2020 12:43:49 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వ్యతిరేక పదాలు

1. తృప్తి × అసంతృప్తి
2. ఐక్యమత్యం × అనైకమత్యం
3. ప్రారంభం × ముగింపు
4. పురోగమనం × తిరోగమనం
5. జయంతి × వర్ధంతి

## కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.

1. పవిత్రమైన – ____________________
2. అభిమానం – ____________________
3. శుభాకాంక్షలు – ____________________
4. సంఘీభావం – ____________________

## ఖాళీలను పూరించండి.

1. మన ________ గురించి తెలుపునవి పండుగలు.
2. తెలుగు వారికి ముఖ్యమైన పండుగ
3. ఉగాది ప్రతి సంవత్సరం ________ నాడు వచ్చును.
4. ఉగాది తెలుగుజాతి ________ పునాది.

## కింది పదాలను విడదీసి రాయండి.

1. జన్మదినోత్సవం = ________ + ________
2. ముఖ్యమైన = ________ + ________
3. యుగాది = ________ + ________

## ప్రశ్నలు.

1. పండుగలు ఎన్ని రకాలు? అవి ఏవి?
2. 'ఉగాది' అను పేరు వచ్చుటకు గల కారణమేమిటి?
3. ఉగాది పండుగను ఎట్లు జరుపుకొంటారు?
4. "పంచాగం" అనగానేమి? అది ఎలా ఏర్పడింది?

### ఉపాధ్యాయులకు సూచన :

1. మన పండుగలతో పాటు ఇతర పండుగలకు సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియచేయాలి.

### విద్యార్థులకు సూచన :

1. గ్రంథాలయానికి వెళ్ళి మన పండుగలకు సంబంధించిన విశేషాలను సేకరించి తరగతి గదిలో విద్యార్థులచే చెప్పించుట.



6th_Telugu_Reader.indd 51 7/22/2020 12:43:49 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

విభాగం 5

# 5.3 జానపద కళలు



పాటకు పరవశించిన మనసు, ఆటకు అడుగు కదపని కాలు ఉండవని అంటారు. మానవ నాగరికత తొలినాళ్ళ నుండి మనిషి తన ఆలోచనలను, సంతోషాలను, బాధలను గాథలుగా మార్చి గానం చేసేవాడు. కథలుగా మార్చి అడుగులు వేస్తూ అభినయించేవాడు, తమ ఆట పాటల ద్వారా ఇతరులను పరవశింప చేయడానికి వివిధ కళారూపాలు రూపుదిద్దుకున్నాయి. అక్షరజ్ఞానం లేని పల్లె ప్రజల పదవుల్లోంచి జాలువారిన పాటలు జానపద గీతాలుగా వీనులవిందు చేస్తూనే ఉంటాయి. పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రిక ఘట్టాలు నిజజీవిత సన్నివేశాలు కథా వస్తువులుగా మార్చుకుని ఎన్నెన్నో జానపద కళారూపాలు తెలుగు నేలపై విలసిల్లుతున్నాయి. ఆధునికత ముసుగులో వన్నె తరుగుతున్న వివిధ జానపద కళారూపాలను గురించి తెలుసుకోవడం, కాపాడుకోవడం నేటితరం బాధ్యత. అందుకే మనదైన జానపద కళారూపాలలోని విజ్ఞాన సంపద, ఆధ్యాత్మిక ఔన్నత్యం, సంగీతం, నృత్యం, సంప్రదాయ కళావారసత్వం గురించి తెలుసుకుందాం.

కళలు అనేక రకాలు అందులో ప్రధానమైనవి 64. ముఖ్యంగా ఐదింటిని లలితకళలుగా పేర్కొన్నారు అవి 1.చిత్రలేఖనం 2.శిల్పం 3.సంగీతం 4.సాహిత్యం 5.నాట్యం వీటన్నింటిలోను శాస్త్రీయ రీతులున్నప్పటికి సంగీతనాట్యాలలో అటు శాస్త్రీయ రూపాలు, ఇటు జానపద కళా ప్రక్రియలు ప్రజల హృదయాలను అలరిస్తున్నాయి.

## 1. తోలుబొమ్మలాట

తోలుబొమ్మలాట (పప్పెట్రీ) అతి ప్రాచీన కళల్లో ఒకటి, కొండగుహల్లో కొవ్వుదీపాల వెలుగులో రాతి గోడల మీద నీడలు పడేలా చేసి కథలు అల్లినపుడు ఈ కళ పుట్టింది. 90 ఆమడలైనాపోయి "తోలుబొమ్మలాటచూడాలి" అన్న నానుడి తోలుబొమ్మలాట ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. ఈ తోలుబొమ్మలాట ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం ఓడరేవు నుండి భారతీయులతో పాటు విదేశాలైన టర్కీ, పర్షియా, గ్రీకు, ఆఫ్రికా, ఇటలీ, ఫ్రాన్స్ దేశాలకు కూడా వ్యాపించింది.

తోలుబొమ్మలాటలో తెరకట్టి, తెరవెనక దీపాలు వెలిగించి బొమ్మలచేత చక్కగా నాట్యం



6th_Telugu_Reader.indd 52 7/22/2020 12:43:50 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

చేయిస్తారు. తోలుబొమ్మలాట బృందంలో భర్త రాముడి పాత్రకు వాచకం చెబితే, భార్య సీత పాత్రకు వాచకం చెప్పి వంతపాడుతుంది. మిగతా కుటుంబ సభ్యులు మిగిలిన పాత్రలకు అనుగుణంగా పాడుతూ వాచకం చెబుతుంటారు.

తోలు బొమ్మలను మేక చర్మంతోగాని, జింక, దుప్పి చర్మంతోగాని తయారుచేస్తారు. రాముడు, సీత, ఆంజనేయుడు మొదలైన ప్రధాన పాత్రలకు జింక చర్మాన్ని ఉపయోగించి మిగిలిన పాత్రలకు మేక చర్మాన్ని వాడుతారు. అందుకే తోలుబొమ్మలాటలను 'చర్మనాటకం' అని కూడా పిలుస్తారు. తోలుబొమ్మల్ని తెరమీద ఆడించడానికి వీలుగా వెదురు బద్దను బొమ్మకు మధ్యభాగంలో కడతారు. బొమ్మను ఆడించాలంటే ఈ బద్దే ఆధారం. హార్మోనియం, తాళాలు మద్దెలను వాయించే వ్యక్తులు వంత పాడుతుంటారు.రథాలు, గుర్రాలు పరుగులెత్తే సమయంలో చెక్కలు టకటకలాడిస్తూ శబ్దం చేస్తారు.మధ్యమధ్యలో వచ్చే కేతిగాడు, జుట్టు పోలిగాడు బంగారక్క మొదలయిన హాస్య పాత్రలు కడుపుబ్బనవ్విస్తాయి. గతంలో తోలుబొమ్మలాట జీవనోపాధిగా ఎన్నో కుటుంబాలు జీవించేవి. కొన్ని కుటుంబాలు కలిసి రెండు, మూడు గూడు బండ్లు కట్టుకొని ఊరూరూ తిరుగుతూ ప్రదర్శనలిచ్చేవారు.

## 2. వీధి భాగవతం

కస్తూరి రంగ రంగా
నాయన్న కావేటి రంగ రంగా
శ్రీరంగ రంగ రంగా

అంటూ పోతన భాగవతంలోని ఘట్టాలను జానపద శైలిలో అభినయిస్తూ గానం చేస్తారు. కూచిపూడి భాగవతం, చిందు భాగవతం, గంటె భాగవతం, ఎరుకల భాగవతం, శివ భాగవతం, చెంచు భాగవతం, తూర్పు మొదలైనవి ప్రసిద్ధి చెందిన వీధిభాగవత కళారూపాలు.

పురాణ గాథలను నాట్యరూపంగా ప్రదర్శించేవారిని భాగవతులు అంటారు. భాగవతులు అంటే భగవంతునికి సంబంధించిన కథలను ప్రదర్శించేవారిని అర్థం. మన రాష్ట్రంలో ఈ భాగవతాన్ని ప్రదర్శించే వారిలో వివిధ కులాలకు చెందిన వారుండటం విశేషం. వీరిలో ఎర్రగొల్ల, జంగాలు, కూచిపూడి, భాగవతులు, చిందు భాగవతం, యానాదులు దాసరులు ముఖ్యులు.

ఈ జానపద కళారూపాలు చాలావరకు కనుమరుగుకాగా తూర్పుతీర ప్రాంతంలో నేటికీ సజీవంగా ఉన్న జానపద కళ వీధిభాగవతం లేదా తూర్పుభాగవతం. దీనికి సత్యభామ కలాపం అనే పేరు కూడా ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాల్లో తూర్పు భాగవతం పేరుతో అమ్మవారి పండుగలలో జాతరలలో ప్రదర్శితమవుతోంది. వరద ఆదినారాయణ, బొంతల కోటి జగన్నాథం, దూడల శంకరయ్య, మీగడబాలయ్య, కాలుగంటి వెంకటస్వామి మొదలైనవారు వీధి భాగవతుల్లో ప్రసిద్ధులు.

## 3. బుర్ర కథ

ఓ వీర యోధుడా, ఓ ఆంధ్ర యోధుడా
లేవయ్యా లేచిరావయ్యా, లేవయ్యా లేచిరావయ్యా
బంగారు నీ తెలుగు తల్లీ భళి భళి
పాడిపంటలు భళి భళి
వీరాధివీరులను గన్నా భళి భళి
తందనానా తాన తందనానా......





6th_Telugu_Reader.indd 53 7/22/2020 12:43:51 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అంటూ వంతులు వంత పాడటం బుర్రకథలో మనకు కనిపిస్తాయి. బుర్రలతో చెప్పేది కావడం వల్ల అది బుర్రకథ అయింది. ప్రధాన కథకుడు తంబుర వాయిస్తూ పాడుతూ అడుగులేస్తాడు.వంతలందరూ గుమ్మెట వాయిస్తూ వంత పాడుతారు. కొన్ని ప్రాంతాలలో గుమ్మెటలను బుర్రలంటారు. వీటి సాయంతో నడిచేది కాబట్టి దీనికి బుర్రకథ అని పేరు. ప్రధాన కథకుడు చెప్పే కథలకు వంతలుగా ఉండే వారిలో ఒకరు కథా వివరం చెబుతుంటే, మరొకరు హాస్యం చెపుతూ రక్తి కట్టిస్తారు. ఆధునిక బుర్రకథకు ఆద్యుడు బుర్రకథ పితామహుడు షేక్ నాజర్. తెలుగువారి కీర్తిని ప్రపంచం నలుదిశలా వ్యాపింపచేసాడు. అందుకే భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు ఇచ్చి సత్కరించింది. బుర్రకథలలో వీర, కరుణ రసాలకు ప్రాధాన్యం ఉంటుంది.

## 4. హరికథ

చేతిలో చిడతలు కాళ్ళకు గజ్జలు – పట్టు పీతాంబరాలు – మెడలో దండ –నుదుట బొట్టు. ఇది హరికథకుని వేషం. హరికథ ఆంధ్రదేశంలో అన్ని జానపద కళారూపాలతో పాటు ప్రజాదరణ పొందిన కళారూపం. దీనిలో ఒక వ్యక్తి అన్ని పాత్రలలోనూ రసవత్తరంగా నటిస్తాడు. ఆకర్షణీయమైన ఆహార్యంతో నోటితో వాచికం చెబుతూం, మృదు మధురంగా గానం చేస్తూ, కాలితో నృత్యం, చేతులతో ఏక కాలంలో ఆంగికం ప్రదర్శిస్తూ అభినయిస్తాడు. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు హరికథను ఒక రూపంలోకి తీసుకువచ్చి సకల కళల సమాహారంగా మలిచి ప్రపంచ ప్రఖ్యాతి తీసుకువచ్చారు. ఉమాచౌదరి, మంత్రిప్రగడ లలితకుమారి, కడలి వీరదాసు,చొప్పళ్ళ సూర్యనారాయణ భాగవతార్ వంటి ఎందరో మధుర హరికథా గాయకులుగా పేరు పొందారు.

## 5. కోలాటం

కోలాటం భజన సంప్రదాయానికి చెందిన జానపద కళారూపం.కోల అంటె కర్ర అని అర్థం. కర్రలతో ఆడుతూ చేసే భజన అన్నమాట. గ్రామదేవత పండుగలు,తీర్థాలు, జాతరలు, ఉత్సవాల్లో కళాకారులు దీన్ని ప్రదర్శిస్తారు. కోలాటం ఒక బృందం నృత్యం కళాకారుల చేతిలో కోలాటం కర్రలు పట్టుకుని నిల్చుంటారు. వారి మధ్యలో జట్టు నాయకుడు ఈల వేస్తూ ఏ పదానికి ఏ నాట్యం చేయ్యాలో ఏ దరువుకు ఎలా స్పందించాలో చెపుతూ ప్రదర్శన నడిపిస్తాడు. కళాకారులు ఒకరికొకరు కర్రలు తాకిస్తూ లయబద్ధంగా వాయిస్తూ పాడుతూ, గుండ్రంగా తిరుగుతూ అడుగులు వేస్తారు. ఎంత వేగంగా చిందులేస్తున్నా చేతిలో కర్రలు శ్రుతి తప్పకుండా వాయిస్తారు. జట్టు నాయకుని కోలన్న పంతులు, మేళగాడు అంటారు. జట్టు నాయకుడు నిలిచే ప్రదేశాన్ని 'గరిడీ' అంటారు. తూర్పుగోదావరి జిల్లా వెల్ల గ్రామానికి చెందిన వెంకటరమణ ప్రముఖ కోలాట విద్వాంసుడు

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. జానపద కళలు ఎన్ని రకాలు?
2. తోలుబొమ్మలాట గురించి క్లుప్తంగా రాయండి.
3. బుర్ర కథ ద్వారా తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పినదెవరు?
4. 'హరికథల' ను ఎలా చెపుతారో తెలియజేయండి.
5. వీధి భాగవతంలో ప్రసిద్ధులైన వారి పేర్లను తెలపండి.



6th_Telugu_Reader.indd 54 7/22/2020 12:43:51 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 5

వ్యాకరణం

# 5.4 ప్రకృతులు – వికృతులు, నానార్థాలు, పర్యాయ పదాలు

## ప్రకృతులు – వికృతులు

1. అటవి – అడవి
2. ఆశ్చర్యం – అచ్చెరువు
3. అంత:పురం – అంతిపురం
4. కన్య – కన్నె
5. కీర్తి – కీరితి
6. కుమారుడు – కొమరుడు
7. కుంభము – కుండ
8. గృహం – గీము
9. పుస్తకం – పుత్తకం
10. పక్షి – పక్కి
11. ఆకాశం – ఆకసం
12. ఆహారం – ఓగిరం
13. కథ – కత
14. కార్యం – కర్జం
15. కావ్యం – కబ్బం
16. కులం – కొలం
17. గుణం – గొనం
18. గౌరవం – గారవం
19. పట్టణం – పత్తనం
20. పుణ్యం – పున్నెం

## నానార్థాలు

ఒక పదానికి అనేక అర్థాలు వచ్చునవి నానార్థాలు.

1. అమృతం = సుధ, నీరు, ముక్తి
2. ఆశ = కోరిక, దిక్కు
3. కన్ను = నేత్రం, చూపు, బండిచక్రం
4. కళ = చదువు, శిల్పం, చంద్రునిలో పదహారోవంతు
5. కాలం = సమయం, నలుపు, చావు
6. కుండలి = పాము, నెమలి, వరుణుడు
7. కులం = వంశం, జాతి, ఇల్లు
8. కృషి = సేద్యం, యత్నం
9. గుణం = స్వభావం, వింటినారి
10. గురువు = ఉపాధ్యాయుడు, తండ్రి, పురోహితుడు, బృహస్పతి
11. చరణం = పాదం, పద్యపాదం, కిరణం
12. ఫలం = పండు, ప్రయోజనం, సుఖం



6th_Telugu_Reader.indd 55 7/22/2020 12:43:51 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

13. మిత్రుడు = స్నేహితుడు, సూర్యుడు
14. రాజు = ప్రభువు, చంద్రుడు, ఇంద్రుడు
15. వనం = తోట, అడవి
16. వాసం = ఇల్లు, వస్త్రం, కాపురం
17. శరం = బాణం, నీరు, రెల్లు
18. శాఖ = కొమ్మ, చెయ్యి, వేదభాగము
19. సమయం = కాలం, ప్రతిజ్ఞ, సిద్ధాంతం
20. హరి = కోతి, విష్ణువు, ఇంద్రుడు

## పర్యాయ పదాలు

వేరు వేరు పదాలు సమాన అర్థాన్ని ఇచ్చేవి పర్యాయ పదాలు

1. అంబోధి = సముద్రం, కడలి, సాగరం
2. అనలం = అగ్ని, నిప్పు, జ్వలనం
3. అరణ్యం = విపనం, అడవి, అటవి, వనం
4. ఆగ్రహం = కోపం, క్రోధం, అలుక
5. ఎలుక = మూషికం, ఖనకం
6. కమలం = పద్మం, నళినం
7. కోరిక = వాంఛ, తృష్ణ, ఈప్సితం
8. గిరి = కొండ, పర్వతం, అద్రి
9. దయ = కృప, కనికరం, కరుణ
10. ధరణి = భూమి, ధరిత్రి, పృథ్వి
11. నరుడు = మానవుడు, మనిషి, మర్త్యుడు
12. పవనం = గాలి, వాయువు, మారుతం
13. యశస్సు = కీర్తి, ఖ్యాతి
14. వృక్షం = తరువు, చెట్టు, భూరుహం
15. శివుడు = శంకరుడు, రుద్రుడు, భవుడు
16. సంఘం = సమూహం, బృందం, గుంపు
17. సూర్యుడు = ఇనుడు, భానుడు, రవి
18. రాత్రి = నిశ, రజని, యామిని
19. వనిత = మహిళ, స్త్రీ, పడతి
20. గృహం = ఇల్లు, గేహం, నికేతం.



6th_Telugu_Reader.indd 56 7/22/2020 12:43:51 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 6

# 6.1 వృత్తులు – వ్యాపారాలు

– బెజవాడ రామచంద్రా రెడ్డి







## అభ్యసన లక్ష్యాలు

- ఎన్ని రకాల వృత్తులున్నాయో తెలుసుకుందాం.
- ఎన్ని రకాల వ్యాపారాలున్నాయో తెలుసుకుందాం.

## కవి పరిచయం

కృతికర్త బెజవాడ రామచంద్రా రెడ్డి. వీరి స్వగ్రామం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం. జననం 24-11-1894. తెలుగు పద్యమన్నా, తల్లి పాదపద్మాలన్నా ఆయనకు ఎనలేని భక్తి భావం. ప్రస్తుత పాఠ్యభాగం మాతృశతకం నుండి గ్రహించబడినది.



6th_Telugu_Reader.indd 57 7/22/2020 12:43:52 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

*1. మాలకరి పూలు దెచ్చును
జాలరి చేపలను దెచ్చు చనువున వైద్యుల్
తైలముల దెచ్చి యిడుదురు
మేలుగ కార్యముల దిద్దుమెలపున మాతా॥

2. పూజారికి బాజారికి
బేజారక గడన సేయుబేరమె, భక్తిన్
ఏ జాడను గజిజాలము
వేజారక యున్నె యట్టి విత్తము మాతా॥

*3. పండించువా కష్టము
పండించక కొనెడు వారు పాటించరుగా
వండెడు వారల కష్టము
తిండికి గూర్చుండు వార్కి తెలియునె మాతా॥

### భావాలు

1. పూలతోట నుండి మాలకారుడు పూలు తెచ్చి వ్యాపారం చేస్తాడు. బెస్తవాడు చేపలతో వ్యాపారం చేస్తాడు. వైద్యం చేసేవాళ్ళు రకరకాల నూనెల్ని తెస్తారు. ఎవరికి తెలిసిన పనిని వారు సమంగా చేయగలుగుతారు. ఇదే మంచి పద్ధతి అంటాడు కవి.
2. పూజారికీ వ్యాపారికీ డబ్బుమీదే ఉంటుంది ధ్యాసంతా. కాసులు రాలకపోతే వీళ్ళలో భక్తి అనే మాటే ఉండదు. దాని జాడే కనబడదు. అలాంటి సంపాదన వ్యర్థమౌతుందని కవి భావం.
3. పండించేవాడు ఎండనకా, వాననకా పొలంలో కష్టపడి పనిచేస్తాడు. కొనేవాడికి పట్టదు. తనకు లాభసాటిగా ఉండేటట్టుగానే బేరసారాలు చేస్తాడు. పొయ్యి దగ్గరుండి వండిన వారి కష్టం తిండికి కూర్చున్న వారికి తెలియదు కదా!

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | |
|---|---|
| మాలకరి = పూలదండలు చేయువాడు | జాలరి = చేపలను పట్టువాడు |
| తైలం = నూనె | మాత = తల్లి |
| బాజారి = వ్యాపారి | గజిజాలము = ఆడ ఏనుగుల సమూహం |
| విత్తం = ధనం | |



6th_Telugu_Reader.indd 58 7/22/2020 12:43:52 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## వ్యతిరేకార్థాలు

1. ఎండాకాలం × వానాకాలం
2. కష్టం × సుఖం
3. మేలు × కీడు

## పర్యాయ పదాలు

1. బాజారి = వ్యాపారి, వణిజుడు, వర్తకుడు
2. జాడ = దారి, బాట, గుర్తు

## ప్రశ్నలు

1. పూల వ్యాపారి చేసే వ్యాపారమేమిటి?
2. ఎటువంటి సంపాదన వ్యర్థమగును.
3. రైతు కష్టం ఎటువంటిది?
4. మీకు తెలిసిన వ్యాపారాలను పేర్కొనండి?

## విద్యార్థులకు సూచన

1. వీధి వ్యాపారాలు, కిరణాకొట్టు, సూపర్ మార్కెట్, మాల్స్‌ను సందర్శించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. వివిధ రకాల వ్యాపారాలపై అవగాహన కల్పించుట యుక్తము.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 59 7/22/2020 12:43:52 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 6

# 6.2 కిరాణా కొట్టు



## అభ్యసన లక్ష్యాలు

- కిరాణా కొట్టు ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం.
- కిరాణా కొట్టు అవసరాన్ని తెలుసుకుందాం.

పిల్లల మేథోవికాసానికి దుకాణాలు, మార్కెట్లు ప్రధాన సంధానకర్తలు. దుకాణాలలోని చిరుతిండ్లు, కొత్తగా వచ్చిన వస్తువులు పిల్లలను భలే ఆకర్షిస్తాయి. జేబుకు చిల్లిపడినా వాటిని కొనుక్కో వడం ద్వారా పిల్లలు అనుభవ పూర్వకంగా స్వయంగా పరిశీలించి కూడిక, తీసివేతలను తెలుసుకుంటారు. వస్తువులు ఎక్కడ నుండి వస్తున్నాయి, ఎక్కడ తయారవుతున్నాయి. సరకు పాతదా, కొత్తదా అను విషయాలపై దృష్టి పెట్టి తెలియని విషయాలు నేర్చుకొనుటకు మార్గం సులభమౌతుంది. పిల్లలలో ఆత్మవిశ్వాసం, నలుగురితో పరిచయం కలగడానికి కూడ ఈ వ్యాపారాలు దోహదపడతాయని చెప్పవచ్చును.

ఒకప్పుడు మానవులు ఆహారం కోసం వేటాడేవారు. మాంసం, పండ్లు, దుంపలు సేకరించి పరస్పరం వస్తుమార్పిడి చేసుకున్నారు. కాలక్రమంలో వస్తుమార్పిడి పోయి ద్రవ్యం అందుబాటులోకి వచ్చింది. ప్రతి వస్తువుకు ఒక ధర నిర్ణయించి కొనుగోలు, అమ్మకాలు ప్రారంభమయ్యాయి. క్రమంగా వ్యాపార వర్గం అవతరించి ప్రజలకు కావలసిన నిత్యావసరాలను అమ్మడం ప్రారంభించారు. అలా వీధి వ్యాపారాలు, కిరాణా కొట్లు మొదలయ్యాయి.



6th_Telugu_Reader.indd 60 7/22/2020 12:43:53 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

రోడ్డుపై నడచుకుంటూ వెళ్ళే పిల్లలను వీధి చివరి కొట్టులోని చాక్లెట్లు, బిస్కెట్లు ఇతర చిరుతిళ్ళు ఆకర్షిస్తాయి. నాన్న లేదా అమ్మతో వెళ్ళినపుడు అన్నింటిని పరిశీలనగా చూస్తారు. పిల్లలు మారాం చేస్తే పెద్దలు చేతిలో నాణెం పెడతారు. వారి అడుగులు పడేది నేరుగా కిరాణా కొట్టుకే. నేటి బాలలే రేపటి కొనుగోలు దార్లు అన్నట్లు ఆప్యాయంగా పలకరిస్తూ వారికి కావల్సినవి ఇస్తాడు కిరాణా మామయ్య, పిల్లలు క్రమంగా పెద్దవాళయ్యే కొద్దీ ఇంటికి కావలసిన సరకులను తామే స్వయంగా కిరాణా కొట్టుకు వెళ్ళి కొంటారు.

మన దేశంలో గుడి, బడి లేని ఊర్లు ఉండొచ్చేమో కానీ కిరాణా కొట్టులేని ఊరు ఉండదంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ప్రతి కుటుంబంలో దాదాపు ఎవరో ఒకరు రోజూ కిరాణా కొట్టును సందర్శిస్తారు. ఇంట్లోకి కావలసిన నిత్యావసరాలు కొనుగోలు చేస్తారు. ఇందులో నెలకు సరిపడు సరకులు ఉంటాయి.

### సూపర్ మార్కెట్లు :

మన దేశంలో సూపర్ మార్కెట్లు రావడంతో కిరాణా షాపుల పని అయిపోయినట్లే అనుకున్నారు. ఈ మార్కెట్లలో వినియోగదారులకు కావల్సిన వస్తువులను అందంగా ప్యాక్ చేసి అందుబాటులో ఉంచుతారు. అన్ని రకాల బ్రాండుల వస్తువులను ధరలు చూసి కొనుగోలు చేయాలా వద్దా అని నిర్ణయించుకోవచ్చు. నచ్చితే బుట్టలో వేసుకొని కౌంటర్ దగ్గరకు వెళ్ళాలి. అక్కడ డబ్బులు కట్టి బిల్లు పుచ్చుకొని ఇంటికి రావడమే తరువాయి. మన దేశంలో ఇలాంటి షాపింగ్ సంప్రదాయం ప్రారంభమైన తొలినాళ్ళలో వినియోగదారులు పెద్ద ఎత్తున ఆకర్షితులయ్యారు. కళ్ళ ముందే అన్ని రకాల వస్తువులు స్వయంగా పరిశీలించి కొనుగోలు చేసే అవకాశం అందరికీ వచ్చింది. వీటికి ఆదరణ పెరగడంతో నగరాల్లో చైన్ సూపర్ మార్కెట్ల ధోరణి మొదలైంది. కానీ ఎన్ని సూపర్ మార్కెట్లు వచినా కిరాణా షాపులు ఎవరి వ్యాపారం వారిదే అన్నట్లు తమ పని చేసుకుంటూ కనిపిస్తున్నాయి.

### మాల్స్ :

నిత్యావసర వస్తువులతో పాటు బట్టలు మొదలు ఎలక్ట్రానిక్ వస్తువుల వరకూ సర్వం విక్రయిస్తారు. సూపర్ మార్కెట్ల కన్నా మాల్స్ ఎన్నో రెట్లు విశాలంగా ఉంటాయి. రిలయన్స్, బిర్లా, బిగ్ బజార్, మోర్, డీమార్ట్, హెరిటేజ్, స్పెన్సర్స్ ఈ కోవలేనివే. వినియోగదారుల ఆకర్షించేందుకు రకరకాల ఆఫర్లు, డిస్కౌంట్లు ఇస్తున్నారు. వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా విస్తరిస్తోంది.

### బహుళజాతి కంపెనీలు :

మన కిరాణా కొట్లు బహుళజాతి కంపెనీలకు కొరకరాని కొయ్యగా మారిపోయాయి. వాల్‌మార్ట్, మెట్రో లాంటి బహుళ జాతి కంపెనీలు మన దేశంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.

### మార్కెట్‌కి గురువు కిరాణా :

కిరాణా వ్యాపారి కొనుగోలుదారుల అవసరాలను గుర్తిస్తాడు. ఫలానా వస్తువు కావాలని అడిగితే దాని కన్నా ఇది అయితే బాగుంటుందని వివరించి ఇచ్చే నేర్పు అతని సొంతం. వినియోగదారుడు ఏది అడిగినా వెంటనే తీసి ఇస్తాడు. లేదు అని చెప్పడానికి అతనికి మనసు ఒప్పదు. ఒక వేళ ఆ సరకు లేకపోతే సాయంత్రమో, మరునాటికో తెచ్చి ఇస్తానని సర్ది చెబుతాడు. ఎట్టి పరిస్థితుల్లో వినియోగదారుడిని కోల్పోవడానికి ఇష్టపడడు.

సూపర్ మార్కెట్‌లో వస్తువులను అప్పుగా ఇవ్వరు. కానీ సాంప్రదాయ కిరాణాషాపు యజమాని



6th_Telugu_Reader.indd 61 7/22/2020 12:43:53 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నెలవారీ పద్దులు రాసుకొని సరుకులు ఇస్తాడు. ఏదైనా వస్తువుకు డబ్బు తక్కువైతే పర్వాలేదు రేపు ఇవ్వండి అంటాడు. పెద్ద మొత్తం కాకున్నా బాకీ ఇవ్వడానికి అయినా మళ్ళీ ఆ కొట్టుకు వెళ్ళక తప్పదు. వెళ్ళినప్పుడు మళ్ళీ ఏదైనా కొనాలనే మొహమాటంతో ఆ కొట్టుకే వెళ్ళడం యజమానికి లాభదాయకమయింది.

### డబ్బు ఆదా :

సూపర్ మార్కెట్, మాల్స్‌లకు వెళితే ట్రాలీ పట్టుకొని తిరగాలి. మనకు అవసరం లేకున్నా టెంప్ట్ అయిపోయి అదనంగా కొనుగోలు చేస్తాం. కిరాణా కొట్లలో మనకు కావాల్సింది ఏదో అడిగి అది మాత్రమే కొనుగోలు చేస్తాం. ఈ రకంగా మన డబ్బును పొదుపు చేస్తున్నాం. కిరాణా షాపులు, క్రమం తప్పకుండ కొనుగోలు చేయు వారితో గల అనుబంధంతో వారి అభిరుచులను కావల్సిన వస్తువులను గుర్తుంచుకొని ఇస్తారు కిరాణా వ్యాపారులు. కానీ సూపర్ మార్కెట్లలో ఇలాంటి అనుబంధాలను ఆశించలేం.

## అభ్యాస వేదిక

### అర్థాలు

ద్రవ్యం = ధనం
వస్తుమార్పిడి = ఒక వస్తువునకు బదులు మరొక వస్తువు తీసికోవడం
అవతరించి = పుట్టి
ఆప్యాయం = ప్రేమ
పద్దులు = లెక్కలు
వినియోగదారులు = కొనుగోలు చేయువారు
ట్రాలీ = సరకులు వేయు చిన్న తోపుడు బండి
టెంప్ట్ = ఆకర్షితులై

### వ్యతిరేక పదాలు

1. అమ్మడం × కొనడం
2. ఆకర్షణ × వికర్షణ
3. అవసరం × అనవసరం
4. సాయంత్రం × ఉదయం
5. లాభం × నష్టం

### పర్యాయ పదాలు

1. కిరాణా కొట్టు = అంగడి, దుకాణం
2. గుడి = దేవాలయం, మందిరం



6th_Telugu_Reader.indd 62 7/22/2020 12:43:53 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

3. బడి = పాఠశాల, విద్యాలయం

4. అప్పు = బాకీ, ఋణం

## అన్యదేశ్యాలు

1. పాశ్చాత్య భాషల నుండి ఎరువుగా వచ్చిన పదాల్ని అన్యదేశ్యాలంటారు.
2. రోడ్డు, చాక్లెట్లు, బిస్కెట్లు, ప్యాక్, సూపర్ మార్కెట్, మాల్స్, ట్రాలీ, టెంప్ట్,

## ప్రశ్నలు

1. కిరాణాకొట్టు అనగానేమి?
2. కిరాణా కొట్టులో ఏవి కొనుగోలు చేయవచ్చును.
3. వస్తుమార్పిడి అనగానేమి?
4. మార్కెటుకు గురువు ఎవరు?
5. నీకు తెలిసిన 'మాల్స్' పేర్లను పేర్కొనుము?

## విద్యార్థులకు సూచన

1. మీ పరిసర ప్రాంతంలోనున్న దుకాణాలను గమనించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. వ్యాపారం పట్ల అవగాహన కల్పించుట.

www.Padasalai.Net





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

# విభాగం 6

# 6.3 శ్రమయే మూలధనం



## పరిచయం

(కష్టపడి సంపాదించిన డబ్బును గుంటతవ్వి పాతి పెట్టకూడదు. నలుగురికి ఉపయోగపడకుండ డబ్బును దాచి పెట్టడం మూర్ఖత్వం. డబ్బుతో ఏదైనా వ్యాపారం చేసి జీవితంలో అభివృద్ధి చెందాలి. ఇతరులకు ఉపయోగకరంగా జీవించాలి. ఇదే డబ్బు గొప్పతనం. ఈ సత్యాన్ని గ్రహించే కథను తెలిసికొందాం.)

ఒక ఊరిలో నాగన్న అనే వ్యాపారి ఉండేవాడు. ఒకసారి అతడు విదేశాలకు వెళ్ళవలసి వచ్చింది. తన కుమారులు నాగరాజు, నటరాజులను కుమార్తె నాగరత్నను పిలిచాడు.

"పిల్లలారా! నేను విదేశాలకు వెళుతున్నాను. ఒక్కొకరికి కొంత డబ్బు ఇస్తాను. ఆ డబ్బును జాగ్రత్తగా భద్రపరచి నేను తిరిగి వచ్చిన తర్వాత ఇవ్వండి" అని చెప్పి ఊరికి బయలుదేరాడు.

ఒక్కొకరికి యాభైవేల రూపాయలు ఇచ్చాడు. ముగ్గురూ సంతోషంగా తీసుకున్నారు.

నాగన్న పిల్లలకు జాగ్రత్త చెప్పి బయలుదేరాడు. ఆయన ఊరికి బయలుదేరగానే ముగ్గురు ఒక చోట చేరి ఆ డబ్బును ఎలా ఉపయోగించాలని ఆలోచించసాగారు.

"మన సామర్థ్యాన్ని పరీక్షించడానికే తండ్రి డబ్బు ఇచ్చాడు" అన్నాడు నాగరాజు.

"నేను కూడ అలాగే అనుకున్నాను" అని పలికింది నాగరత్న. "మనం ఆ డబ్బును జాగ్రత్తగా భద్రపరచడానికే ఇచ్చాడు" అని పలికాడు నటరాజు.

నాగరాజు పొలందున్ని వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపాడు. తండ్రి యిచ్చిన డబ్బుతో పొలాన్ని కౌలుకి తీసుకొన్నాడు. బాగా దున్ని సాగు చేసిన పొలంలో కూరగాయలు పండించాడు. జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చాడు.



6th_Telugu_Reader.indd 64 7/22/2020 12:43:55 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

చిక్కుడు కాయలు, బెండకాయలు, కాకరకాయలు, వంకాయలు మొదలగునవి తోటలో చక్కగా కాసినవి. వానిని పట్టణానికి తీసికెళ్ళి అమ్మాడు.

నాగరత్న మేకలను, పశువులను పెంచి పాల వ్యాపారం చేయడానికి ఇష్టపడింది. తండ్రి ఇచ్చిన డబ్బుతో సీమ పశువులను కొన్నింటిని కొనింది. వాటిని ప్రేమతో పరామర్శిస్తూ వచ్చింది. ఇంటింటికి వెళ్ళి పాలను అమ్మింది. పైగా పెరుగు, వెన్న, నెయ్యి లాంటివి స్వయం ఉపాధి సంఘాల ద్వారా అమ్మి లాభాన్ని గడించింది.

నటరాజు మాత్రం తండ్రి ఇచ్చిన డబ్బును జాగ్రత్తగా దాచి తండ్రి ఊరి నుండి రాగానే ఇవ్వాలనుకున్నాడు. ఇంట్లో పెట్టుకుంటే పోతుందనుకొని నటరాజు డబ్బును ఒక పెట్టెలో పెట్టి తాళం వేసాడు. ఆ పెట్టెను పెరటిలో గుంత త్రవ్వి దాచిపెట్టాడు.

నాగన్న ఊరి నుండి ఇంటికి వచ్చాడు. నాగరాజును పిలిచాడు. ఇచ్చిన డబ్బును ఏం చేశావు? అని అడిగాడు నాగన్న. "నాన్న! మీరు ఇచ్చిన డబ్బుతో వ్యవసాయం చేశాను. డబ్బు రెండింతలు అయ్యింది చూడండి" అని చెప్పి ఆ డబ్బును తండ్రి ముందు పెట్టాడు.

తండ్రి సంతోషించి మంచిది. "నిజాయితితో ఆసక్తితో కాయకష్టం చేసి నమ్మకంతో సంపాదించావు. కష్టపడి సంపాదించిన డబ్బు ఇది నువ్వే తీసికొని వ్యవసాయం కొనసాగించు" అన్నాడు.

నాగరత్నను పిలిచాడు, నాగరత్న వచ్చింది. "నాన్నా! 'నేను పశువులను, మేకలను కొన్నాను. పాల వ్యాపారం చేశాను. మీరు ఇచ్చిన డబ్బు రెండింతలు అయింది తీసుకోండి అని పలికి తండ్రి ముందు పెట్టింది. చాలా సంతోషం ఈ డబ్బు నీ దగ్గర ఉంచు. ఇది నీకు ఇచ్చే బహుమానం. పాడి పరిశ్రమను చక్కగా అభివృద్ధి చెయ్యి నా ఆశీస్సులు ఉంటాయి నీకు" అని పలికాడు తండ్రి.

చివరగా తండ్రి నటరాజును పిలిచాడు. పెట్టెతోసహా వచ్చి తండ్రి ముందు నిలబడ్డాడు. "నాన్నా! మీరు ఇచ్చిన డబ్బును పెట్టెలో జాగ్రత్తగా దాచాను అని చెప్పాడు. తండ్రి బాధపడ్డాడు అతని సోమరితనాన్ని చూచి మిగుల దుఃఖించాడు.

డబ్బు పెట్టెలో పెట్టి దాచేది కాదు. దాంతో నలుగురికి ఉపయోగపడే విధంగా వ్యాపారం చేసి అభివృద్ధి చేయడమే మానవుని బాధ్యత. నీ బాధ్యతను విస్మరించావు. నటరాజు డబ్బును సరియైన మార్గంలో ఉపయోగించలేదు. సమయాన్ని వ్యర్థపరచావు. "వయస్సులో చిన్నవాడివి కొద్దికాలం నాతో ఉండి ఏదైనా పని నేర్చుకో రాబోయే కాలంలో బాగుంటావు" అని హితవు పలికాడు తండ్రి నాగన్న. నటరాజు తన పొరపాటును గ్రహించాడు. తండ్రి దగ్గర పని నేర్చుకొని బాగుపడాలని నిర్ణయించుకున్నాడు నటరాజు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. నాగన్నకు పిల్లలెందరు?
2. నాగరాజు తండ్రి ఇచ్చిన డబ్బుతో ఏ వ్యాపారం చేసాడు?
3. పాడి వ్యాపారం చేసినది ఎవరు?
4. నటరాజు తన పొరపాటును ఎలా గ్రహించాడు?
5. 'శ్రమయే మూలధనం' కథను సొంతమాటలలో రాయండి.



6th_Telugu_Reader.indd 65 7/22/2020 12:43:55 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

# విభాగం 6

# 6.4 లింగ, పురుష, వచనాలు

## లింగాలు:

లింగాలను తెలుగులో వాచకాలంటారు. ఇవి మూడు రకాలు. అవి.

1. పుంలింగం 2. స్త్రీ లింగం 3. నపుంసకలింగం

**1) పుంలింగం:** పురుషులను గురించి తెలిపేది పులింగం ఉదా: రాముడు, భీముడు

**2) స్త్రీ లింగం:** స్త్రీలను గురించి తెలిపేది స్త్రీ లింగం ఉదా: సీత, రాధ

**3) నపుంసక లింగం:** పురుషులు, స్త్రీలు గాక తక్కిన పశుపక్ష్యాదులను గురించి తెలిపేది నపుంసక లింగం.
ఉదా:- పర్వతం, గోడ, నది.

## పురుషలు :

ఇవి మూడు రకాలు

**1. ఉత్తమ పురుష:** తనను గురించి తెలుపునది. ఉదా: నేను, మేము, మనము

**2. మధ్యమ పురుష:** ఎదుటి వారిని గురించి తెలుపునది. ఉదా: నీవు, మీరు.

**3. ప్రథమ పురుష:** ఎచ్చటనో ఉన్న వారిని గురించి తెలుపునది. ఉదా: వారు, అతడు, ఆమె

**వచనాలు :** తెలుగు భాషలో వచనాలు రెండు రకములు

1. ఏకవచనం 2. బహువచనం

**(1) ఎకవచనం:** ఒక వస్తువును గురించి గాని, ఒక వ్యక్తిని గురించి గాని తెలుపునది.
ఉదా:- బాలుడు, పుస్తకము, గది.

**(2) బహువచనం:** రెండు కన్నా ఎక్కువ వస్తువులను గురించి తెలుపునది.
ఉదా:- బాలురు, పుస్తకములు, గదులు మొ॥

తెలుగు భాషలో కొన్ని పదాలు నిత్య ఏకవచనాలుగాను, కొన్ని పదాలు నిత్య బహువచనాలుగాను ఉంటాయి.

## నిత్య ఏకవచనం :

ఈ పదాలు ఎప్పుడూ ఏకవచనాలుగానే ఉంటాయి. వీటికి బహువచన రూపాలు ఉండవు.

ఉదా:- రాగి, వెండి, బంగారు.

## నిత్య బహువచనం :

ఈ పదాలు ఎప్పుడూ బహువచన రూపాలుగానే ఉంటాయి. వీటికి ఏకవచన రూపాలుండవు.

ఉదా:- నీరు, పాలు, రాగులు, గుంపు.



6th_Telugu_Reader.indd 66 7/22/2020 12:43:55 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 7

# 7.1 పల్లె అందాలు

– ఆచ్చి వేంకటాచార్యులు



## అభ్యసన లక్ష్యాలు

- దేశాభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలని తెలుసుకుందాం.
- గ్రామీణ జీవన సౌందర్యాన్ని తెలుసుకుందాం.

## కవి పరిచయం



రమణీయ భావాలతో కమనీయ కవితలు రచించిన **'కవి శిఖామణి' ఆచ్చి వేంకటాచార్యులు**. కరీంనగర్ జిల్లా, ముస్తాబాదు మండలం, ఆవునూరు గ్రామంలో జన్మించారు. ఆండాళ్ బుర్రకథ, రాగమాల, మా ఊరు ఈయన రచనలు. పండిత వంశంలో జన్మించిన ఈయన రాసిన పాటలు, హారతులు, పద్యాలు ఇప్పటికీ ప్రజల నాల్కలపై నాట్యమాడుతూనే ఉన్నాయి. 1914లో జన్మించిన వీరు 1985 లో మృతి చెందారు.



6th_Telugu_Reader.indd 67 7/22/2020 12:43:56 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పాఠ్యభాగ నేపథ్యం

"పల్లెటూర్లు శాంతి సౌభాగ్యాలకు నిలయాలు" ప్రేమాభిమానాలకు, అనుబంధాలకు, ఆప్యాయతలకు, అనురాగాలకు ఆలయాలు. "పాడి పంటలకు పుట్టినిల్లు". "కపటం లేని మనుషులు - కల్మషం లేని మనస్సులు". పచ్చని చేలు, పొలంగట్లు, పిల్లవాగులు, ఇంటి ముందు అరుగులు, రచ్చబండలు, చెరువుగట్లు, తామర కొలనులు, పూదోటలు, శ్రామికుల జానపద గీతాలు, పశువుల మందలు, పక్షుల కిలకిలరావాలు ఇవన్నీ కలగలసి స్వచ్ఛమైన ప్రకృతితో నిండినవే పల్లెటూర్లు. అటువంటి పల్లెటూర్ల సొగసును, అక్కడి వ్యాపార విధానాలను, వివిధ వృత్తుల వారి జీవనం ఎంత నిష్కల్మషంగా ఉంటాయో తెలపడమే ఈ పాఠం ఉద్దేశ్యం.

1. తే.గీ.

ఊరిప్రక్కన గన్పట్టు నొదుగు లేని
నిండు గంగాళముల వంటి రెండు చెఱువు
లొక్కటేయని చెప్పుచునుండె నడుమ
గలసి యున్నట్టి యలుగుల గడుసుదనము.

2. తే.గీ.

నీటి నిసుమంత గనుపడనీక మొదటి
వరకు వ్యాపించి వలగొను పద్మలతల
సాదుకొను చుండె ప్రేమ రసాల నొలికి
మా తటాకాలు లలితపద్మాకరాలు.

3. తే.గీ. *

చిన్ని కెరటాల స్నానాలు జేసి వార్చి
తరుణ పేశల కమల పత్రాలనెత్తి
అరుణ కిరణాల దేవతకర్ఘ్యమిచ్చు
ప్రత్యుషస్సున మాయూరి పద్మలతలు.

### ఆలోచించండి - చెప్పండి

- పూవులను ఏయే సందర్భాలలో అలంకరణకు వాడుతారు?
- ఏయే ఋతువులలో ఏయే పువ్వులు దొరుకుతాయి?
- మీ గ్రామ ప్రత్యేకతలు ఏమిటి?





6th_Telugu_Reader.indd 68 7/22/2020 12:43:57 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4.తే.గీ.* బంతి చేమంతి భక్తితో బసుపు దిద్ద
రంగు గోరంట జాతి పారాణులద్ద
పట్టు కుచ్చులు కుంకుమ బొట్టుబెట్ట
నలరు మాయూరు పెద్ద ముత్తైదువట్లు.

5.ఉ. మారెడు లల్లనేరడులు మామిడి రేగులు జామ నిమ్మలం
జూరల నంట్లు దాడిమల సోగగులాబులు మల్లె మొల్ల గ
న్నేరులు దాసనల్ వెలసి నిశ్చలతన్ దమకార్తులందు నిం
పార ఫలాల పూవులను నంచెలవారిగ సంతరించి మా
యూరి కుపాయనం బిడుచునుండును దంపతులట్లు నిత్యమున్.

6.తే.గీ.* మావులున్నవి – మధురముల్ మంచి నీటి
బావులున్నవి, అందాలు పరిమళించు
తావులున్నవి, పుణ్యాల ప్రోవులైన
యావులున్నవి, మాయూర నతిశయముగ.

**ఆలోచించండి – చెప్పండి**

- పల్లె జీవితం నుండి పశుసంపద ఎందుకు దూరం అయ్యింది?
- పల్లెలోని వ్యాపారులు ఎలాంటి వ్యాపారం చేసేవారు?
- మీ ఊరిలో సంత ఎలా జరుగుతుంది?

7.ఉ. నేయుదురెన్నియేని కమనీయపు నాగరికాంబరమ్ములన్
వేయుదు రద్దకంబులతి వేల పురాతన చిత్రవర్ణముల్
సోయగమైన నేతపని సొంపుల నేర్పరులైన పద్మశా
లీయ కుటుంబముల్ రుచిరలీల వసించును మా పురమ్మునన్.

8.ఉ. గోదలు పాడిగేదెలును కొట్టము నిండుగ దుక్కిటెద్దులన్
భేదము లేక సాకుచును బిడ్డల బోలెను – కారు కారు కిం
పాదిక భూమి దున్నుకొని హాయిగ నుందురు పాడిపంట లా
హ్లాదము గూర్పు మాపురము నందలి కాపు కుటుంబముల్ తగన్.

9.తే.గీ. బహుళ వస్తు ప్రధాన సంపన్నమగుచు
నెలమి క్రయ విక్రయార్థి సంకులమునగుచు
జనగతాగత కల్లోల సాంద్రమగుచు
వెలయు మా యంగడులు నన్నివేళలందు.



6th_Telugu_Reader.indd 69 7/22/2020 12:43:57 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## భావాలు

1. మా ఊరి చెరువులు నిండు గంగాళం వలె పూర్తిగా నిండి ఉన్నాయి. వాటి అలుగులు రెండూ కలవడంతో ఆ గడుసుదనం వల్ల అవి ఒకే చెరువు వలె కనిపిస్తుంది.
2. మా ఊరి అందమైన చెరువులు, తమలోని నీటిని కొంచెం కూడా కన్పించనీయకుండా పైభాగమంతా వ్యాపించిన పద్మాలను ప్రేమతో సాదుకుంటున్నాయి.
3. మా ఊరి చెరువులోని పద్మాలు ప్రతిరోజూ సూర్యోదయ సమయంలో అలలతో స్నానం చేసి, నిగనిగలాడె సుకుమారమైన తమ రేకులను ఎత్తి సూర్యునికి అర్ఘ్యమిస్తూ, సంధ్యవారుస్తున్నాయా అన్నట్లున్నాయి.
4. బంతి, చేమంతి పూలు మా ఊరికి పసుపు దిద్దినట్లున్నాయి. ఎర్రని గోరింటాకు మా ఊరికి పారాణి అద్దినట్లుంది. పట్టు కుచ్చుల పూలు మా ఊరికి కుంకుమబొట్టు పెట్టినట్లుంది. వీటి వల్ల మా ఊరు పండు ముత్తైదువు వలె శోభిల్లుతున్నది. (ప్రకృతి దృశ్యాలలో సాంస్కృతిక విలువలను దర్శించడం కవి ఊహాత్మక శక్తికి తార్కాణం.)
5. ఆయా కాలాల్లో మారేడు, అల్లనేరేడు, మామిడి, రేగు, జామ, నిమ్మ, అంజూర, అరటి, దానిమ్మ మొదలైన వృక్షాలు వివిధ ఫలాలనూ, అందమైన గులాబీ, మల్లె, మొల్ల, గన్నేరు, దాసన మొదలైన మొక్కలు వివిధ పుష్పాలనూ, దంపతుల వలె మా ఊరికి ఎల్లవేళలా కానుకగా సమర్పిస్తుంటాయి.
6. మా ఊరిలో ఎన్నో మామిడి తోటలున్నాయి. తీయని మంచినీటి బావులు అనేకాలున్నాయి. అందాల పూల పరిమళం వెదజల్లే ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. పుణ్యరాశులైన ఆవులు అసంఖ్యాకంగా ఉన్నాయి.
7. మా ఊర్లో ఉండే పద్మశాలీ కుటుంబాల వాళ్ళు నేటి నాగరికతకు సరిపోయే ఎన్నో అందమైన వస్త్రాలను చక్కగా నేస్తారు. చాలా పురాతనమైన బొమ్మలను కూడా ఎన్నో ఆకర్షణీయమైన రంగులతో అద్దకం వేస్తారు. అందమైన నేతపనిలో నేర్పరులైన ఈ పద్మశాలీ కుటుంబాలు మా గ్రామంలో ఎన్నో ఉన్నాయి.
8. మా ఊరి కాపు కుటుంబాల వారు ఎడ్లు, పాలిచ్చే గేదెలు, దున్నే ఎద్దులు అనే భేదం లేకుండా పశువులన్నింటిని తమ బిడ్డల వలె పోషిస్తారు. ప్రతి పంట కాలంలో భూమిని దున్ని పంటలు పండిస్తూ పాడిని సమకూరుస్తూ సంతోషంగా జీవిస్తారు.
9. మా ఊరిలోని అంగళ్ళు అన్నివేళలా అనేక వస్తువులతో సంపన్నమై, అమ్మకానికి, కొనడానికి వచ్చిన జనంతో క్రిక్కిరిసి, జనం రాకపోకల సందడితో వెలుగొందుతాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సంపద | = | ధనం | తటాకం | = | చెరువు |
| కెరటాలు | = | అలలు | అంగడి | = | దుకాణం |
| కొట్టం | = | పశువుల పాక | విక్రయం | = | అమ్మడం |



6th_Telugu_Reader.indd 70 7/22/2020 12:43:57 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పర్యాయ పదాలు

1. కెరటాలు – అలలు, తరంగాలు
2. తటాకం – చెరువు, కొలను
3. అంగడి – కొట్టు, దుకాణం
4. శోభ – అందం, సౌందర్యం

## వ్యతిరేక పదాలు

1. పురాతనం × నూతనం
2. బహుళం × ఏకం
3. పుణ్యం × పాపం

## ప్రకృతి – వికృతి

1. భక్తి – బత్తి
2. పుష్పం – పూవు
3. పురం – ప్రోలు

## కింది పదాలను విడదీసి రాయండి

1. విక్రయార్థి = ______________ + ______________
2. దంపతులట్లు = ______________ + ______________
3. నేయుదురెన్ని = ______________ + ______________

## కింది ఖాళీలను పూరించండి

1. ______________ పూలు మా ఊరికి పసుపు దిద్దినట్లున్నాయి.
2. పుణ్యరాశులైన ______________ అసంఖ్యాకంగా ఉన్నాయి.
3. మా గ్రామంలో ______________ కుటుంబాలు ఉన్నాయి.

## ప్రశ్నలు

1. ఊరికి అందాన్నిచ్చే అంశాలేవి?
2. ఊరికి, చెరువుకి ఉన్న బంధం ఎలాంటిది?



6th_Telugu_Reader.indd 71 7/22/2020 12:43:57 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. ఊరిలో ఏ ఏ ఫలవృక్షాలున్నాయి?
4. ఊరిలో ఉండే పద్మశాలీ కుటుంబీకులు ఏమి చేసేవారు?

## విద్యార్థులకు సూచన

1. పల్లె జీవితంలోని ప్రకృతి అందాలను తిలకించండి.
2. జానపద గేయాలు కొన్నిటిని నేర్చుకొండి.


## ఉపాధ్యాయులకు సూచన

1. పల్లెటూర్ల అందాలను, ప్రకృతి దృశ్యాలను విద్యార్థులకు వివరించండి.
2. శ్రామికుల కష్టాన్ని, రైతులు పడే ఆవేదనను తెలపండి.

## ప్రణాళికా పని

**గ్రామానికి సంబంధించిన భావనా చిత్రాన్ని గీయండి.**

భావనా చిత్రమంటే ఒక అంశానికి సంబంధించిన భావనలన్నింటినీ వర్గీకరించుకోవడమే! ఒక గ్రామానికి చెందిన భావనా చిత్రాన్ని గీయమన్నప్పుడు గ్రామంలోని ప్రత్యేకతలు, కీలక ప్రదేశాలు, ప్రజలు, వృత్తులు తదితర అంశాలన్నీ పరిగణించాలి.




ఉదా॥ 1. మా ఊరిలో గంగమ్మ దేవాలయం ఉంది.

2. ______________________

3. ______________________

4. ______________________



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 7

# 7.2 రాణీ రుద్రమదేవి



## అభ్యసన లక్ష్యాలు

- కాకతీయ సామ్రాజ్య ఔన్నత్యాన్ని తెలుసుకుందాం.
- భారతదేశంలోని వీరనారీమణులను గురించి తెలుసుకుందాం.



6th_Telugu_Reader.indd 73 7/22/2020 12:43:59 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**ముందుమాట**

భారతదేశంలోని ఎన్నో సామ్రాజ్యాలను ఎంతో మంది రాజులు చాలా సమర్థవంతంగా, విజయవంతంగా పరిపాలించారు. పరిపాలన అంటేనే మనకు రాజులే గుర్తుకువస్తారు. కానీ ఎంతో మంది వీరనారీమణులు కూడా తమ శక్తి, సామర్థ్యాలతో వీరోచితంగా పోరాడి రాజ్యాన్ని పరిపాలించి, ఘనకీర్తిని పొందారు. తమ స్వశక్తితో, చాకచక్యంగా రాజ్యాలను పరిపాలించడంతో పాటు యుద్ధానికి సైతం సారథ్యం వహించి గెలుపు సాధించి పెట్టి తమ రాజ్యాలను సుసంపన్నం చేసిన వీర వనితలు పలువురు ఉన్నారు. అలాంటి వారిలో నాయకురాలు నాగమ్మ, రాణీ రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయి ముఖ్యులు. ప్రస్తుత పాఠంలో వీరనారీమణి రాణీ రుద్రమదేవి గొప్పతనాన్ని తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాలను పరిపాలించిన రాజవంశాలలో కాకతీయ వంశం ఒకటి. వీరు క్రీ.శ.750 నుండి క్రీ.శ.1323 వరకు పరిపాలించారు. క్రీ.శ. 8వ శతాబ్దం ప్రాంతంలో రాష్ట్రకూటుల సేనానులుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. శాతవాహనుల తర్వాత ఆంధ్రదేశాన్ని, ఆంధ్ర జాతిని సమైక్యం చేసి ఏకచ్ఛత్రాధిపత్యం కిందికి తెచ్చిన హైందవ రాజవంశాలలో కాకతీయులు ఒకరు. కాకతమ్మ అనే దేవతను కొలవడం వలన వీరికి ఈ పేరు వచ్చిందని చరిత్రకారుల అభిప్రాయం.



ఈ కాకతీయ వంశంలో ఎంతో మంది మహా మహారాజులు పాలించారు. ఈ వంశంలో ధ్రువతారగా వెలిగి, గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన వీరవనిత మహారాణి రుద్రమదేవి. కాకతి గణపతిదేవునికి, పట్టమహిషి సోమలదేవికి కుమార్తెగా రుద్రమదేవి జన్మించింది. ఈమె అసలు పేరు రుద్రాంబ. తనకు పురుష సంతతి లేకపోవడంతో గణపతిదేవుడు తన కూతురు రుద్రమదేవినే కొడుకుగా భావించేవాడు. ఆమెకు రాజోచిత విద్యలను నేర్పించాలి అనుకున్నాడు.

మంత్రి శివదేవయ్య వద్ద రుద్రమదేవి విలువిద్య, గుర్రపుస్వారి, కత్తిసాము వంటి యుద్ధ సంబంధమైన విద్యలన్నింటిని నేర్చుకుంది. అంతేకాక రాజనీతిశాస్త్రం, అర్థశాస్త్రం, సంగీతం, నాట్యం మొదలైనవి కూడా నేర్చుకుని సకల కళావిశారద అయ్యింది. ఇలా రుద్రమదేవిని ఆమె తండ్రి రాజ్యపాలనా దక్షురాలుగా తీర్చిదిద్దాడు. నిడదవోలు ప్రాంతాన్ని పాలిస్తున్న తూర్పు చాళుక్యుడైన వీరభద్రుడితో రుద్రమదేవికి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు.

కాకతీయ సామ్రాజ్యానికి మహారాణియైన రుద్రమదేవి ఓరుగల్లు రాజధానిగా క్రీ.శ.1262 నుండి 1289 వరకు పరిపాలించింది. తనకు సహాయకులుగా ప్రధానమైన పదవులలో సమర్థులైన వారిని, నమ్మకమైన వారిని నియమించుకొంది. తన కోటను చాలా బలిష్ఠంగా నిర్మించుకొంది. చతురంగ బలాలు సమకూర్చుకొంది.



6th_Telugu_Reader.indd 74 7/22/2020 12:44:01 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అవసర సమయాలలో స్త్రీలు కూడా యుద్ధంలో పాల్గొనే విధంగా స్త్రీ దళాన్ని సిద్ధం చేసుకొంది. ప్రజలలో దేశభక్తిని పెంపొందించటానికి, తనపై విశ్వాసాన్ని కలిగించటానికి అనేక పరిపాలనా సంస్కరణలను రుద్రమదేవి చేపట్టింది.

“రుద్రమదేవే మనకు దైవం. ఆమె పరిపాలనలోనే మన రాజ్యం క్షేమంగా ఉంటుంది. ఆమెకు వ్యతిరేకంగా జరిగిన ఏ దాడియైన తిప్పికొట్టకపోతే మనకు సుఖశాంతులు లేవు” అని ప్రజలు భావించి తనకు బాసటగా నిలిచేటట్లు చేసుకుంది. దేశభక్తి, రాజభక్తి గలవారికే ఉన్నత ఉద్యోగాలను, సైన్యాధికార పదవులను ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం రుద్రమదేవి తన రాజ్యాన్ని నాడులుగా, స్థలాలుగా విభజించింది. నాడులకు అమాత్యులు, ప్రగడలు అధికారులుగా ఉండేవారు. గ్రామ పరిపాలన చేయడానికి గ్రామ సేవకులను నియమించింది. వీరిని అయగార్లు అని పిలుస్తారు.

రుద్రమదేవి అనేక మఠాలను కట్టించింది. మఠంలో ఉచిత విద్యాబోధనతో పాటు భోజనవసతి, వస్త్రాలను కూడా ఉచితంగా ఇచ్చింది. మచిలీపట్నం, మోటుపల్లి రేవులను అభివృద్ధి పరచి విదేశీ వ్యాపారాన్ని మెరుగుపరిచింది. పల్లెలో నివసించే రైతులే దేశానికి అన్నదాతలని భావించి వారి వ్యవసాయం కోసం నీటి వనరులను ఏర్పాటు చేసింది. రైతులకు పన్నుల భారం లేకుండా చేసింది రుద్రమ.

రాణీరుద్రమ తనదైన శైలిలో అరుదైన రీతిలో పాలన చేసింది. ప్రజలను ముఖ్యంగా మహిళలను అర్థం చేసుకున్నట్లుగా ఏ ఇతర రాజులూ అర్థం చేసుకోలేదు. రుద్రమదేవుడి రూపంలో ఉన్న రుద్రమ రాజప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశమంతా తిరిగి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. మహారాణిగా ఆమె ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించింది. రాజ్యంలో ఒక చోట ఒక తల్లి కాన్పులోనే కన్ను మూయడం చూసి రుద్రమ తల్లడిల్లి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది.

**పల్నాటి పౌరుషం**
**నాయకురాలు నాగమ్మ**



అవకాశం లభిస్తే మహిళలు ఏ పనినైనా సాధించగలరు. తమ శక్తి సామర్థ్యాలకు పదునుపెట్టుకొని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తారు. అటువంటి కోవకు చెందిన మహిళ నాయకురాలు నాగమ్మ. 11వ శతాబ్దంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన నాగమ్మ ఆనాటి సామాజిక పరిస్థితులను ఎదుర్కొని మంత్రిగా ఎదగడం సామాన్య విషయం కాదు. యుద్ధతంత్రాలు, రాజనీతి, తత్త్వశాస్త్రంలో అపారజ్ఞానం సంపాదించి చాణక్యనీతిని అలవరచుకుంది. వ్యూహ, ప్రతివ్యూహాలతో విరోధులను చిత్తుచేసి సమర్థవంతమైన పాలనతో ప్రజలకు సుఖశాంతులను అందించి స్త్రీ జాతికే తలమానికంగా విలసిల్లింది.

“మహామంత్రీ! గ్రామగ్రామానికి ప్రసూతి వైద్యశాలలు కట్టించండి, ఇకపై మన రాజ్యంలో ప్రసవ సమయంలో ఒక్క మాతృమూర్తి కూడా మృత్యువాత పడడానికి వీలులేదు” అని ప్రకటించింది. వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్యులను నియమించింది. మార్గమధ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేయించింది. గ్రామాలలో అన్నదాన సత్రాలను నిర్మించింది. ఆమె పరిపాలనలో కాకతీయ సామ్రాజ్యంలోని ప్రజలు సుఖసంతోషాలతో జీవించారు. కన్నతల్లివలె, కనుపాపవలె ప్రజలను కాపాడింది. కనుకనే కాకతీయ రాజ్య ప్రజలు రుద్రమదేవిని



6th_Telugu_Reader.indd 75 7/22/2020 12:44:01 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తమ మహారాణిగా గాక తమ దేవతగా కొలిచారు.

రుద్రమదేవి సాహిత్యంతో పాటు, శిల్పం, చిత్రలేఖనం, సంగీతం, నృత్యం వంటి కళలను కూడా ఆదరించింది. వర్తకం, వ్యవసాయం లాంటివి రుద్రమ పాలనలో అభివృద్ధి చెందాయి. ఓరుగల్లు కోట, రామప్ప గుడి, వేయి స్తంభాల గుడి వంటివి ఎంతో వైభవంగా వెలిగాయి. పాకాల, లక్నవరం, రామప్ప చెరువుల పూడిక తీయించి, ప్రజల అవసరాలకు తగ్గకుండా నీటిని నిల్వచేసి ఉంచారు. గూఢచారులను నియమించి ఏమరుపాటు లేకుండా ప్రజలను పాలించిన ఘనత రాణీ రుద్రమదేవికే చెల్లింది. ఎవరైనా వచ్చి తనకు అన్యాయం జరిగింది అని మొరపెట్టుకుంటే వెంటనే విచారించి వారికి న్యాయం చేసేది. సత్రాలు నెలకొల్పింది. గ్రామాలు దానం చేసి ఆ గ్రామాల ఆదాయంతో పాఠశాలలు, విద్యార్థులకు ఉచిత వసతి గృహాలు, ఆరోగ్యశాలలను ఏర్పాటు చేసింది. దారిపొడవునా చెట్లు నాటించింది. అనేక దేవాలయాలు కట్టించింది. పటిష్ట గూఢాచార వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇలాంటివి కోకొల్లలు చేసి, మహిళలు అబలలు కాదు సబలలు అనే విషయాన్ని ఋజువు చేసింది.

రుద్రమదేవి తన జీవితకాలంలోనే మనుమడు ప్రతాపరుద్రునికి పట్టాభిషేకం చేసి, తండ్రి గణపతిదేవుని అడుగుజాడల్లో నడిచింది. తన బ్రతుకంతా ప్రజల కోసమే అర్పించిన వీరనారి రుద్రమ క్రీ.శ. 1289 లో నల్గొండ జిల్లా, నకిరేకల్ సమీపంలోని చందుపట్ల వద్ద కన్నుమూసింది.

కాకతీయ చరిత్రలో వీరనారి రుద్రమదేవి చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడింది. ఎందరో విదేశీ యాత్రికులు రుద్రమ పరిపాలనా విధానాన్ని ప్రశంసించారు. రుద్రమ పరిపాలనా కాలంలో వెనిస్ వర్తకుడైన మార్కోపోలో కాకతీయ సామ్రాజ్యాన్ని దర్శించాడు. ఇతడు రుద్రమదేవి గురించి "రుద్రమ పాలన శాంతికి, దయకు, న్యాయానికి, ధర్మానికి నిలయంగా ఉండేది. అందుకే ఆమె అంటే ప్రజలకు అపారమైన భక్తి" అని పేర్కొని, ఓరుగల్లు రాజ్యాన్ని **'వజ్రాల రాజ్యమని'** కీర్తించారు.

### ధైర్య సాహసాల ప్రతీక ఝాన్సీ లక్ష్మీబాయి



భారతదేశ చరిత్రలో సుప్రసిద్ధ మహిళా యోధురాలిగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీబాయి 'ఝాన్సీ' రాజ్యానికి రాణి. 1828 నవంబరు 19న జన్మించిన లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటులో బ్రిటీష్ వారిని ఎదిరించిన ప్రముఖులలో ఝాన్సీలక్ష్మీబాయి ఒకరు. 1857 మే 10న సిపాయిలు జరిపిన తిరుగుబాటు లక్ష్మీబాయి పోరాటానికి కలసి వచ్చింది. "ఝాన్సీ, బుందేల్‌ఖండ్" ప్రాంతంలో లక్ష్మీబాయి ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించి బ్రిటీష్ వారిని ఎదిరించింది. 1858లో బ్రిటీష్ వారు ఝాన్సీ రాజ్యాన్ని ఆక్రమించారు. లక్ష్మీబాయి పురుష వేషంలో వారి కన్నుగప్పి పారిపోయి ప్రముఖ విప్లవకారుడు తాంతియాతోపేతో చేయి కలిపింది. గ్వాలియర్‌లో యుద్ధం చేస్తున్న సమయంలోనే జూన్ 17, 1858న లక్ష్మీబాయి వీరమరణం పొందింది.



6th_Telugu_Reader.indd 76 7/22/2020 12:44:02 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పట్టమహిషి | = | మహారాణి | పటిష్టం | = | బలమైన |
| ప్రత్యక్షంగా | = | నేరుగా | ఋజువు | = | నిరూపించడం |
| ఉపాధి | = | ఉద్యోగం | ప్రశంసించడం | = | పొగడడం |

## వ్యతిరేక పదాలు

1. ప్రధానం × అప్రధానం
2. సౌకర్యం × అసౌకర్యం
3. సమీపం × దూరం
4. ధర్మం × అధర్మం
5. విశ్వాసం × అవిశ్వాసం

## ప్రకృతి – వికృతి

1. స్త్రీ – ఇంతి
2. ప్రాణం – పానం
3. భోజనం – బోనం

## పర్యాయ పదాలు

1. శత్రువు – వైరి, రిపు, విరోధి
2. ఉదకం – నీరు, జలం, వారి
3. కదనం – యుద్ధం, రణం, పోరు

## కింది పదాలను విడదీసి రాయండి

1. రాజోచిత = ____________ + ____________
2. సాహసోపేతం = ____________ + ____________

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 77 7/22/2020 12:44:02 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ఖాళీలను పూరించండి

1. రుద్రమదేవి మంత్రి ________________ వద్ద విలువిద్య నేర్చుకుంది.
2. రుద్రమ కోటను బలిష్ఠంగా నిర్మించడానికి ________________ సమకూర్చుకుంది.
3. రుద్రమ మార్గమధ్యలో ________________ ఏర్పాటు చేయించింది.
4. రుద్రమదేవి మనుమడి పేరు ________________ .
5. రుద్రమదేవి ________________ వంశానికి చెందింది.

## ప్రశ్నలు

1. రుద్రమదేవి గొప్పతనాన్ని గూర్చి రాయండి?
2. రుద్రమ పరిపాలనా విధానాన్ని తెలపండి?
3. రుద్రమ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించండి?

## విద్యార్థులకు సూచన

1. కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన ఇతర రాజుల గురించి గ్రంథాలయానికి వెళ్ళి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ప్రతాపరుద్రుని గురించి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

### కింది గజిబిజి పదాలలో దాగున్న వీర నారీమణుల పేర్లను సరిచేసి రాయండి

1. కాకతీయ రాణి ఎవరు? (మద్రరువిదే)

2. ఆంగ్లేయులతో పోరాడిన వీర వనిత ఎవరు? (లబాఝాక్ష్మీన్సీయి)

3. కిత్తూర్ దుర్గానికి రాణి ఎవరు?(న్నమ్మచె)

4. పల్నాటి వీరవనిత ఎవరు?(గనామ్మ)

5. తమిళనాడులో శివగంగై ప్రాంతాన్ని పరిపాలించిన రాణి ఎవరు? (చ్చియార్నావేలు)



6th_Telugu_Reader.indd 78 7/22/2020 12:44:02 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

# విభాగం 7

# 7.3 అపాయంలో ఉపాయం

పూర్వ కాలంలో రామయ్య అనే ఒక రైతు ఉండేవాడు. అతనికి చాలా పశువులు, కోళ్ళు ఉన్నాయి. ఆ కోళ్ళల్లో ఒక కోడిపుంజు చాలా తెలివి కలది. తన తెలివితేటల వల్ల, ఆ కోడిపుంజు కోళ్ళన్నింటికీ నాయకత్వం వహించి, పెద్దగా చలామణి అయ్యేది.

ఒకరోజు ఒక గమ్మత్తు జరిగింది. ఈ కోడిపుంజు మేత ఏరుకు తింటూ, తింటూ తనకు తెలియకుండానే చాలా దూరం వెళ్ళిపోయింది. తీరా తలెత్తి పైకి చూసేసరికి తన వారెవ్వరూ కనిపించలేదు. తనవారు లేకపోవడంతో పాటు కనీసం ఒక పిట్టగానీ, జంతువుగానీ కనబడకపోయేసరికి, దానికి వల్లమాలిన భయం కమ్ముకొచ్చింది. ఎందుకైన మంచిది అనుకొని ఒకటీ రెండుసార్లు గొంతెత్తి బిగ్గరగా అరిచింది.

ఈ అరుపులు విని కోళ్ళయితే రాలేదు గానీ, ఒక గుంటనక్క మాత్రం నాలుక తడుపుకొంటూ ఆతృతగా అటు వైపు రాసాగింది. గుంటనక్కను చూడగానే కోడిపుంజు ప్రాణాలు పైపైనే తేలిపోయాయి. అప్పటికీ ఉన్న ఓపికనంతా కూడదీసుకొని పరిగెత్తసాగింది. కానీ ఎంత దూరమని అది మాత్రం పరుగెత్తగలుగుతుంది. అందుకని అల్లంత దూరంలో ఏదో ఎత్తయిన చెట్టుకొమ్మ కనిపిస్తే కష్టపడి కోడిపుంజు దాని మీదికి ఎగర గలిగింది.



అంతలోనే నక్క కూడా అక్కడకొచ్చింది. వస్తూనే అది కుడికాలుని పైకెత్తి దీవించుతున్న భంగిమతో "కోడి బావా! నీకు శుభం కలగాలి, శాంతి కలగాలి" అన్నది.

ఈ మాటలకు కోడి ఉలకనూ లేదు, పలకనూ లేదు. నక్క కాసేపు కోడికేసి పరిశీలనగా చూసి, మళ్ళీ ఇలా ప్రారంభించింది.

"కోడి బావా! నీవు పరధ్యానంగా ఉన్నావనుకొంటాను. నేను తీసుకొచ్చిన వార్త ఎంత మంచిదో నీకు తెలిస్తే, నువ్విట్లా ముభావంగా ఉండవు. చెప్పమంటావా?"

ఈసారి కూడా కోడిపుంజు పలకలేదు; కానీ మెడ నిక్కించి దూరంలోకి చూస్తూ ఉంది. ఎలాగైనా కోడిని మాటల్లోకి దించాలని గుంటనక్క నిశ్చయించుకొంది. అందుకని మళ్ళీ కబుర్లు ప్రారంభించింది.

"కోడి బావా! ఈ మధ్య ఏం జరిగిందనుకొన్నావు?" అంటూ ఓసారి నాలుకతో పెదవులు తడుపుకొన్నది



6th_Telugu_Reader.indd 79 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

నక్క. మృగరాజైన సింహం, పక్షిరాజైన గరుత్మంతుడూ కలుసుకొని మాట్లాడుకొన్నాయి. ఇంతకు ముందు ఈ రెండు జాతుల మధ్య ఉన్న తగాదాలు, ఇక నుండి తలెత్తగూడదన్నారు. ఆ రెండు జాతుల మధ్య ఉన్న కలహాలు సమసిపోవాలన్నారు. అంతా కలసిమెలసి జీవించాలనీ, సహాయసహకారాలతో బతకాలనీ ఈ ఇద్దరు రాజులూ ఒప్పందం చేసుకున్నారు. దీనికి వ్యతిరేకంగా ఎవరన్నా మాట్లాడినా, కుట్రపన్నినా, వెంటనే తమకు తెలియజేయవలసిందని, నన్ను నియమించారు. నేను కూడా అక్కడక్కడ తిరుగుతూ వస్తుంటే మధ్యలో నువ్వు కనిపించావు. వెంటనే కిందకు దిగిరా, మన రెండు జాతుల పట్ల గల సహజీవనానికి గుర్తుగా నన్నొక్కసారి ఆలింగనం చేసుకో. లేకపోతే నువ్వీ ఒప్పందాన్ని ఖాతరు చేయనట్లే అవుతుంది" అని నక్క చెప్పింది.

అప్పటికీ కోడిపుంజు ఏమీ పలకలేదు. ఈసారి కాళ్ళుపైకెత్తి మెడరిక్కించి దూరంగా చూస్తోంది. కోడిపుంజు ప్రవర్తనకు చాలా కోపం తెచ్చుకొని కళ్లెర్ర చేసింది. కోపంతో బిగ్గరగా అరిచింది.

"కోడి బావా!" అన్నది గుంటనక్క కోపంగా, "నా మాట అంటే నీకు లక్ష్యం లేదన్నట్లే ఉంది. ఈ సంగతి గనుక నేను బైట పెట్టానంటే, నిన్ను నిలువునా నరికి పారేస్తారు తెలుసా? నీ ప్రాణం నిలవాలంటే వెంటనే వచ్చి ఒప్పందాన్ని అంగీకరిస్తున్నట్టుగా నన్ను కౌగలించుకోవాలి లేదా ఈ సంగతి నేను పెద్దవారికి తెలియజేస్తాను. ఆ తరువాత నువ్వెంత ఏడ్చినా లాభం లేదు" అన్నది గుంటనక్క.

ఈసారి కోడిలో మార్పు కన్పించింది. అది మెడ రిక్కించి చూడటం ఆపి, నక్క వైపు తిరిగింది. గౌరవంగా తలవంచి నమస్కారం చేసింది. గుంటనక్క లోలోపల సంతోషపడినా, పైకి మాత్రం గంభీరంగానే ఉంది. "నక్క బావా!" అంటూ కోడిపుంజు ప్రారంభించింది. నా క్షేమం కోరి వచ్చావన్న సంగతి నాకు తెలుసు. శాంతి స్థాపన కోసం బయలుదేరే నీ వంటి వారంటే నాకు చాలా గౌరవం.

"అయితే మరెందుకు పలకవు? ఏమిటి దూరంగా చూస్తున్నావు" అన్నది నక్క. "ఏదో కనబడితే, అటుకేసి చూస్తున్నాను" అన్నది కోడిపుంజు.

"ఏం కనపడింది!" అని అడిగింది నక్క.

"చూస్తే నీకే తెలుస్తుంది. ఒక్కసారి వెనిక్కి తిరిగి చూడు" అన్నది కోడిపుంజు.

నక్క వెనక్కు తిరిగి చూసింది. అయినా దానికేమీ కనపడలేదు. చూపులకు రాళ్ళూరప్పలూ, పొదలూ అడ్డుగా ఉన్నాయని నక్క చెప్పింది.

"నాకూ అవే కనిపిస్తున్నాయి వాటి వెనకాల చూడు" – అన్నది కోడిపుంజు.

"నువ్వు చెప్పరాదా పోనీ!" అన్నది నక్క.

"ఇంతెత్తున దుమ్ము రేగుతోంది, ఆ దుమ్ముపైన వేటడేగలు ఎగురుతున్నాయి. దుమ్ముకు ముందుగా వేటకుక్కలు పరుగెత్తుతున్నాయి" అన్నది కోడిపుంజు.

అలాగా అంటూ నక్క తిరుగు ముఖం పట్టింది. "పోతావేం నక్క బావా! నేను నీ దగ్గరకొచ్చి ఆలింగనం చేసుకోవద్దా? ఇదిగో కొమ్మ దిగి వస్తున్నాను, పోబోకు ఆగాగు" అన్నది కోడిపుంజు.

"వేటకుక్కలకు నేనంటే గిట్టదు కోడి బావా! దుష్టులకు దూరంగా ఉండమన్నారు కదా పెద్దలు!" అన్నది నక్క వెళుతూ.

"శాంతి ప్రచారకుడివి గదా! నీకు భయమేమిటి బావా!" అన్నది కోడిపుంజు నవ్వుతూ.

అప్పటికే నక్క పొదలకడ్డం పడి చాలా దూరం పోయింది. ఉపాయం వల్ల నక్క అపాయం



6th_Telugu_Reader.indd 80 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నుండి తప్పించుకొన్న కోడిపుంజు మెల్లగా తన వారిని చేరుకొంది.

**నీతి – "ముల్లును ముల్లుతోనే తీయాలి" అన్నట్లుగా ఈ పాఠంలో ఆపదలో ఉన్నా తెలివిగా దుష్టబుద్ధి కలిగిన గుంటనక్క బారి నుండి, దానికి శత్రువులైన వేటకుక్కలు వస్తున్నట్లు చెప్పి, గుంటనక్కను వెనక్కిపోయేటట్లు చేసి సులభంగా కోడిపుంజు బయటపడింది.**

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. రామయ్య కోడిపుంజు ఎలాంటిది?
2. వల్లమాలిన భయమెవరికి వచ్చింది?
3. కోడిపుంజు అరుపులు విని ఎవరు వచ్చారు?
4. గుంటనక్క కోడిపుంజును ఏ విధంగా దీవించింది?
5. గుంటనక్క కోడిపుంజును ఎలా మాటల్లోకి దించింది?
6. కోడిపుంజు ఆపద నుండి ఏవిధంగా బయటపడింది?

### ప్రణాళికా పని

**కింద ఇచ్చిన పద్యం చదివి, అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ! వినురవేమా!

### ప్రశ్నలు

1. సజ్జనుని మాట ఎలా ఉంటుంది?
2. ఏది మ్రోగితే ఎక్కువ ధ్వని వినిపిస్తుంది?
3. అల్పుడు ఏ విధంగా మాట్లాడుతాడు?
4. పై పద్యంలో ఎవరెవరిని వేటితో పోల్చారు?



6th_Telugu_Reader.indd 81 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

# విభాగం 7

# 7.4 వాక్యం – వాక్యాంగాలు

ఏదైనా ఒక విషయాన్ని సంపూర్ణంగాను, స్పష్టంగాను తెలిపే పదాల సమూహాన్ని **వాక్యం** అని అంటారు. వాక్యంలో ప్రధానంగా మూడు భాగాలు ఉంటాయి. అవి :

1. కర్త  2. కర్మ  3. క్రియ

తెలుగులో ఇవి వరుస క్రమంగా రావాలి.

**ఉదా॥** రాముడు పాట పాడెను.

**కర్త** – పని చేసేవాడు కర్త.

పై వాక్యంలో **రాముడు** కర్త.

**కర్మ** – ఫలితాన్ని అనుభవించేవాడు కర్మ.

పై వాక్యంలో **పాట** అనేది కర్మ.

**క్రియ** – చేసే పనిని తెలిపేది క్రియ.

పై వాక్యంలో **పాడెను** అనేది క్రియ.

## ప్రణాళికా పని

భాషాభాగాల గురించి కింది తరగతులలో తెలుసుకున్నారు కదా! కింది విషయాన్ని చదవండి. అందులోని భాషాభాగాలు గుర్తించి పట్టికను పూరించండి.

మా ఊరి చెరువు గట్టున సంగమేశ్వర దేవాలయం ఉంది. పచ్చని ప్రకృతిలో పక్షుల కిలకిలారావాలతో అలరారే ఆ ప్రాంతమంతా శోభాయమానంగా ఉంటుంది. అక్కడి వనంలో జింకలు, కుందేళ్ళు తిరుగాడుతుంటే సుందరంగా ఉంటుంది. సూర్యోదయ సమయంలో ఎర్రని సూర్యకిరణాలు నీటి అలలపై ప్రతిబింబిస్తున్నప్పుడు ఆ అద్భుత దృశ్యాన్ని చూడటానికి రెండు కళ్ళు చాలవు. అబ్బో! ఈ సౌందర్యాన్ని వర్ణిస్తూ పత్రికల్లో ఎన్నో కథలు వచ్చాయి. ఆ కథలు చదువుతూంటే మనస్సు ఆనందడోలికల్లో తేలిపోతుంది కదా!

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియ | అవ్యయం |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |



6th_Telugu_Reader.indd 82 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com


www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 8

# 8.1 వేదసారం – భారతం


– నన్నయ్య



## అభ్యసన లక్ష్యాలు

- భారతం – పంచమవేదమని తెలుసుకుందాం.
- నన్నయ మహాభారతాన్ని ఏ విధంగా కీర్తించారో తెలుసుకుందాం.

## కవి పరిచయం




తెలుగులో ఆదికవి నన్నయ్య. ఈయన రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. ఈయన 11వ శతాబ్దానికి చెందినవారు. నన్నయ్య రాజరాజనరేంద్రుని ప్రోత్సాహంతో మహాభారత గ్రంథాన్ని తెలుగులో అనువదించారు. ఆంధ్రశబ్దచింతామణి అనే **వ్యాకరణ గ్రంథాన్ని** కూడా నన్నయ్య రచించారు.

ప్రస్తుత పాఠ్యభాగం నన్నయ్య రచించిన ఆంధ్ర మహాభారతం ఆదిపర్వం, ప్రథమాశ్వాసం నుండి గ్రహింపబడింది.



6th_Telugu_Reader.indd 83 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com




మహాభారత కథను వ్యాసుడు తన శిష్యులైన వైశంపాయనుడు మొదలైన వారికి చెప్పారు. సర్పయాగం చేస్తున్న జనమేజయ మహారాజుకి అతని పూర్వీకుల వృత్తాంతాన్ని వైశంపాయనుడు వివరించడమే మహాభారత కథ. మహాభారతంలో మొత్తం 18 పర్వాలు ఉన్నాయి. మొదటి రెండున్నర పర్వాలు ఆదికవి నన్నయ్య రచించారు. తర్వాత 4వ పర్వం నుండి 18వ పర్వం వరకు (మొత్తం 15 పర్వాలు) తిక్కన రచించారు. మిగిలిన అరణ్యపర్వ శేషభాగాన్ని ఎఱ్ఱన పూర్తి చేశారు.

సీ.
ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మ విదులు వేదాంతమనియు
నీతి విచక్షణుల్ నీతి శాస్త్రంబని
కవి వృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహమని
యైతిహాసికులితి హాసమనియుఁ
బరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చ
యంబుని మహిఁ గొనియాడుచుండ

ఆ.
వివిధ వేదతత్త్వ వేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణు సన్నిభుండు విశ్వజనీనమై
పరఁగుచుండఁ జేసె భారతంబు.

**ఆలోచించండి – చెప్పండి**

- మహాభారతాన్ని ఎవరెవరు ఎలా కీర్తించారు?
- వేదాలను విభజించిన వారెవరు?

## భావం

ధర్మ స్వభావం తెలిసినవారు ధర్మశాస్త్రమని, పరమాత్మ, జీవాత్మల సంబంధం తెలిసిన వేదాంతులు వేదాంతశాస్త్రమని, నీతి విషయాలలో నేర్పు కలవారు నీతిశాస్త్రమని, కవిశ్రేష్ఠులు మహాకావ్యమని, వ్యాకరణశాస్త్రం తెలిసినవారు లక్షణసంగ్రహమని, పూర్వ కథలు తెలిసినవారు ఇతిహాసమని, ఉత్తమ పౌరాణికులు పెక్కు పురాణాల సమూహమని భువిలో మహాభారతాన్ని ప్రశంసించారు.

సర్వవేదాల సత్యస్వరూపాన్ని ఎరిగినవాడు, వేదాలను విభజించినవాడు, గొప్ప మునీశ్వరుడు, విష్ణువుతో సమానమైనవాడు, పరాశరుని కుమారుడు అయిన వేదవ్యాసుడు సర్వజనులకు హితమై ఒప్పేటట్లుగా మహాభారతాన్ని సంస్కృతంలో రచించారు.



6th_Telugu_Reader.indd 84 7/22/2020 12:44:03 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | |
|---|---|---|
| ధర్మతత్త్వజ్ఞులు | = | ధర్మం తెలిసినవారు |
| మహాకావ్యం | = | గొప్పకావ్యం |
| నీతి విచక్షణులు | = | నీతియందు నేర్పుకలవారు |
| లాక్షణికులు | = | వ్యాకరణం తెలిసినవారు |
| మహి | = | భూమి |
| వేదవ్యాసుడు | = | వేదాలను విభజించినవాడు |

## పర్యాయ పదాలు

1. విష్ణువు – నారాయణుడు, కేశవుడు, దామోదరుడు
2. మహి – భూమి, ధరణి, అవని
3. ఈశ్వరుడు – శివుడు, శంభుడు, పశుపతి
4. వేదాలు – ఋక్కులు, శ్రుతులు, ఆగమాలు

## వ్యతిరేక పదాలు

1. ధర్మం × అధర్మం
2. నీతి × అవినీతి
3. ఆది × అంతం

## ప్రకృతి – వికృతి

1. ధర్మం – దమ్మం
2. కావ్యం – కబ్బం
3. శాస్త్రం – చట్టం
4. వంశం – వంగడం



6th_Telugu_Reader.indd 85 7/22/2020 12:44:04 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## కింది పదాలను విడదీయండి

1. వేదాంతమనియు = ____________ + ____________
2. లక్ష్యసంగ్రహమని = ____________ + ____________
3. వేదవ్యాసుడాదిముని = ____________ + ____________
4. పరాశరాత్మజుండు = ____________ + ____________

## ప్రశ్నలు

1. ధర్మజ్ఞులు మహాభారతాన్ని ఏమని అంటారు?
2. మహాభారతాన్ని వేదాంత శాస్త్రమని ఎవరు అంటారు?
3. భారతాన్ని లక్షణ సంగ్రహమని ఎవరు కొనియాడారు?
4. వ్యాసుని గొప్పతనాన్ని తెలపండి?
5. తెలుగులో మహాభారతాన్ని ఎవరు రచించారు?

## కింది ఖాళీలను పూరించండి

1. __________ వ్యాకరణ గ్రంథాన్ని నన్నయ్య రాశారు.
2. ధర్మశాస్త్రం తెలిసినవారు __________ గ్రంథమన్నారు.
3. పౌరాణికులు __________ సమూహమని పొగుడుతున్నారు.
4. __________ గొప్ప కావ్యమన్నారు.

## విద్యార్థులకు సూచన

1. మహాభారతంలోని కథ, పాత్రల గురించి వివరంగా తెలుసుకోండి.
2. మహాభారతంలోని కథల ద్వారా నీతిని తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. మహాభారతంలోని కొన్ని పద్యాలను విద్యార్థులకు వివరించండి.
2. మహాభారతంలోని కథలను విద్యార్థులకు చెప్పండి.



6th_Telugu_Reader.indd 86 7/22/2020 12:44:04 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

**పదాలలో దాగున్న వ్యక్తులను గడులలో గుర్తించండి.**

(సవ్యసాచి, వాయుపుత్రుడు, అజాతశత్రువు, రాధేయుడు, గాంగేయుడు, మాద్రీసుతులు, సోమయాజీ, ఆదికవి, కృష్ణ, రారాజు)

| | | | | | |
|---|---|---|---|---|---|
| మ | ర | అ | స | వ | న |
| చ | జ | ర్జు | ప | క | కు |
| ర | న | ను | ర్ణు | య | లు |
| భీ | ము | డు | ల | క్ష | డు |
| ష్మ | ర | గ | న | ట | స |
| డు | డ | క్క | న్న | ప | హ |
| ను | తి | ష | య | వ | దే |
| ధ | ర్మ | రా | జు | చి | వు |
| ర్యో | రా | య | మ | స | డు |
| దు | న | ద్రా | ప | ది | ల |

ఉదా॥ 1. సవ్యసాచి – అర్జునుడు

2.

3.

4.

5.

6.

7.

8.

9.

10.



6th_Telugu_Reader.indd 87 7/22/2020 12:44:04 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 8

గద్యభాగం

## 8.2 నాగార్జునుడు



### అభ్యసన లక్ష్యాలు

- శాస్త్ర పరిశోధనా రంగంలో కృషి చేసిన ప్రాచీన భారతీయులను తెలుసుకుందాం.
- నాగారున్జుని విద్యా ప్రావీణ్యతను తెలుసుకుందాం.

### ముందుమాట

ప్రాచీనయుగంలో మానవుడు ప్రకృతిలోని విషయాల్ని గమనించాడు. తరువాత కాలంలో ప్రకృతిని పరిశీలించి విషయాల్ని అవగాహన చేసుకొన్నాడు. ఆ తరువాత కొందరు పరిశోధనలు చేసి ఫలితాలను ప్రకటించారు. వాటికి మూఢనమ్మకాలు అడ్డు వచ్చాయి. ఆ మూఢ నమ్మకాలు పోవటానికి కొంత కాలం పట్టింది. శాస్త్రీయ అన్వేషణలు సమస్యల్ని పరిష్కరిస్తాయని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. సత్యాన్వేషణను ప్రయోగాల ద్వారా పరిశీలించి, విశ్లేషించి ఫలితాల్ని, సిద్ధాంతాల్ని శాస్త్రజ్ఞులు ప్రకటించారు. వాళ్ళ శాస్త్రజ్ఞానం మన నిత్యజీవితాల్ని సుఖమయం చేస్తున్నాయి. శాస్త్రజ్ఞుడు కేవలం విజ్ఞానశాస్త్ర పరిశోధకుడే కానక్కరలేదు. ప్రజోపయోగమైన ఏ రంగంలోనైనా, సమాజానికీ భావితరాలకు మేలు చేసే నూతనాంశాలను కనుగొన్న లేదా పరిశోధన ద్వారా వెలుగులోకి తీసుకొచ్చిన వ్యక్తులను 'శాస్త్రవేత్తలు' అంటారు. అటువంటి వారిలో ఆచార్య నాగార్జునుడు ప్రముఖుడు.



6th_Telugu_Reader.indd 88 7/22/2020 12:44:06 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలలో నాగార్జునుడు సుప్రసిద్ధుడు, అగ్రగణ్యుడు. రసాయనికశాస్త్ర ఆవిర్భావానికి విస్తృతమైన సేవలందించి, సరికొత్త భాష్యాలు చెప్పిన పరిశోధకుడు ఆచార్య నాగార్జునుడు.

నాగార్జునుడు గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు. బౌద్ధదర్శనాలలో అగ్రగణ్యమైన మాధ్యమిక చింతనావాద ప్రవక్త అయిన వీరు 'ఆచార్య నాగార్జునుడు' అయ్యారు. వేదవేదాంగాలను అభ్యసించిన ఫలితంగా బౌద్ధమతం ఈయనను సులభంగా ఆకర్షించింది. మహాయాన బౌద్ధాన్ని స్వీకరించారు. గుంటలూరు (ఇప్పటి గుంటూరు) మహామండల ప్రాంతంలోని శ్రీపర్వత సానువులలో చాలా కాలం నివసించారు. ఈయన పేరు మీదనే ఈ పర్వతానికి "నాగార్జునకొండ" అనే పేరు పెట్టారు. ఇక్కడనే ఈయన ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించగా దేశవిదేశాల నుండి విద్యార్థులు విజ్ఞానార్జన కోసం వచ్చేవారు.

ఆంధ్రదేశాన్ని విజయపురి రాజధానిగా ఇక్ష్వాకులు పరిపాలించిన కాలంలో గుజరాత్ నుండి వలస వచ్చిన బౌద్ధతత్వవేత్త ఆచార్య నాగార్జునుడు తన బోధనలతో ఇక్ష్వాక రాజులను ఆకర్షించారు.

నాగార్జునుడు బాల్యదశలోనే వేదవేదాంగ పారంగతులయ్యారు. వివాహ ప్రసక్తి లేకుండానే సన్యసించి సర్వజ్ఞాని అయ్యారని చరిత్రకారులు చెబుతున్నారు. హిమాలయాల్లో అపార విజ్ఞాన సంపత్తితో విలసిల్లిన బౌద్ధ సంఘారామంలో అధ్యయనాలు చేసి, రసాయన, వృక్ష, ఖనిజ వైద్య విద్యలను అభ్యసించారు. టిబెట్, సింహళ దేశాలలో పర్యటించి బౌద్ధమత మహాయాన శాఖకు విస్తృత ప్రచారం కల్పించారు. పురాతన బౌద్ధగ్రంథాల సేకరణతో విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు.

పాదరసం వాడకాన్ని తొలిసారిగా ప్రయోగించిన వారు నాగార్జునుడే! పాదరసాన్ని శుద్ధిచేసి ఉపయోగించే విధానాన్ని ప్రపంచానికి తెలిపిందీ నాగార్జునుడే. పాదరసంతో బంగారం తయారు చేయడం ఈయనకు తెలుసు.

నాగార్జునుడు అనేక రచనలు ముఖ్యంగా కృతులను రాశారు. వైద్యశాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు. రసాయనశాస్త్రపరంగా అనేక పరిశోధనలు చేశారు. ప్రాథమికంగా వివిధ లోహాల ముడిపదార్థాలను ప్రకృతి ద్వారా సేకరించి, వాటిని శుద్ధిచేసే విధానాలను ప్రయోగాల పరంపరతో కనుగొన్నారు. వెండి, రాగి, తగరం, పాదరసం, బంగారు, వజ్రాలు మొదలైన వాటిని శుద్ధి చేసేందుకు తిరిగి ప్రకృతిని ఆశ్రయించారు. పగటివేళకంటే రాత్రి సమయాలలో, ముఖ్యంగా వెన్నెల కాంతులు విరజిమ్ముతున్న వేళలలో అటవీ ప్రాంతాలు గాలించి, పలు రకాల మూలికలు సేకరించి ప్రయోగాలు చేశారు. కొన్ని విజయవంతమైతే మరికొన్ని పరాజయం పాలయ్యాయి. జంతు, వృక్ష సంబంధిత పదార్థాలను కూడా తమ ప్రయోగాలలో విస్తృతంగా వాడారు. తన ప్రయోగ ఫలితాలను గూర్చి తన గ్రంథం 'రసరత్నాకరం'లో చర్చించి, వివరించారు.





6th_Telugu_Reader.indd 89 7/22/2020 12:44:07 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నాగార్జునుడు తన జీవిత కాలంలో రసాయనశాస్త్ర పరంగానే కాక వైద్యరంగం, యోగసాధన రంగం మొదలైన వివిధ రంగాలలో పలు ప్రయోగాలు, అధ్యయనాలు చేశారు. చరిత్రకు అందినంత వరకు ఈయన రసరత్నాకరం, కక్షపుట తంత్రం, ఆరోగ్యమంజరి, యోగసారం, యోగాష్టకం మొదలైన రచనలు రచించినట్లు తెలుస్తుంది.



రసాయనశాస్త్రం ఒక ప్రయోగాత్మక విజ్ఞానశాస్త్రం. ఈ శాస్త్ర ప్రయోగాల ద్వారానే భిన్న ధాతువుల నిర్మాణం లేదా వాటి మేళవింపు, తద్వారా ప్రయోజనకర సత్ఫలితాలు వెలువడుతాయని నాగార్జునుడు నిరూపించారు. ప్రకృతిలో సృష్టించిన మొక్కలు, తృణధాన్యాలు, మూలికలు మొదలైన వాటి ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ఔషధాల కల్పన సాధ్యపడుతుందని నాగార్జునుడు స్పష్టం చేశారు.

నాగార్జునుడు తన వైద్యశాస్త్ర గ్రంథంలో కూడా రస ధాతువులను చర్చించారు. ఓజస్సు, మనిషిలోని ప్రాణశక్తి, అస్వస్థతలు, దీర్ఘకాలిక వ్యాధుల వలన ఈ ఓజస్సు క్షీణ దశకు చేరుకుంటుంది. ఓజస్సును తిరిగి శక్తివంతంగా మార్చడానికి రసాయనాలే ప్రధాన పాత్ర పోషించగలవని నాగార్జునుడు వివరించారు.

శరీరంలో ఏడు రసధాతువుల (రసం, రక్తం, మాంసం, మేధస్సు, అస్థి, మజ్జ, శుక్లం) సారంగా ఓజస్సు రూపొందుతుంది. ఓజస్సును తిరిగి వృద్ధి చేయడానికి ముందుగా రసాయన చికిత్స చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధులను నియంత్రించడంలో చేసే నిర్లక్ష్యమే అసలు ఆరోగ్య సమస్యలని కూడా వ్యాఖ్యానించారు. యాంటీ ఆక్సిడెంటుగా పనిచేసే ఉసిరిని, అజీర్తి విరేచన సమస్యలను నిరోధించే మారేడును ప్రకృతి అందించే మరికొన్ని వన మూలికల విశిష్టతను గూర్చి ప్రబోధించారు. ప్రాచీన వైద్యశాస్త్ర గ్రంథమైన 'సుశ్రుతసంహిత'ను ఆధారంగా చేసుకొని 'ఉత్తరతంత్ర' అనే గ్రంథాన్ని కూడా రాశారు.

కంటిశాస్త్ర చికిత్సా నిపుణులుగా, రసాయన శాస్త్రవేత్తగా, తత్త్వవేత్తగా, మహాయానశాఖ ప్రారంభకులుగా ఆచార్య నాగార్జునుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. అతని ఆచార్యపీఠం ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. రసవాద సిద్ధాంతాన్ని ప్రతిష్టించిన నాగార్జునుడు శస్త్రచికిత్సలు చేసినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇతని ప్రతిభాశక్తి చైనా, టిబెట్ దేశాల వరకు వ్యాపించింది. అమరావతి స్థూప ప్రాకార ప్రతిషకు ప్రారంభోత్సవం చేసింది నాగార్జునుడే! ఈనాటికీ ఆధునిక శాస్త్రవేత్తలకు నాగార్జునుడు మార్గదర్శి అనడంలో సందేహం లేదు.



6th_Telugu_Reader.indd 90 7/22/2020 12:44:07 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పర్వతం | = | కొండ | అపారం | = | ఎక్కువ |
| నామకరణం | = | పేరుపెట్టడం | పరాజయం | = | ఓటమి |
| మేధస్సు | = | బుద్ధి | బిల్వ | = | మారేడు |
| సింహాళం | = | శ్రీలంక | వృక్షాలు | = | చెట్లు |

## ప్రకృతి – వికృతి

1. ఆర్య – అయ్య
2. విజ్ఞానం – విన్నాణం
3. శక్తి – సత్తి
4. పీఠం – పీటం

## వ్యతిరేక పదాలు

1. విజ్ఞానం × అజ్ఞానం
2. ప్రయోజనం × అప్రయోజనం
3. కష్టం × సుఖం

## కింది పదాలను కలిపి రాయండి

1. నాగ + అర్జునుడు = ______________________
2. అపర + అమృతం = ______________________
3. వేద + అంగాలు = ______________________
4. విద్య + ఆలయం = ______________________

## పర్యాయ పదాలు

1. పర్వతం – కొండ, నగం, శైలం
2. వృక్షం – చెట్టు, మాను, తరువు



www.Padasalai.Net

6th_Telugu_Reader.indd 91 7/22/2020 12:44:07 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. బంగారం – కనకం, పసిడి, పుత్తడి
4. పరాజయం – ఓటమి, అపజయం, భంగం
5. అడవి – విపినం, కాననం, వనం

## ప్రశ్నలు

1. నాగార్జునుడు ఎక్కడ జన్మించారు?
2. 'నాగార్జున కొండ' అనే నామకరణం ఎలా జరిగింది?
3. నాగార్జునుని రచనలను రాయండి?
4. నాగార్జునుడు ఏయే రంగాలలో పరిశోధన చేశారు?
5. నాగార్జునునికి ప్రపంచ ఖ్యాతి ఎలా ఏర్పడింది?

## కింది ఖాళీలను పూరించండి

1. నాగార్జునుడు __________ మతాన్ని స్వీకరించారు.
2. పాదరసం వాడకాన్ని తొలిసారిగా __________ ప్రయోగించెను.
3. నాగార్జునుడు తన ప్రయోగ ఫలితాలను __________ గ్రంథంలో వివరించారు.

## విద్యార్థులకు సూచన

1. భారతీయ విజ్ఞాన శాస్త్రజ్ఞులు కనిపెట్టిన ప్రయోగవిధానాలు, సాధనాలు తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానం పెంపొందించండి.

## ప్రణాళికా పని

ఎటు వైపు నుండి చదివినా ఒకే అర్థం వచ్చే మూడక్షరాల పదాలు వీలైనన్ని రాయండి.

ఉదా॥

| | | |
|---|---|---|
| కిటికి | పులుపు | నటన |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 92 7/22/2020 12:44:07 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 8

## 8.3 శ్రవణకుమారుడు



పెద్దలపట్ల వినయ విధేయతలను, గౌరవ మర్యాదలను కలిగి ఉండడమనేది మన సంస్కృతిలో ఒక భాగం. వీటికి సంబంధించిన కథలెన్నో మన పురాణాల్లో, కావ్యాల్లో పేర్కొనబడ్డాయి.

ప్రస్తుత పాఠ్యభాగంలో అంధులైన తల్లిదండ్రులను దైవంగా భావించి కావడిలో కూర్చోపెట్టుకొని పుణ్యక్షేత్రాలన్నీ తిప్పిన శ్రవణకుమారుని కథను తెలుసుకుందాం.

కళ్ళులేని తన తల్లిదండ్రులపై శ్రవణకుమారునికి అమితమైన ప్రేమ కలదు. వారు అసలు గుడ్డివారన్న సంగతే మరచిపోయే విధంగా శ్రవణుడు వారికి శుశ్రూషలు చేస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆ వృద్ధ తల్లిదండ్రులకు తానే తల్లినై, తండ్రినై చాలా జాగ్రత్తగా చూసుకునేవాడు.

శ్రవణకుమారుని తల్లిదండ్రులు తమకు కళ్ళు రావాలని, తమ బిడ్డను తనివి తీరా చూసుకోవాలని ఎల్లప్పుడు దేవున్ని ప్రార్థిస్తూ ఉండేవారు. వారి బాధను శ్రవణుడు చూడలేక దేవుని విగ్రహం ముందు నిలబడి, "అయ్యో! దేవుడా! నా తల్లిదండ్రులకు చూపు రావడానికి దారేలేదా? వారిని ఎందుకలా బాధపెడుతున్నావు? వారి బాధను నేను చూడలేక ఉన్నాను" అని ప్రాధేయపడ్డాడు.

అప్పుడు అశరీరవాణి శ్రవణుని ఉద్దేశించి ఈ విధంగా పలికింది. "ఓ శ్రవణకుమారా! నీ తల్లిదండ్రులకు చూపు రావాలంటే వారిని సర్వ పుణ్యక్షేత్రాలకు తీసుకువెళ్ళు. పుణ్యక్షేత్రాలను దర్శించడం వల్ల వారి పాపాలన్నీ తొలగిపోయి, వారికి చూపు తిరిగి లభిస్తుంది" అని చెప్పి అదృశ్యమైంది.



6th_Telugu_Reader.indd 93 7/22/2020 12:44:07 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



ఇది ఎలా సాధ్యమౌతుందని శ్రవణుడు బాధపడుతూ ఉంటే అతనికి ఒక ఆలోచన కలిగింది. వెదురుతో చేసిన కావడిలో తల్లిదండ్రులను కూర్చోబెట్టి పుణ్యక్షేత్ర దర్శనం చేయించాలని సిద్ధమైనాడు. తన భుజాలపై కావడిని మోస్తూ తల్లిదండ్రులకు పుణ్యక్షేత్రాలను చూపించసాగాడు.

అప్పుడు శ్రవణుని తల్లిదండ్రులు తాము తమ కుమారునికి కష్టాన్ని కలిగిస్తున్నామని ఎంతగానో బాధపడ్డారు. అందుకు శ్రవణుడు "మీరు ఏ మాత్రం బాధపడాల్సిన అవసరం లేదు, మీ ఆశీర్వాదమే నాకు కొండంత బలం" అని తల్లిదండ్రులను ఓదార్చాడు.

తల్లిదండ్రులతో ప్రయాణమైన శ్రవణుని సుదీర్ఘ ప్రయాణం ఇలా మొదలైంది. ముళ్ళ బాటలలోను, దట్టమైన అడవులలోను, రాళ్ళూరప్పల్లోను నడవడం వలన సున్నితమైన అతని పాదాలు రక్తసిక్తమై ఎంతో బాధను కలిగించాయి. శ్రవణుడు వాటిని లెక్కచేయక తన ప్రయాణాన్ని కొనసాగించాడు.

కొన్ని నెలలు గడిచాక పుణ్యక్షేత్రాలు దర్శించే కార్యక్రమం చివరకు చేరుకుంది. సరయూ నది దగ్గర ఉన్న దండకారణ్యానికి చేరుకున్నాడు శ్రవణకుమారుడు. సరయూ నదిని దర్శించి నీటిని స్పర్శిస్తే వారి పుణ్యక్షేత్రయాత్ర పూర్తవుతుంది. అందువలన శ్రవణకుమారున్ని సరయూ నది దగ్గరికి తీసుకుపొమ్మన్నాడు తండ్రి.

రాత్రి సమయం కావస్తుండడంతో శ్రవణుని తల్లి వద్దని వారించింది. కాని శ్రవణుడు తండ్రి కోరికను కాదనక వారిని ఆ నది దగ్గరకు తీసుకువెళ్ళాడు. అక్కడ ఒక చోట వారిద్దరిని కూర్చుండబెట్టి కుండలో నీరు తేవడానికి నదికి వెళ్ళాడు.

అదే సమయంలో అయోధ్యను పరిపాలిస్తున్న దశరథ మహారాజు వేట కోసం పొదల చాటున పొంచియున్నాడు. ఈ విషయం తెలియక శ్రవణకుమారుడు నదిలో నీటిని ముంచుతున్నాడు. ఆ శబ్దానికి దశరథుడు ఏదో ఒక జంతువు వచ్చి నీరు తాగుతుందని భ్రమించి బాణాన్ని విడిచాడు. అంతే ఆ బాణం నేరుగా శ్రవణుని గుండెలో గుచ్చుకుంది. వెంటనే శ్రవణుడు బాధతో అరుస్తూ నేలపై ఒరిగాడు.



ఆ శబ్దాన్ని విని దశరథుడు వాయువేగంతో అక్కడికి వచ్చి చూశాడు. తాను అయోధ్యాదేశాధీశుడని శ్రవణుని దగ్గర చెప్పాడు. శ్రవణుడు తాను తల్లిదండ్రుల కంటి చూపు కోసమై పుణ్యక్షేత్రాలు తిరుగుతున్నానని చివరగా సరయూ నదికి వచ్చానని వారి కోసమే నీరు తీసుకెళ్తున్నానని చెప్పాడు. తన తల్లిదండ్రులకు ఆ నీటిని ఇమ్మని చెప్పి ప్రాణం వదిలాడు.



6th_Telugu_Reader.indd 94 7/22/2020 12:44:08 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దశరథ మహారాజు ఆ నీటిని తీసుకెళ్ళి శ్రవణుని తల్లిదండ్రుల చేతిలో పెట్టాడు. ఆ చేతి స్పర్శను తెలుసుకున్న శ్రవణుని తల్లిదండ్రులు వచ్చింది తమ కొడుకు కాదని తెలుసుకొని "ఎవరు నీవు"? అని దశరథుని ప్రశ్నించారు. అందుకు దశరథుడు తనను పరిచయం చేసుకొని జరిగినదంతా చెప్పాడు. దాంతో ఆ వృద్ధ దంపతులు తీవ్ర మనోవేదనకు గురైయ్యారు. చివరగా దశరథుని శపించి, తమ ప్రాణాలు వదిలారు.

ఈ విధంగా శ్రవణకుమారుడు తన శరీరంలో ప్రాణం ఉన్నంత వరకు తల్లిదండ్రులకు శుశ్రూషలు చేసి తరించాడు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. శ్రవణకుమారుడు ఏ విధంగా తల్లిదండ్రులకు శుశ్రూషలు చేశాడు?
2. శ్రవణకుమారుడు తల్లిదండ్రులను పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్ళడానికి కారణమేమి?
3. శ్రవణుడు ఏవిధంగా మరణించాడు?

### ప్రణాళికా పని

**నీతిని చెప్పే కథలు లేదా చిత్రాలను సేకరించి ప్రదర్శించండి.**

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 95 7/22/2020 12:44:08 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 8

వ్యాకరణం

# 8.4 సంస్కృత సంధులు

## 1. సవర్ణదీర్ఘసంధి

**సూత్రం:- అ,ఇ,ఉ,ఋ** లకు అవే అచ్చులు పరమగునప్పుడు వాని దీర్ఘం ఏకాదేశమగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | రామ | + | ఆలయం | = | రామాలయం |
| | ముని | + | ఇంద్రుడు | = | మునీంద్రుడు |
| | భాను | + | ఉదయం | = | భానూదయం |
| | పితృ | + | ఋణం | = | పితౄణం |

**అ, ఇ, ఉ, ఋ** లను సవర్ణాలని అంటారు.

## 2. గుణ సంధి

**సూత్రం:- 'అ'**కారమునకు **ఇ,ఉ,ఋ** లు పరమగునప్పుడు వరుసగా **ఏ,ఓ,అర్** లు ఏకాదేశమగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | లోక | + | ఉత్తరుడు | = | లోకోత్తరుడు |
| | ధన | + | ఈశుడు | = | ధనేశుడు |
| | సప్త | + | ఋషి | = | సప్తర్షి |

**ఏ,ఓ,అర్** లను గుణాలని అంటారు.

## 3. వృద్ధి సంధి

**సూత్రం:- 'అ'** కారమునకు **ఏ,ఐ** లు పరమైతే **'ఐ'**కారం, **ఓ,ఔ** లు పరమైతే **'ఔ'** కారం ఆదేశంగా వచ్చును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | ఏక | + | ఏక | = | ఏకైక |
| | లోక | + | ఐక్యం | = | లోకైక్యం |
| | దివ్య | + | ఔషధం | = | దివ్యౌషధం |

**ఐ, ఔ** లను వృద్ధులని అంటారు.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 96 7/22/2020 12:44:08 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రణాళికా పని

1. కింది పదాలను విడదీసి సంధి పేర్లను గుర్తించండి.

| పదం | విడదీయబడిన పదం | సంధి పేరు |
|---|---|---|
| రామాలయం | రామ + ఆలయం | సవర్ణదీర్ఘసంధి |
| ప్రధానోపాధ్యాయుడు | | |
| కవీంద్రుడు | | |
| గజేంద్రుడు | | |
| స్వాతంత్ర్యోద్యమం | | |
| విద్యార్థి | | |
| దేశైక్యత | | |
| భోగైకం | | |
| దేవాలయం | | |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 9

పద్యభాగం

# 9.1 హరిశ్చంద్రుడు


– గౌరన

## అభ్యసన లక్ష్యాలు

- ముల్లోకాలలో అసత్యమాడని వారి ఉత్తమ లక్షణాలను తెలుసుకుందాం.
- "ఆడిన మాట తప్పనివారిని" గూర్చి తెలుసుకుందాం.




## కవి పరిచయం



ద్విపదకు పునర్జీవం పోసిన గౌరన 15వ శతాబ్దికి చెందినవారు. ఈయన నల్గొండ ప్రాంతానికి చెందినవారు. హరిశ్చంద్రోపాఖ్యానం, నవనాథ చరిత్రతో పాటు సంస్కృతంలో 'లక్షణ దీపిక' అనే గ్రంథాన్ని రచించారు. ఈయనకు 'సరస సాహిత్య విచక్షణుడు' అనే బిరుదు కలదు. ఈయన శైలి మనోహరమైంది. సామెతలు, జాతీయాలతో కవిత్వం అలరారుతుంది. అచ్చ తెలుగు పలుకుబళ్ళు అతని కవిత్వం నిండా రసగుళికల్లా కనిపిస్తాయి. పదప్రయోగాలలో నైపుణ్యం అడుగడుగునా కనబడుతుంది.

ప్రస్తుత పాఠ్యభాగం 'గౌరన' రచించిన **'హరిశ్చంద్రోపాఖ్యానం'** లోనిది.




దేవేంద్రుడు తన కొలువు కూటంలో త్రికాలజ్ఞులైన మునీశ్వరులను ముల్లోకాలలో అసత్యమాడని వారు ఎవరైనా ఉన్నారా అని అడిగాడు. ఆ సభలోని వారెవ్వరూ సమాధానం ఇవ్వలేదు. అప్పుడు బ్రహ్మర్షి వశిష్ఠుడు అసత్యమాడని హరిశ్చంద్రుడనే మహారాజు భూలోకంలో ఉన్నాడని చెబుతూ అతని గుణగణాల గురించి కీర్తించు సందర్భంలోనిది ప్రస్తుత పాఠ్యభాగం.

నిరుపమ విజ్ఞాననిధి వశిష్ఠుండు
పురుహూతు తోడ నద్భుతముగాఁ బలికె
వినుము సురేంద్ర యీ విశ్వంబునందు
వినుతి కెక్కిన మహావిక్రమోన్నతుఁడు
తనరు షోడశమహాదాన వినోది

### ఆలోచించండి – చెప్పండి

- హరిశ్చంద్రుడు ఎన్ని రకాల దానాలను చేశాడు?
- సూర్యవంశస్థుడైన త్రిశంకుడు ఎవరు?




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వినయభూషణుఁడు వివేకసంపన్నుఁ
డతుల సత్కీర్తి మహాభాగ్యశాలి
వితత ధనుర్వేద విద్యాధికుండు
కరుణాపయోనిధి గాంభీర్యఘనుఁడు

దురితదూరుఁడు బుధస్తోత్రపాత్రుండు
సర్వ శాస్త్రార్థ విచారకోవిదుఁడు
గర్వితరిపుగజ కంఠీరవుండు
వరుస నార్వురు చక్రవర్తులలోనఁ
దరమిడి మున్నెన్నఁదగు చక్రవర్తి
నిత్యప్రసన్నుండు నీతిపాలకుఁడు
సత్యసంధుండు త్రిశంకు నందనుఁడు
నిరుపమ విజ్ఞాననిధి భానువంశ
శరధిచంద్రుఁడు హరిశ్చంద్రుఁడా రాజు
పోఁడిమి మదిఁ దలపోసి చూచినను
వాఁడెపో బొంకనివాఁడు దేవేంద్ర



అల రెండువేల జిహ్వల వానికైనఁ
గొలఁదె హరిశ్చంద్రు గుణములు వొగడఁ
దను వెల్ల సత్యంబు తలఁపెల్లఁ గరుణ
పను లెల్ల ధర్మంబు పలుకెల్లఁ బ్రియము
బొంకు నాలుకకుఁ జేర్పుట కాని వావి.



యింక నన్నియుఁ జెప్ప నేమి కారణము
వారిజ గర్భుని వ్రాఁత దప్పినను
వారిజాప్తుఁడు దూర్పువంకఁ గ్రుంకినను
మేరువు గ్రుంగిన మిన్ను వ్రాలినను
ధారుణీచక్రంబు తలక్రిందు వడిన
వారిధు లింకిన వజ్రాయుధంబు
ధార దప్పిన మాటతప్పఁడా రాజు.



6th_Telugu_Reader.indd 99 7/22/2020 12:44:09 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## భావాలు

సాటిలేని విజ్ఞాన ఖనియైన వశిష్ఠుడు ఇంద్రుడితో ఇలా అన్నాడు. ఓ దేవేంద్రా! ఈ ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మహా పరాక్రమవంతుడు హరిశ్చంద్రుడు. ఇతడు పదహారు రకాల దానాలు చేస్తూ ఆనందిస్తాడు. వినయమే అలంకారంగా కలవాడు. వివేకమే సంపదగా కలవాడు. మంచి కీర్తి వైభవాలు కలవాడు. ధనుర్వేద విద్యలో ఆరితేరినవాడు. మేఘంలా గంభీరమైనవాడు. దయకు సముద్రుని వంటివాడు, పుణ్యాత్ముడు.

పండితులచే ప్రశంసలు పొందువాడు. సర్వశాస్త్రాలసారం తెలిసినవాడు. గర్వించిన శత్రురాజులనే ఏనుగుల పాలిట సింహం వంటివాడు. షట్చక్రవర్తులలో ఒకడు. నిత్యప్రసన్నుడు. నీతివంతమైన పాలన చేసేవాడు. సత్యం తప్పనివాడు. మహాజ్ఞాని, సత్యవాక్పరిపాలకుడు. సూర్యవంశస్థుడైన త్రిశంకుని కుమారుడు, సాటిలేని విజ్ఞానం కలవాడు. సూర్యవంశమనే సముద్రానికి చంద్రుని వంటివాడు. ఆడిన మాట తప్పనివాడు.

ఓ దేవేంద్రా! రెండువేల నాలుకలు గల ఆదిశేషునికైనా ఈ హరిశ్చంద్రుని గుణగణాలను కీర్తించడం సాధ్యం కాదు. అతను సత్యస్వరూపుడు. అతని ఆలోచనలు కరుణతో నిండి ఉంటాయి. హరిశ్చంద్రుడు ధర్మతత్పరుడు. ఆయన ప్రియంగా మాట్లాడతాడు. అబద్ధమనేది ఆయనకు తెలియదు.

ఇన్ని మాటలు చెప్పడం ఎందుకు? బ్రహ్మరాత తప్పినా, సూర్యుడు తూర్పున అస్తమించినా, మేరుపర్వతం భూమిలో కుంగినా, ఆకాశం ఊడి కిందపడినా, భూలోకం తలకిందులైనా, సముద్రాలు ఇంకిపోయినా, వజ్రాయుధం పదును తగ్గినా హరిశ్చంద్ర మహారాజు మాత్రం ఆడినమాట తప్పడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| కంఠీరవం | = | సింహం | నందనుడు | = | కుమారుడు |
| భానుడు | = | సూర్యుడు | శరధి | = | సముద్రం |
| విశ్వం | = | ప్రపంచం | కోవిదుడు | = | పండితుడు |
| వివేకం | = | బుద్ధి | బొంకు | = | అబద్ధం |
| కడలి | = | సముద్రం | కీర్తి | = | యశస్సు |

### ప్రకృతి - వికృతి

1. శాస్త్రం - చట్టం
2. ధర్మం - దమ్మం
3. విద్య - విద్దె



6th_Telugu_Reader.indd 100 7/22/2020 12:44:09 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పర్యాయ పదాలు

1. చంద్రుడు - శశాంకుడు, నిశాకరుడు, రేరాజు
2. మిన్ను - ఆకాశం, గగనం, నింగి
3. సత్యం - నిక్కం, నిజం, వాస్తవం

## కింది పదాలను కలిపి రాయండి

1. దేవ + ఇంద్ర = ______
2. విద్య + అధికుడు = ______
3. పలుకు + ఎల్ల = ______
4. సుర + ఇంద్ర = ______

## ఖాళీలను పూరించండి

1. అడవికి ______ రాజు
2. త్రిశంకు ______ హరిశ్చంద్రుడు
3. ఆంజనేయుడు ______ దాటాడు
4. దేవతలకు రాజు ______

## వ్యతిరేక పదాలను రాయండి

1. అబద్ధం × ______
2. వినయం × ______
3. సత్యం × ______
4. నీతిమంతుడు × ______

## ప్రశ్నలు

1. హరిశ్చంద్రుని గొప్పతనాన్ని వశిష్ఠుడు ఎవరితో చెప్పాడు? ఎందుకు చెప్పాడు?
2. హరిశ్చంద్రుని గుణగణాలను కవి ఏ విధంగా వర్ణించారు?



6th_Telugu_Reader.indd 101 7/22/2020 12:44:10 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. బలిచక్రవర్తి, శిబిచక్రవర్తి గొప్పదనాన్ని చదవండి.
2. దానశీలురుగా పేరు పొందిన మరికొందరిని తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ద్విపద ఛందస్సు గాన యోగ్యమైందని చెప్పండి.
2. సత్యవాక్కు పరిపాలన గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయండి.

## ప్రణాళికా పని

**పదజాలం**

కింది పట్టికను పరిశీలించండి. ఇందులో హరిశ్చంద్రుని గుణగణాలకు సంబంధించిన పదాలున్నాయి. అయితే ఒక్కొక్క పదం రెండుగా విడిపోయింది. వాటిని కలిపిరాయండి. ఆ పదాల ఆధారంగా సొంత వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| నీతి | శాలి | గుణ | కరుణా |
| నిధి | విజ్ఞాన | మంతుడు | దాన |
| భాగ్య | సత్య | హరిశ్చంద్రుడు | శీలుడు |
| పయోనిధి | వివేక | వినయ | సంపన్నుడు |

**ఉదా॥**

1. వివేక సంపన్నుడు – వివేక సంపన్నుడైన గ్రామీణ అధికారి వల్ల గ్రామానికి మేలు జరుగుతుంది.

2. ..........

3. ..........

4. ..........

5. ..........

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 102 7/22/2020 12:44:10 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 9

# 9.2 శ్రీలాల్ బహద్దూర్ శాస్త్రి

(సంభాషణ)



## అభ్యసన లక్ష్యాలు

- నిస్వార్థంతో దేశానికి సేవచేసిన రాజకీయ నాయకులను తెలుసుకుందాం.
- ప్రస్తుత కాల పరిస్థితుల్లో నిజాయితీగల నాయకుల అవసరాన్ని తెలుసుకుందాం.

## ముందుమాట

భారతదేశాన్ని ఎందరో గొప్ప నాయకులు పరిపాలించారు. కాని కొందరు మాత్రమే ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాంటి వారిలో నీతి, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్థాలకు మారుపేరుగా అందరిచేత ప్రశంసింపబడిన శ్రీలాల్ బహద్దూర్ శాస్త్రి గురించి ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం.

ఉపాధ్యాయుడు : పిల్లలూ... ఈ రోజు మన దేశనాయకులను గూర్చి తెలుసుకొందామా? మీకు తెలిసిన కొందరు నాయకుల పేర్లను చెప్పండి.

విద్యార్థులు : గాంధీ, నెహ్రూ, వల్లభభాయ్ పటేల్, అంబేద్కర్, రాజాజీ, కామరాజర్, ఇందిరాగాంధీ, అణ్ణాదురై, ......

ఉపాధ్యాయుడు : సరే.. సరే.. బాగా చెప్పారు. రమ్యా! మన దేశానికి ప్రధానిగా పనిచేసినవారి పేర్లు చెప్పు చూద్దాం.



6th_Telugu_Reader.indd 103 7/22/2020 12:44:11 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

రమ్య : ఆ... చెబుతాను సార్! జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, చంద్రశేఖర్, పి.వి.నరసింహారావు, మన్మోహన్‌సింగ్, ప్రస్తుతం నరేంద్ర మోడి సార్.

ఉపాధ్యాయుడు : చాలా బాగా చెప్పావు రమ్యా! ఇప్పుడు కృష్ణా! మన దేశ రెండవ ప్రధాని ఎవరో చెప్పగలవా?

కృష్ణ : లాల్ బహదూర్ శాస్త్రి గారు అనుకుంటాను సార్.

ఉపాధ్యాయుడు : అనుకోవడం కాదు. సరిగ్గానే చెప్పావు కృష్ణా! ఈ రోజు మనం 'శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి' గారి గురించి వివరంగా తెలుసుకుందామా!

విద్యార్థులు : సరే సార్...! లాల్ బహదూర్ శాస్త్రి గారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో చెప్పండి మాష్టారూ!

ఉపాధ్యాయుడు : లాల్ బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2 న వారణాసిలోని రాంనగర్‌లో జన్మించారు. తండ్రి శారదాప్రసాద్ శ్రీవాస్తవ, తల్లి రాందులారీ దేవి. శాస్త్రికి ఏడాది వయస్సు ఉన్నప్పుడే అతని తండ్రి మరణించగా తాతయ్య ఇంట పెరిగారు.

విద్యార్థులు : పాపం శాస్త్రిగారు చిన్నప్పుడే తండ్రిని పోగొట్టుకున్నారా? అయితే వారి బాల్యం ఎలా గడిచింది మాష్టారూ?

ఉపాధ్యాయుడు : శాస్త్రికి 6 సంవత్సరాలు ఉన్నప్పుడు ఒక సంఘటన జరిగింది. అతడు ఒక రోజు పిల్లలతో కలిసి ఒక తోటలో పువ్వులు దొంగిలించడానికి వెళ్ళాడు. తోటమాలి అది కనిపెట్టగా పిల్లలందరూ పారిపోయారు. శాస్త్రి మాత్రం దొరకగా, అతనిని పట్టుకొని కసితీరా కొట్టాడు. " నేను తండ్రి లేని వాడిని, నన్నిలా కొట్టడం న్యాయం కాదు" అని లాల్ బహదూర్ శాస్త్రి కన్నీరు కారుస్తూ చెప్పగా, "తండ్రి లేకపోతే నీవు మరింత జాగ్రత్తగా ఉండాలి కదా!" అన్నాడు తోటమాలి. ఆ మాటలనే పదే పదే గుణించుకొని " అవును! నాకు తండ్రి లేదు కాబట్టి మిగిలిన పిల్లలందరికంటే నేను బుద్ధిమంతుడుగా ఉండాలి" అని ప్రతిజ్ఞ చేసుకొని తన జీవితంలో దాన్ని అక్షరాలా పాటించి తన తోటి పిల్లలే కాదు, తన తోటి నాయకులకంటే కూడా బుద్ధిమంతుడని పేరు తెచ్చుకున్నారు.

శంకర్ : మాష్టారూ! లాల్‌బహదూర్‌శాస్త్రి గారి గురించి చెబుతుంటే ఇంకా తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది . వారిని గురించి మరిన్ని విషయాలు చెప్పండి మాష్టారూ....

ఉపాధ్యాయుడు : అయితే వినండి. గాంధీజీ కంటే శాస్త్రి 35 సంవత్సరాలు చిన్నవారు. కాని ఇద్దరి జన్మదినం ఒకేరోజే. గాంధీజీ పుట్టిన రోజే తన పుట్టినరోజు కూడా రావడం శాస్త్రిగారికి బాధాకరంగా ఉండేది. "అంతటి మహానుభావునికి నాకు పోలిక ఏమిటి?" అనేవారు. ఇలా అనడంలోనే శాస్త్రిగారి వినయం తెలుస్తోంది.

శశిరేఖ : ఎంత వినయవంతులో శాస్త్రిగారు.... మాష్టారు.

ఉపాధ్యాయుడు : అవును. స్వార్థం అనేది కలలో కూడా ఎరుగని వ్యక్తి. "శక్తి కొద్దీ పనిచేసి, అవసరం కొద్దీ ప్రతిఫలం తీసుకోవాలనే" సిద్ధాంతం ఆయనది. అందుకే ఆస్తులను కొని దానిని వెనకవేసుకోవడం అంటే ఆయనకు గిట్టదు. అందుకే తన వివాహ సమయంలో మామగారు కట్నం ఎంత కావాలని అడిగితే తనకు ఒక చర్ఖా (రాట్నం) మాత్రమే చాలునని శాస్త్రి




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చెప్పారు. అతని నిస్వార్థ త్యాగానికి నిదర్శనం ఇంత కంటే ఏమి కావాలి చెప్పండి.

శశిరేఖ : ఆహా! అంత గొప్పవారా శాస్త్రిగారు! ...మాష్టారు

ఉపాధ్యాయుడు : అవును నేను చెప్పింది కొంచమే, ఇంకా చెబుతాను వినండి ఎంతో ఆసక్తిగా ఉంటుంది. భోగ విలాసాలంటే లాల్ బహదూర్‌కు గిట్టదు. నిరాడంబర జీవనాన్ని కోరుకునేవారు. ఒకసారి యు.పీ. మంత్రి కాగానే ఆయన ఇంటికి కొందరు పనివారు వచ్చి ఎయిర్ కండిషన్ని అమర్చారు. ఆ సమయంలో శాస్త్రి ఇంటి దగ్గర లేరు. ఇంటిలోని వారు అందరూ ఆనందపడుతున్నారు. శాస్త్రిగారు జరిగింది తెలుసుకొని బాధపడ్డారు. "మంత్రి పదవి ఉండవచ్చు, ఊడిపోవచ్చు, మనం కష్టపడడానికి అలవాటు పడాలి. ఒకసారి సుఖానికి అలవాటు పడితే తిరిగి కష్టపడలేము" అని బహదూర్ ఆ ఎయిర్ కండిషన్ యంత్రాలను తీసివేయించారు.

రమ్య : ఆయన ఎంత నిస్వార్థపరుడో ఈ సంఘటన ద్వారా తెలుసుకున్నాం సార్. అలాగే వారి నీతి, నిజాయితీలను గురించి చెప్పండి సార్.

ఉపాధ్యాయుడు : అలాగేనమ్మా! వినండి ... శాస్త్రిగారి పట్టుదల, ఆత్మగౌరవం, కర్తవ్యం ఎవరికైనా ఆదర్శప్రాయమైనవే. ఆయన జైలులో ఉన్నప్పుడు అతని కుమార్తెకు జబ్బు చేసింది. కుమార్తెను చూడటానికి పెరోలులో వెళ్ళాలని జైలర్ని అనుమతి కోరారు. పెరోల్లో ఉన్నప్పుడు ఎటువంటి కాంగ్రెస్ కార్యకలాపాల్లోను పాల్గొనని ఉత్తరం రాసిస్తేనే అనుమతిస్తానని జైలర్ చెప్పాడు. ఆ సమయంలో జబ్బుతో బాధపడుతున్న కుమార్తెను చూడకుండా ఉండడానికైనా ఒప్పుకున్నారు గాని జైలర్ కోరిన విధంగా రాసివ్వడానికి మాత్రం ఆయన ఒప్పుకోలేదు. శాస్త్రిగారి నిజాయితీని గుర్తించిన జైలర్ ఆయన రాసివ్వకుండానే పెరోలుపై వెళ్ళడానికి అంగీకరించారు. దురదృష్టవశాత్తు, శాస్త్రి గారు ఇంటికి చేరుకునే రోజునే కుమార్తె మరణించింది. ఆమెకు అంత్యక్రియలు నిర్వర్తించి మిగిలిన పెరోలును ఉపయోగించుకోకుండానే ఆయన తిరిగి జైలుకు వెళ్ళారు.

విద్యార్థులు : అయ్యో! పాపం! ఇంత దుర్భర పరిస్థితికి గురయ్యారా శాస్త్రి గారు. ఇలాంటి గొప్ప నాయకుడు మరొకరు మనకు దొరకడం కష్టం కదా మాష్టారూ!

ఉపాధ్యాయుడు : అవును ఆయన దేశం కోసం జన్మించారు. దేశ సేవలోనే జీవించారు. దేశం కోసమే మరణించారు. మరణించే సమయానికి ఆయనకు బ్యాంక్ ఖాతా (అకౌంట్) కూడా లేదు. కుమారునికి మంచి ఉద్యోగమైనా ఇప్పించుకోలేదు. ఎంతటి నిస్వార్థపరుడు. ఏ దేశానికైనా ఇలాంటి ప్రధాని మరొకసారి లభిస్తారా? ఆదర్శప్రాయుడైన మంత్రి, ప్రధాని, మానవుడు మన లాల్ బహదూర్. ఈయన 1966 జనవరి 11న మరణించారు.

విద్యార్థులు : ఇంత గొప్ప నాయకుడిని గురించి తెలుసుకోవడం మా అదృష్టం మాష్టారూ!

ఉపాధ్యాయుడు : అవును నిజమే పిల్లలూ! మీరు కూడా నీతి నిజాయితీతో దేశానికి సేవచేసి మంచి పేరు సంపాదించుకోవాలి.

విద్యార్థులు : అలాగే సార్! తప్పకుండా మీరు చెప్పినట్లు చేస్తాం సార్.



6th_Telugu_Reader.indd 105 7/22/2020 12:44:11 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపాధ్యాయుడు : పిల్లలూ! లాల్ బహద్దూర్ శాస్త్రి గురించి ఇంటి దగ్గర బాగా చదువుకొని రండి.

విద్యార్థులు : అలాగే చదువుకొని వస్తాం. ధన్యవాదాలు సార్.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్వాగతం | = | పిలుపు | పుత్రుడు | = | కుమారుడు |
| తోటమాలి | = | వనమాలి | బుద్ధిమంతుడు | = | తెలివైనవాడు |
| విపరీతంగా | = | ఎక్కువగా | దారిద్ర్యం | = | పేదరికం |

### ప్రకృతి - వికృతి

1. గౌరవం – గారవం
2. కుమారుడు – కొమరుడు
3. ఆసక్తి – ఆసత్తి

### పర్యాయ పదాలు

1. జైలు – కారాగారం, బందీఖానా, చెరసాల
2. పుత్రుడు – కొడుకు, సుతుడు, తనయుడు
3. నేర్పు – ప్రావీణ్యం, కౌశలం, సామర్థ్యం

### వ్యతిరేక పదాలు

1. నిస్వార్థం × స్వార్థం
2. సుఖం × దుఃఖం
3. ధైర్యం × అధైర్యం
4. మరణం × జననం

### కింది పదాలను విడదీసి రాయండి

1. దినోత్సవం = ____________ + ____________
2. ప్రత్యేకత = ____________ + ____________



6th_Telugu_Reader.indd 106 7/22/2020 12:44:11 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com
www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రశ్నలు

1. శాస్త్రిగారి పుట్టుపూర్వోత్తరాలను వివరించండి?
2. శాస్త్రిగారి జీవితంపై విశేష ప్రభావం చూపిన సంఘటనను రాయండి?
3. శాస్త్రిగారి నిరాడంబర జీవితాన్ని గురించి రాయండి?
4. శాస్త్రిగారి విశాల దృష్టిని రాయండి?

## కింది ఖాళీలను పూరించండి

1. లాల్ బహద్దూర్_______________ తేదిన జన్మించారు.
2. లాల్ బహద్దూర్ తల్లి _______________ , తండ్రి _______________ .
3. లాల్ బహద్దూర్ శాస్త్రి _______________ ప్రదేశానికి మంత్రి అయ్యారు.
4. శాస్త్రి జన్మదినం _______________ జయంతి.
5. శాస్త్రి _______________ సంవత్సరం మరణించారు.

## విద్యార్థులకు సూచన

1. దేశ నాయకుల బొమ్మలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. దేశనాయకుల జీవిత చరిత్రలను పిల్లలకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

కింది విషయాన్ని చదవండి. తప్పు, ఒప్పులను గుర్తించండి.

భారత జాతీయోద్యమ నాయకులలో బిపిన్ చంద్రపాల్ ఒకరు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న సైచెల్‌లో జన్మించారు. సహాయ నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం, అభ్యుదయం కోసం పాటుపడ్డారు. కవులను, పండితులను, తత్త్వవేత్తలను, ప్రవక్తలను, నాయకులను, సాధారణ ప్రజలందరినీ ఆహ్వానించారు. ఈ విధంగా దేశానికి సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క రంగాన్ని ఎంచుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

అ) బిపిన్ చంద్రపాల్ జాతీయోద్యమ నాయకుడు ( )
ఆ) బిపిన్ చంద్రపాల్ సహాయ నిరాకరణోద్యమానికి వ్యతిరేకి ( )
ఇ) బిపిన్ చంద్రపాల్ కవులను, పండితులను స్వాతంత్ర్యోద్యమంలోకి ఆహ్వానించారు ( )
ఈ) బిపిన్ చంద్రపాల్‌కు స్వాతంత్ర్యోద్యమ కాంక్ష ఎక్కువ ( )
ఉ) బిపిన్ చంద్రపాల్ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు ( )



6th_Telugu_Reader.indd 107 7/22/2020 12:44:11 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 9

# 9.3 పరోపకారం

నల్గొండ జిల్లాలో నీలగిరి అనే ఒక ఊరు కలదు. ఆ ఊరి వెనుక ఒక కొండ ఉంది. ఊరి దగ్గరలో ఒక చెరువు కలదు. ఆ చెరువు ఇంతకు ముందు ఎప్పుడూ నీటితో నిండి ఉండేది. రాను రాను ఆ చెరువు ఎండిపోయింది.

సుకన్యది ఆ ఊరే. సుకన్య చాలా తెలివికలది. మంచి పనిమంతురాలు. ఎంతో మంచి మనసుతో అందరికీ అవసరమైన పనులు చేసేది. సుకన్య అందరికి తలలో నాలుక వలె ఉండేది. అందుకే అందరూ ఇలాంటి కూతురుండాలి అని సుకన్యను చూసి అనుకునేవారు.

నీలగిరిలో తాగునీటి సమస్యలు ఎక్కువ. ఊరి జనానికి మంచి నీరు లేదు. చాలా దూరం నడిచి పొరుగూరు నుండి నీరు తెచ్చుకోవాలి. అంత దూరం పోలేక అందరూ బాధపడేవారు. ఎల్లప్పుడూ నీటి గురించి ఆలోచించేది సుకన్య. ఊరి చెరువు నిండా నీరు ఉంటే బాగుంటుందని సుకన్య భావించింది.

ఒక రోజు సుకన్య తన మిత్రులతో ఆడుకోవడానికి వెళ్ళింది. అందరూ కలిసి ఊరి దగ్గరలో ఉన్న కొండ మీదకు వెళ్ళారు. ఇది వరకు కొండ మీదున్న జలపాతం నుండి నీరు వచ్చేది. ఆ నీటితో ఊరి చెరువు నిండేది. కాని, ఈ మధ్య నీళ్ళు రావడం ఆగిపోయింది. జలపాతం మాయమయ్యింది. కారణం ఎవరికీ తెలియదు. ఎవరూ దాని గురించి ఆలోచించ లేదు. కాని సుకన్య మరచిపోలేకపోయింది. అందరూ కలసి కొండ పైకి చేరారు. కొండ అంతటా కలియ తిరిగారు. సుకన్యకు ఒక చోట ఒక కొండ చరియ కనిపించింది. దాని మీద ఒక బండరాయి ఉంది. బండరాయి కింద సందు కనపడింది. సుకన్య ఆ సందులో తొంగి చూసింది. సుకన్యకు సంతోషం కలిగింది. బండరాయి కింద జలపాతం కనిపించింది. బండరాయి అడ్డంగా ఉండటంతో ఆ జలపాతం ఎవరికి కనబడ లేదు.

సుకన్య ఆలోచించి, జలపాతాన్ని చూసి ఎంతో సంబరపడ్డది. ఆ బండరాయిని పడగొడితే జలపాతం కిందకు దూకుతుంది. నీలగిరికి నీటి కొరత తీరుతుంది. ఈ విధంగా అనుకుంటూ ఊరివైపు చూసింది. ఈ విషయం అందరితో పంచుకోవాలని అనుకొంటుంది. ఆ తొందరలో సుకన్య కాలు జారి ఒక భూతం చేతిలో పడింది. సుకన్య భయంగా చూసింది. వెంటనే సుకన్య లేచి పరుగులు తీసింది. ఆ భూతం ఎనిమిదడుగుల ఎత్తుతో, కండలు తిరిగిన శరీరంతో, భయంకరమైన కోరలు కలిగి చూడడానికి భయం కలిగించేటట్లు వికారంగా ఉంది.

"నా పేరు సుకన్య, కొండ కిందనే మా ఊరు. నన్ను ఏమీ చేయకు" అంది సుకన్య భయంగా. "అయితే సరే! ఈ బండరాయి కింది జలపాతం నాది. దీని సంగతి ఎవరికీ చెప్పకు. చెబితే చంపుతా" అంది భూతం. "సరే" అంది సుకన్య.

మనసులో ఒకటే ఆలోచన. నీటి సంగతి అందరికీ చెప్పాలి, చెపితే భూతం ఊరుకోదు, చంపుతుంది. కానీ ఊరి జనానికి నీటి కొరత. సుకన్య మనసు విలవిలలాడుతుంది. జనానికి బండరాయి కింద ఉన్న జలపాతం గురించి ఏవిధంగా చెప్పాలని ఆలోచించసాగింది. ఇంతలో ఒక రోజు సుకన్య ఇంటి ముందు ఒక ముసలామె పడిపోయింది. సుకన్య ముసలామెను లేపి మంచి నీరు తాగించింది. "నాకు నీరు తాగించి దాహం తీర్చి



6th_Telugu_Reader.indd 108 7/22/2020 12:44:11 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



కాపాడావు, మంచిగ బతుకు" అని సుకన్యను ముసలామె దీవించింది.

ముసలామె మాటలతో సుకన్య ఆలోచనలో పడింది. నా బతుకు కోసం భయం లేదు. జనానికి నీటి కోసమే నా బాధ. ఎలాగైనా నీటి సమస్య తొలగించాలి. ఇక లాభం లేదనుకొని అసలు భూతానికి ఎందుకు భయపడాలి. జలపాతం సంగతి అందరికీ చెపుతాను. నా ప్రాణం పోయినా బాధ లేదు. జనం సుఖంగా బతుకుతారు గదా! అని అనుకుంది సుకన్య.

మరుసటి రోజు సుకన్య ఊరి జనాన్ని అంతా పిలిచింది. జలపాతం సంగతి చెప్పి కొండ మీదకు తీసుకుపోయింది. అక్కడ బండరాయిని చూపెట్టింది. అందరూ కలసి బండరాయిని జరిపారు. నీటిధార పడటం మొదలైంది. జలపాతం కిందకు దూకింది. జనం ఆనందంతో గంతులేశారు.

జనం ఆనందం చూసి సుకన్య మురిసిపోయింది. ఇంతలో భూతం కనిపించింది. "జలపాతం సంగతి ఎందుకు చెప్పావు? చంపుతానన్నది మరిచిపోయావా?" అని కోపంగా అరిచింది భూతం. "మరిచిపోలేదు, కాని జనానికి తాగు నీరు లేదు, నేను చనిపోయినా సరే బాధ లేదు. జనం సుఖం కోసం ఈ సంగతి చెప్పా" అన్నది సుకన్య.

భూతం ఒక అడుగు ముందుకు వేసింది. సుకన్య భయంతో కళ్ళు మూసుకుంది. భూతం సుకన్య తల నిమిరింది. "ప్రజల మేలు కోసం సాహసం చేశావు. నీ మంచి తనం ముందు తలవంచుతున్నా. సుఖంగా బతుకు" అని చెప్పి దీవించి భూతం వెళ్ళిపోయింది. సుకన్య ఆనందంగా ఊర్లోకి ఉరికింది.

**నీతి:** మంచి మనసున్నవారు, కష్టపడి పనిచేసేవారు, పది మందికి మేలు చేయడానికి తన ప్రాణాన్ని కూడా లెక్క చేయరు. వారికి కీడు చేసే వ్యక్తులు కూడా చివరకు వారి ముందు తలవంచక తప్పదు.



6th_Telugu_Reader.indd 109 7/22/2020 12:44:12 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## ప్రశ్నలు

1. "నీలగిరి " ఊరిలోని ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గూర్చి తెలపండి.
2. ఆ ఊరి చెరువుకు దేని ఆధారంగా నీళ్ళు వచ్చేవి?
3. సుకన్య జలపాతాన్ని ఎలా తెలుసుకుంది?
4. భూతం సుకన్యను ఏ విధంగా భయపెట్టింది?
5. సుకన్య జలపాతం గూర్చి ప్రజలకు ఏ విధంగా చెప్పింది?
6. భూతం సుకన్యను ఏమని దీవించింది?
7. ఈ పాఠం ద్వారా నేర్చుకొన్న నీతిని తెల్పండి.

## ప్రణాళికా పని

**కింది కుండలీకరణంలో ఇచ్చిన పదాల సహాయంతో ఖాళీలను పూరించండి.**

(రాజ్యం, చూడు, ప్రజల్ని, తవ్వించు, ముక్తికి, సొమ్ము, కట్టించు, అనాధలకు, చెప్పాడు, అన్నం)

ఒకరోజు వశిష్ఠుడు "మహారాజా! నీ ........................ లో ఎక్కడా ఆకలిదప్పికలు లేకుండా ........................ సత్రాలు, చావడులు ........................ చెరువులు ........................ అడిగిన వారికి లేదనకుండా ........................ పెట్టు ఏ దానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్లుగా వారు అన్నదానం చేసేలా నీ ........................ ప్రోత్సహించు. రాజుల ........................ బీదసాదలకు, బడుగు జీవులకు, అన్నార్తులకు, ........................ అవిటి వారికి ఆదరవు కావాలి, అక్కరకు రావాలి. అదే ........................ మార్గం." అని శ్వేత రాజుకు ........................



6th_Telugu_Reader.indd 110 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

# విభాగం 9

# 9.4 తెలుగు సంధులు

## 1. అకార సంధి (అత్వ సంధి)

**సూత్రం :-** "అత్తునకు సంధి బహుళముగానగు".

(పదాంతంలో ఉన్న అకారానికి అచ్చు పరమైతే సంధి నాలుగు విధాలుగా జరుగుతుంది.)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉదా॥ | రామ | + | అయ్య | = | రామయ్య | (నిత్యం) |
| | కట | + | కట | = | కటకట | (నిషేధం) |
| | మేన | + | అల్లుడు | = | మేనల్లుడు, మేనయల్లుడు | (వైకల్పికం) |
| | ఒక | + | ఒక | = | ఒకానొక | (అన్యవిధం) |

## 2. ఇకార సంధి (ఇత్వ సంధి)

**సూత్రం :-** "ఏమ్యాదులందిత్తునకు సంధి వైకల్పికముగానగు".

(పదాంతంలో ఉన్న ఇకారానికి అచ్చు పరమైతే సంధి జరగవచ్చు, జరగకపోవచ్చు.)

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | ఏమి | + | అంటివి | = | ఏమంటివి, ఏమియంటివి |
| | మరి | + | ఏమి | = | మరేమి, మరియేమి |

## 3. ఉకార సంధి (ఉత్వ సంధి)

**సూత్రం :-** "ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధి నిత్యము".

(పదాంతంలో ఉన్న ఉకారానికి అచ్చు పరమైతే సంధి నిత్యంగా జరుగుతుంది.)

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | రాముడు | + | అతడు | = | రాముడతడు |
| | సోముడు | + | ఇతడు | = | సోముడితడు |
| | శివుడు | + | ఉన్నాడు | = | శివుడున్నాడు |

### ప్రణాళికా పని

**కింది పదాల ఆధారంగా అర్థవంతమైన వాక్యాలను రాయండి.**

| | | | |
|---|---|---|---|
| విద్య | మాతృదేశం | విదేశాలకు | ప్రారంభించారు |
| కొత్త | కోసం | వెళ్ళారు | తిరిగి |
| వచ్చారు | న్యాయవాదిగా | అంబేద్కర్ | జీవితం |

ఉదా॥ 1. అంబేద్కర్ న్యాయవాదిగా జీవితం ప్రారంభించారు.

2. ........................................

3. ........................................



6th_Telugu_Reader.indd 111 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# వ్యాసాలు

## నదులు - ప్రయోజనాలు

మన దేశం నదులకు ప్రసిద్ధి. భారతదేశాన్ని నదుల దేశం అని కూడా అంటారు. సాధారణంగా నదులు పర్వత ప్రాంతాలలో పుట్టి మైదానాలలో ప్రవహించి చివరకు సముద్రంలో కలిసిపోతాయి.

నదులు రెండు రకాలు: 1. వర్షాధార నదులు 2. జీవ నదులు

వర్షాధార నదులు వర్షం పడినప్పుడు మాత్రమే ప్రవహిస్తాయి. కొద్దిరోజుల తరువాత వర్షాధార నదులలోని నీరు భూమిలోకి ఇంకిపోతుంది. ఇలా భూమిలోకి నీరు ఇంకిపోయినా ఎండాకాలంలో మంచు కరగడం వలన, వర్షాకాలంలో వర్షపు నీటితోనూ సంవత్సరమంతా నీరు ప్రవహించే నదులకు "జీవ నదులని" పేరు. సముద్రాలలో కలవడానికి ముందు "డెల్టా" ప్రాంతంలో నదులు ప్రవహించడం వలన మట్టి సారవంతంగా ఉండటంతో పంటలు బాగా పండుతాయి.

మన దేశంలో గంగా, యమునా, కృష్ణా, గోదావరి, నర్మదా, సింధూ, కావేరి మొదలైన ఎన్నో జీవనదులు ప్రవహిస్తున్నాయి. వీటికి ఎన్నో ఉపనదులున్నాయి. వీటిలో కొన్ని బంగాళాఖాతంలో, మరికొన్ని నదులు అరేబియా సముద్రంలో కలుస్తాయి.

ప్రజల మనుగడ నదుల మీదనే ఆధారపడి ఉంది. నదీ జలాలు పంటలు పండించడానికి అత్యంత ఆవశ్యకం. అంతేకాక నదులు తాగు నీటిని అందించడంతో పాటు, రవాణా మార్గాలు నిర్మించడానికి, చేపల పెంపకానికి ఆధారంగా ఉంటూ ఎంతో మందికి జీవనాన్ని కలిగిస్తున్నాయి. పెద్ద ఎత్తున నదుల ద్వారా జల విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తున్నారు.

ఈ విధంగా నదులు మానవులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి నదులను కాలుష్యం చెందకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.



6th_Telugu_Reader.indd 112 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అరటిచెట్టు

ప్రకృతి మనకు ప్రసాదించిన వృక్షజాతులలో అరటిచెట్టు చాలా ముఖ్యమైనది. ఇది సుమారు 7 లేక 8 అడుగుల ఎత్తు వరకు పెరుగును.

అరటిలో అనేక రకాలు గలవు. వీటిలో పచ్చ అరటి, కర్పూరవల్లి, కొండ అరటి, రస్తాళి మొదలైనవి చాలా వున్నాయి.

అరటి తోటలు సారవంతమైన నల్లరేగడి నేలలలో పెరుగుతాయి. రైతులు పొలాన్ని బాగుగా దున్ని పాదులు తీసి అరటి పిలకలను నాటుతారు. వీటికి నీరు ఎక్కువగా అవసరముండదు. 10 లేక 15 రోజుల కొకసారి నీరు పారిన చాలును. చెట్లు ఏపుగా పెరిగి గెలలు వేస్తుంది. ఒక్కొక్క గెల సుమారు 100 కాయల వరకు కాస్తాయి. వీటిలో కొన్ని రకాల కాయలను, కూరలను, మరికొన్ని రకాల కాయలను పండ్లుగా వాడుదురు.

అరటి చెట్లు వలన అనేక లాభాలు కలవు. అరటి ఆకులు విస్తళ్ళుగాను ఉపయోగింతురు. రుచిలేని భోజనం కూడ అరటి ఆకులో తింటే రుచిగా ఉంటుంది. అరటి ఆకులో భుజించినచో శరీరానికి పుష్టి చేకూరునని పెద్దలు చెప్పుదురు. అరటికాయలను కూరలకు వాడుతారు. పండ్లను దేవుళ్ళకు నైవేద్యమిస్తారు. వివాహాది శుభకార్యములలో అరటి ఆకులు, పండ్లును ఉపయోగిస్తారు.

భోజనం తరువాత అరటిపండ్లు తినినచో ఆహారం సులభంగా జీర్ణమగును. మానసిక ఆందోళనను తగ్గిస్తుంది. అరటిపూత, అరటిదంటు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మూత్రపిండాలలో గల రాళ్ళను కరిగించుశక్తి అరటిదంటుకు గలదు. అరటినారతో పూలు కడతారు. అరటిచెట్టు కల్పవృక్షం వంటిది



6th_Telugu_Reader.indd 113 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# సంక్రాంతి

మన దేశంలో అనేక మతాలున్నాయి. మానవ జీవితంలోని లోటుపాట్లను తొలగించడానికి, వాటిని చక్కదిద్దడానికి అనేక ఆచారాలు, సిద్ధాంతాలు మతంలో ప్రవేశించాయి. ఈ ఆచారాలలో పండుగలు ఒక భాగం. అలాంటి మన పండుగలలో సంక్రాంతి ముఖ్యమైంది. దేశానికి వెన్నెముక, అన్నప్రదాత అయిన రైతులు ఆనందంతో జరుపుకొనేది సంక్రాంతి పండుగ. 'క్రాంతి' అంటే వెలుగు. 'సంక్రాంతి' అంటే మంచి వెలుగు అని అర్థం.

ఈ సంక్రాంతి పండుగ పుష్య మాసంలో వస్తుంది. రైతులు పండించిన పంట సంక్రాంతి పండుగ నాటికి ఇంటికి వస్తుంది. ధాన్యం ఇంటికి వచ్చిన సంతోషంతో రైతులు ఈ పండుగను ఎంతో సంబరంగా జరుపుకుంటారు. ఇది మూడు రోజుల పండుగ. భోగి పండుగైన మొదటి రోజు వేకువ జామునే భోగి మంటలు వేసి ఇంటి ముందు కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేస్తారు. వాటిపై పసుపు కుంకుమలతో గొబ్బెమ్మలను అలంకరిస్తారు. అందరూ కొత్తబట్టలు ధరించి రకరకాల పిండి వంటలతో విందు భోజనాలు చేసుకొని వైభవంగా జరుపుకుంటారు.

ఇక రెండవ రోజు జరుపుకునేది పెద్దపండుగ. ఆ రోజే సూర్యుడు ఉత్తరాయణం నుండి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. కనుకనే దీన్ని మకర సంక్రాంతి అని కూడా అంటారు. ఇది పెద్దల పండుగ. దివంగతులైన మన కుటుంబసభ్యులకు ఈ పెద్ద పండుగ రోజు తర్పణాలు వదిలి అన్నవస్త్రాలను సమర్పిస్తారు.

మూడవ రోజున పశువుల పండుగ జరుపుకుంటాం. ఇది రైతులకు ఇష్టమైన, ముఖ్యమైన పండుగ. ఈ రోజు పశువులను అలంకరించి పూజిస్తారు. ఈ పండుగ రోజు గ్రామాల్లో ఎద్దుల పోటీలు, కోళ్ళ పందెంతో పాటు మరిన్ని పోటీలు నిర్వహించి చాలా సంతోషంగా జరుపుకుంటారు. ఇలా మూడు రోజులపాటు వైభవంగా జరుపుకొనే ఈ పండుగ ప్రజల సౌభాగ్యానికి, సంతోషానికి సంకేతాలు.



6th_Telugu_Reader.indd 114 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

# ఆటలు - ఆరోగ్యం

"ఆరోగ్యమే మహాభాగ్యం" అని అన్నారు మన పెద్దలు అంటే ఏ రోగం లేకుండా జీవించడమే గొప్ప సంపద ఆటల వలన మనకు ఆరోగ్యం చేకూరుతుంది. మనిషి ఆరోగ్యానికి పోషకాహార మెంత ముఖ్యమో ఆటలు, వ్యాయామం కూడా అంతే ముఖ్యం.

ఆటలు పలురకాలు సాధారణంగా ఆటలన్నీ కొన్ని నిబంధనలననుసరించి ఆడుతారు. అప్పుడు శరీరంలోని అవయవాలన్నీ కదులుతాయి. ఈ కదలికల వలన స్వేదం వస్తుంది. కొంచెం అలసట కూడ కలుగుతుంది. అన్ని అవయవాలకు సమానంగా రక్త ప్రసరణ జరుగుతుంది. మనసుకు ప్రశాంతత, ఉత్తేజం, చురుకుదనం కలుగుతుంది. అంతేకాక పట్టుదల జ్ఞానాభివృద్ధి కలుగుతుంది. ఈ ఆటలలో ప్రావీణ్యం పొందిన వారిని చూసి స్పందన కలిగి విద్యార్థులలో సంఘీభావం ఏర్పడుతుంది.

మనం ఆడే ఆటలలో చాలా విషయాలు ఉన్నాయి. చెడుగుడు ఆట వలన శరీర అవయవాలన్ని కదలి పటుత్వమేర్పడుతుంది. "కోకో" ఆటవలన కాళ్ళకు పుష్ఠికలుగుతుంది. "చెస్" ఆట వలన మేథా సంపత్తి పెరుగుతుంది. క్యారమ్స్ ఆడటం వలన సూక్ష్మగ్రాహికాగలడు. ఏకాగ్రత కలుగుతుంది. బుద్ధిమాంద్యం తొలగిపోతుంది, సోమరితనముండదు.

అంతర్జాతీయ ఆటలైన హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాట్మింటన్ మొదలైన వాటిని ఆడటం వలన నరాల పటుత్వం, కాళ్ళు, చేతులను అవలీలగా కదిలించే సామర్థ్యం కలుగుతుంది, పొట్ట పెరగదు, మనిషి వ్యాధి గ్రస్థుడుకాడు.

ఆటలు ఆడేవారు వ్యాయామం చేస్తారు. తద్వారా ఆటలలో ప్రావీణ్యాన్ని పొంది ఆరోగ్యవంతులు అవుతారు. ప్రతి పాఠశాలలో వ్యాయామ శిక్షణ ఇస్తారు. విద్యార్థులు ఉత్సాహంతో ఆటలు, వ్యాయామం మొదలగు శిక్షణలలో పాల్గొని దేశాభ్యుదయానికి తోడ్పడాలి. పౌరులందరు ఆరోగ్యవంతంగా ఉన్నపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది.



6th_Telugu_Reader.indd 115 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# లేఖ

## 'విహారయాత్ర'కు అనుమతిని కోరుతూ తండ్రికి లేఖ

స్థలం :

తేది :

గౌరవనీయులైన తండ్రిగారికి,

నమస్కరించి రాయునది, నేను ఇచ్చట బాగున్నాను. అచ్చట మీరు అందరూ బాగున్నారు కదా! ఇచ్చట నేను శ్రద్ధగా చదువుచున్నాను. మా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణమైన "అమరావతి" నగరాన్ని సందర్శించుటకు 10-01-2019 తేదిన విహారయాత్రకు బయలుదేరుచున్నారు. కావున నాకు విహారయాత్ర వెళ్ళుటకు అనుమతిస్తూ రూ. 1000/- పంపవలసిందిగా కోరుతున్నాను.

ఇంతే సంగతులు.

ఇట్లు,
మీ కుమారుడు/కుమార్తె,
XXXXXXXXX.

**చిరునామ:**

జి. శంకర్,
నెం. 7, గణపతి నగర్,
విల్లివాక్కం,
చెన్నై - 600 049.

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 116 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## బాలల దినోత్సవమును గూర్చి మిత్రుడికి / మిత్రురాలికి లేఖ

ప్రియమైన మిత్రురాలుకి / మిత్రునికి,

నేను క్షేమం, నీవు క్షేమమని తలుస్తాను. మా పాఠశాలలో నవంబరు 14 వ తేదిన బాలల దినోత్సవం జరుపుకున్నాం. ఆ రోజు మన భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారి జన్మదినం. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలు ఆయనను "చాచా నెహ్రూ" అని అంటారు. "చాచా" అంటే మామ" అని అర్థం. నెహ్రూ గారికి అనేక భాషలు తెలుసు. ఆయనకు వివిధ విషయాలలో ఉన్న పరిజ్ఞానం మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

నెహ్రూ గారి జన్మదినాన్ని బాలల దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం. ఆ రోజు మా పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లల కొరకై ప్రత్యేక కార్యక్రమాలను, పోటీలను నిర్వహించారు. ఈ ఉత్తరానికి ప్రత్యుత్తరం రాయవలసిందని కోరుతున్నాను.

మీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమ విశేషాలను తెలుపవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
నీ మిత్రురాలు / మిత్రుడు
xxxxxxxxx

చిరునామా:
కె. చంద్రశేఖర్,
నెం. 29, భజనగుడి వీధి,
తండయార్ పేట,
చెన్నై – 600081.

www.Padasalai.Net




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# VI Standard

## Telugu Reader


### Co-ordinator

**Pon Kumar,**
Joint Director (Syllabus),
SCERT Chennai,

### Reviewer

**Dr. T. Rajeswari,**
H.O.D. of Telugu,
Bharathi Women's College
Chennai,

### Art and Design Team

**Layout**
SivaKumar
Siva Offset, Athimanjeripet.

**QC**
Kamatchi Balan A
Yesu Rathinam M
Rajesh Thangappan

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy

### Authors

**C. Gowrisankar,** P.G.Asst., (Telugu),
S.K.D.T.Hr.Sec.School, Villivakkam,
Chennai.

**Dr. P.S. Harishanthi,** P.G.Asst., (Telugu),
Chennai Girls Hr.Sec School, Perambur,
Chennai.

**Manchala Vijayakumari,** P.G.Asst., (Telugu),
R.V. Govt. Boys Higher Secondary School, Hosur,
Krishnagiri (Dist).

**V. Revathi Bala,** B.T.Asst.,(Telugu Pandit),
K.T.C.T. Girls. Hr. Sec. School,
Chennai.

**Dr. A. Venkatesulu,** B.T.Asst., (Telugu Pandit),
Govt. High School, Keechalam,
Tiruvallur (Dt).

**P. Babu,** B.T.Asst., (Telugu Pandit),
S.K.D.T.Hr.Sec.School, Villivakkam,
Chennai.

**S. Thejomoorthy,** B.T.Asst., (Telugu Pandit),
Govt. Boys.Hr.Sec School, Pallipat,
Tiruvallur (Dt).

**G. Poornima,** B.T.Asst., (Telugu Pandit),
K.T.C.T. Girls. Hr. Sec. School,
Chennai.

**C. Sivappa,** B.T.Asst.,(Telugu Pandit),
R.M.G.H.School, Perandapalli, Hosur,
Krishnagiri (Dt).

**V. Prakash,** B.T. Headmaster,
P.U.M. School, Thallykothanur,
Thally Block, Krishnagiri District.

**T.T. Raju,** B.T. Headmaster,
P.U.M. School, Anniyalam,
Thally Block, Krishnagiri District.

**K. Ramalingachari,** B.T. Headmaster,
P.U.M. School, Unisenatham,
Thally Block, Krishnagiri District.

**Girija,** B.T.Asst.,(Telugu Pandit),
P.U.M. School, Belur,
Thally Block, Krishnagiri District.

**Lalitha,** B.T.Asst.,(Telugu Pandit),
P.U.M. School, Marupally,
Thally Block, Krishnagiri District.


This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at:

www.Padasalai.Net



6th_Telugu_Reader.indd 118 7/22/2020 12:44:13 PM
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com